నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

గురువారం 18, జూన్ 2026 16 పేజీలు





# రుణమాఫీ జమైంది.. ఎవరికి?

మాయమైన నిధులు ఎక్కడికి..?

రుణమాఫీ లెక్కలు గొప్పగా.. రైతుల ఖాతాలు ఖాళీగా..!

సాంకేతిక సాకులతో నిలిచిన రుణమాఫీ

రూ.625 కోట్ల విడుదల..

వేలాది రైతులకు ఇంకా నిరీక్షణే

రుణమాఫీ పూర్తయిందంటున్న ప్రభుత్వం..

మాకు రాలేదంటున్న రైతులుబ్యాంకుల తప్పిదాలకు బలైన రైతన్నలు

ఆధార్ లింకేజీ గందరగోళం..

రుణమాఫీకి దూరమైన అర్హులురెండు లక్షల రుణం కట్టారు..

మాఫీ మాత్రం రాలేదు!ప్రభుత్వ హామీ నమ్మి అప్పుల పాలైన రైతులు

నిధులు విడుదలై 4,241 మంది రైతులకు అందని రుణమాఫీ

**యాదాద్రి భువనగిరి బ్యూరో, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన రైతు రుణమాఫీ పథకం యాదాద్రి భువనగిరి జిల్లాలో ఇప్పటికీ అనేక అనుమానాలకు, సందేహాలకు కేంద్రబిందువుగా మారింది. రైతులను అప్పుల ఊబి నుంచి బయటపడేయాలనే లక్ష్యంతో కోట్లాది రూపాయలు విడుదల చేసిన ప్రభుత్వం ఒకవైపు పథకం విజయవంతమైందని ప్రకటిస్తుండగా, మరోవైపు వేలాది మంది రైతులు మాత్రం తమకు రుణమాఫీ జరగలేదంటూ బ్యాంకులు, వ్యవసాయ శాఖ కార్యాలయాలు, ప్రజాప్రతినిధుల కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. ప్రభుత్వం విడుదల చేసిన అధికారిక గణాంకాలు, క్షేత్రస్థాయిలో రైతులు ఎదుర్కొంటున్న వాస్తవ పరిస్థితులు పరస్పర విరుద్ధంగా కనిపించడం ఇప్పుడు జిల్లాలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

జిల్లాలో మొత్తం 80,491 మంది రైతులను రుణమాఫీ లబ్ధిదారులుగా గుర్తించారు. వీరిలో 76,250 మంది రైతుల ఖాతాల్లో మాత్రమే నిధులు జమ అయినట్లు అధికారిక లెక్కలు చెబుతున్నాయి. అంటే 4,241 మంది రైతులు ఇప్పటికీ రుణమాఫీ ప్రయోజనానికి దూరంగానే ఉన్నారు. ప్రభుత్వం నాలుగు విడతల్లో కలిపి రూ.625.45 కోట్ల నిధులను విడుదల చేసింది. మొదటి విడతలో 36,483 మంది రైతులకు రూ.197.88 కోట్లు, రెండో విడతలో 19,798 మంది రైతులకు రూ.192.10 కోట్లు, మూడో విడతలో 13,011 మంది రైతులకు రూ.163.83 కోట్లు, నాలుగో

2లో..

**ప్రభాతవార్త, నడిగూడెం, (సూర్యాపేట) :** శుభ కార్యాల నిర్వహణకు మంచి రోజులు వచ్చాయి. 45 రోజులుగా శుభ ముహూర్తాలకు ఫుల్ స్టాప్ పడింది. మూడాలు రావడం, అధిక జ్యేష్ఠ మాసం కారణంగా మంచి రోజులు లేక ముహూర్తాలు ముందుకు సాగలేదు. ఈనెల 15న నిజ జేష్ఠ మాసం ప్రారంభం కావడంతో ఈనెల 18 నుంచి జూలై 9 వరకు మంచి రోజులు కావడంతో శుభకార్యాలు ప్రారంభం కానున్నాయి. ఇక గ్రామాల్లో నేటి నుంచి భాజా భజంత్రీలు మోగనున్నాయి. గ్రామాల్లో సందడి, హడావుడి ప్రారంభమైంది. శుభ ముహూర్తాలు పెట్టుకున్నవారు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. శుభకార్యాలకు ఈసారి ఖర్చు అనుకున్న దానికంటే ఎక్కువగా అయ్యే అవకాశం ఉంది. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు విపరీతంగా పెరగడంతో శుభకార్యాలపై కూడా భారం పడనుంది. శుభకార్యాలు చేసేవారు ఖర్చు అంచనాలకు మించి పెరగనుంది. రవాణా ఖర్చులు పెరిగాయి, క్యాటరింగ్ ఖర్చులు కూడా పెరిగిన సంగతి తెలిసిందే, ఫంక్షన్ హాల్స్ కిరాయిలు పెంచారు.

# మోగనున్న.. భాజా భజంత్రీలు



నేటి నుండి శుభ ముహూర్తాలు ప్రారంభం

పెరిగిన ధరలతో పడనున్న భారం

ఫంక్షన్ హాల్స్, క్యాటరింగ్‌కు పెరిగిన డిమాండ్

నేటి నుండి జూలై 9 వరకు శుభ ముహూర్తాలు

పురోహితులకు కూడా డిమాండ్ పెరిగింది. నిత్య వసర వస్తువుల ధరలు, కూరగాయలు, పండ్ల ధరలు కూడా పెరిగాయి. ఇక బంగారం ధరలు కొండెక్కిన సంగతి తెలిసిందే. దీంతో శుభకార్యాలకు అనుకున్న ఖర్చు కంటే మరో 20 శాతం పెరిగే అవకాశం ఉంది. నేటి నుంచి జూలై 9 వరకు శుభకార్యాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు సిద్ధం చేసుకుంటున్నారు. ఆ తర్వాత ఆషాఢ మాసం వస్తుంది. ఇక ఆగస్టు 15 తర్వాత శ్రావణమాసం వస్తుంది. శ్రావణమాసంలో తిరిగి శుభకార్యాలు ప్రారంభమవుతాయి. జూలై 9 తర్వాత మధ్యలో నెలరోజుల పాటు ఆషాఢ మాసం రావడంతో శుభకార్యాలకు బ్రేక్ పడుతుంది. దీంతో ముందుగా శుభ కార్యాలను పెట్టుకున్న వారు నిర్వహణలో నిమగ్నమయ్యారు. వివాహల సందర్భంగా పెళ్లికూతురు లకు మంగళసూత్రం, గొలుసు, ముక్కుపుడక తదితర బంగారు వస్తువులను కొనుగోలు చేయాలి. తక్కువలో తక్కువ ఆరు తులాల వరకు బంగారు వస్తువుల కొనుగోలు చేయాలి. కనీసం ఆరు లక్షల వరకు ఖర్చు వస్తుంది. బంగారం ధరలు పెరగడంతో ఖర్చు కూడా పెరుగుతుంది. పాశ్చాత్య దేశాల యుద్ధం

2లో..

## పేదలకు మెరుగైన వైద్యం అందించాలి

ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ అనురాగ్ జయంతి



2లో..

## ప్రత్యేక ఓటర్ జాబితా సవరణకు రాజకీయనాయకులు, సహకరించాలి

జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



2లో..



## రుణమాఫీ జమైంది ఎవరికి..?

### మొదటి పేజీ తరువాయి..

విడతలో 11,199 మంది రైతులకు రూ.71.64 కోట్లు విడచేసినట్లు అధికారిక రికార్డులు పేర్కొం టున్నాయి. అయితే ఈ లెక్కలు క్షేత్రస్థాయిలో రైతుల వాస్తవ పరిస్థితిని ప్రతిబింబిస్తున్నాయా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. జిల్లాలో రూ.50 వేల లోపు పంట రుణాలు తీసుకున్న అనేక మంది రైతులకు ఇప్పటికీ ఒక్క రూపాయి కూడా రుణమాఫీ కాలేదని బాధితులు చెబుతున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన అర్హతలన్నీ కలిగి ఉన్నప్పటికీ తమ పేర్లు జాబితాల్లో కనిపించ లేదని, కొందరి పేర్లు కనిపించినా డబ్బులు ఖాతాల్లో పడలేదని రైతులు వాపోతున్నారు. ముఖ్యంగా ఆధార్ సీడింగ్ ప్రక్రియలో జరిగిన తప్పిదాలు అనేక కుటుంబాలకు శాపంగా మారాయి. ఒక కుటుంబానికి సంబంధంలేని వ్యక్తుల ఆధార్ వివరాలు జత కావడం, కుటుంబ సభ్యుల పేర్లు, బ్యాంకు ఖాతాల వివరాల్లో పొరపాట్లు చోటుచేసుకోవడం, ఖాతా సంఖ్యల్లో వ్యత్యాసాలు ఉండటం వల్ల వేలాది మంది రైతులు రుణమాఫీకి దూరమైనట్లు తెలుస్తోంది. బ్యాంకుల నిరక్ష్యం కారణంగా రైతులు తీవ్రంగా నష్టపోయిన సంఘటనలు జిల్లాలో అనేకం వెలుగులోకి వస్తున్నాయి. ఆధార్ లింకేజీ సమయంలో జరిగిన చిన్నపాటి పొరపాట్లు కూడా రైతులకు లక్షల రూపాయల నష్టాన్ని మిగిల్చాయి. ప్రభుత్వం స్పష్టంగా అర్హులైన ఒక్క రైతు కూడా రుణమాఫీకి దూరం కాకూడదని ఆదేశించినప్పటికీ, క్షేత్రస్థాయిలో బ్యాంకులు, సంబంధిత శాఖల మధ్య సమన్వయం లోపించడం వల్ల పరిస్థితి పూర్తిగా భిన్నంగా మారింది. సమస్య పరిష్కారం కోసం రైతులు నెలల తరబడి బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నా స్పష్టమైన హామీ దొరకడం లేదు. అత్యంత ఆందోళనకర అంశం రెండు లక్షల రూపాయలకు పైగా రుణాలు కలిగిన రైతుల పరిస్థితి. నాలుగో విడత రుణమాఫీకి ముందు ప్రభుత్వం, వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు రెండు లక్షలకు మించి ఉన్న రుణాలను రైతులు ముందుగా చెల్లిస్తే, రెండు లక్షల రూపాయల వరకు ప్రభుత్వం మాఫీ చేస్తుందని ప్రకటించారు. ఈ ప్రకటనను నమ్మిన అనేక మంది రైతులు బంధువులు, స్నేహితులు, ప్రైవేట్ వడ్డీ వ్యాపారుల వద్ద అప్పులు చేసి పాత రుణాలను పూర్తిగా చెల్లించారు. రుణమాఫీ నిధులు త్వరలో వస్తాయని ఆశతో భారీగా అప్పులు తెచ్చి బ్యాంకులకు చెల్లించిన రైతులు ఇప్పుడు తీవ్ర ఆర్థిక సంక్షోభంలో చిక్కుకున్నారు. రుణాలు పూర్తిగా చెల్లించినప్పటికీ వారికి ప్రభుత్వం నుంచి రావాల్సిన రుణమాఫీ నిధులు అందని సంఘటనలు జిల్లాలో పెద్ద సంఖ్యలో ఉన్నట్లు రైతు సంఘాలు చెబుతున్నాయి. మొదటి మూడు విడతల్లో రుణమాఫీ ప్రక్రియ కొంతమేర సజావుగానే సాగినట్లు కనిపించినప్పటికీ నాలుగో విడతలో భారీగా పెండింగ్ కేసులు ఉండటం అనుమానాలకు తావిస్తోంది. 11,199 మంది రైతులను గుర్తించగా కేవలం 7,666 మందికే నిధులు జమ కావడం, 3,533 మంది రైతులు ఇంకా ఎదురుచూపుల్లో ఉండటం పరిపాలనా వైఫల్యానికి నిదర్శనమని రైతు సంఘాలు ఆరోపిస్తున్నాయి. సాంకేతిక సమస్యలు ఉంటే నెలల తరబడి ఎందుకు పరిష్కరించలేక పోయారన్న ప్రశ్నకు అధికారుల వద్ద సమాధానం లేకపోవడం విమర్శలకు దారితీస్తోంది. జిల్లాలోని అనేక గ్రామాల్లో ఒకే కుటుంబంలో ఒకరికి రుణమాఫీ జరగగా, అదే అర్హతలు కలిగిన మరొకరికి జరగని పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఒకే బ్యాంకులో ఖాతాలు కలిగిన రైతుల్లో కొందరికి నిధులు జమ కాగా, మరికొందరికి జమ కాకపోవడం రైతులను అయోమయానికి గురిచేస్తోంది. కొందరి పేర్లు పోర్టల్‌లో అర్హులుగా కనిపిస్తున్నప్పటికీ బ్యాంకు రికార్డుల్లో మాత్రం పెండింగ్‌గా చూపుతున్నట్లు సమాచారం. దీంతో వ్యవసాయ, రెవెన్యూ, బ్యాంకింగ్ వ్యవస్థల మధ్య సమన్వయ లోపం బహిర్గతమవుతోంది. రుణమాఫీ పూర్తయిందని ప్రభుత్వం ప్రకటించిన తర్వాత కూడా వేలాది మంది రైతులు నిధుల కోసం కార్యాలయాల చుట్టూ తిరగడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. ఇప్పటికీ జిల్లా వ్యాప్తంగా అనేక ఫిర్యాదులు పెండింగ్‌లో ఉన్నట్లు తెలుస్తోంది. రైతుల ఫిర్యాదుల పరిష్కారానికి ప్రత్యేక యంత్రాంగం ఏర్పాటు చేయకపోవడం, పెండింగ్ కేసులపై పారదర్శక సమాచారం అందుబాటులో లేకపోవడం పరిస్థితిని మరింత సంక్లిష్టం చేస్తోంది. ప్రస్తుతం ఖరీఫ్ సాగు సీజన్ ప్రారంభమవుతున్న తరుణంలో రుణమాఫీ జరగని రైతులు కొత్త రుణాలు పొందడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పాత రుణాలు ఇంకా బ్యాంకు ఖాతాల్లో చూపించడంతో కొత్త పంట రుణాలు మంజూరు కావడం లేదు. దీంతో ఒకవైపు వ్యవసాయ పెట్టుబడుల కోసం నిధులు లేక, మరోవైపు పాత అప్పుల ఒత్తిడితో రైతులు ఆర్థికంగా కుంగిపోతున్నారు. రూ.625.45 కోట్ల నిధులు విడుదలైనట్లు ప్రభుత్వం చెబుతున్న నేపథ్యంలో నిజంగా అర్హులైన ప్రతి రైతుకు ఆ ప్రయోజనం చేరిందా? రుణమాఫీకి ఎంపికైన వేలాది మంది రైతుల ఖాతాల్లో నిధులు ఎందుకు జమ కాలేదు? సాంకేతిక సమస్యల పేరుతో నిలిచిపోయిన నిధుల పరిస్థితి ఏమిటి? బ్యాంకుల నిరక్ష్యానికి బాధ్యులు ఎవరు? ప్రభుత్వం ఇచ్చిన హామీని నమ్మి అప్పులు చేసి రుణాలు చెల్లించిన రైతులకు న్యాయం ఎప్పుడు జరుగుతుంది? అనే ప్రశ్నలకు సమాధానం లభించాల్సి ఉంది. రైతుల జీవితాలను ప్రభావితం చేస్తున్న ఈ అంశంపై జిల్లా స్థాయిలో ప్రత్యేక విచారణ జరిపి, ప్రతి పెండింగ్ కేసును పరిశీలించి అర్హులైన రైతులకు వెంటనే రుణమాఫీ నిధులు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని బిజెపి జిల్లా కోశాధికారి గుజ్జ సోమ నర్సయ్య గుప్త అభిప్రాయపడుతున్నారు.

# ప్రత్యేక ఓటర్ జాబితా సవరణకు రాజకీయనాయకులు,సహకరించాలి



**సూర్యాపేట, జూన్ 17, ప్రభాతవార్త**

రాజకీయ పార్టీల ప్రతినిధులు క్షేత్రస్థాయిలో బీఎల్ఓలతో సమన్వయం చేసుకుంటూ, ఓటర్ల జాబితా ప్రక్షాళన విజయవంతం అయ్యేలా సహకరించాలని కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ కోరారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారులకు రాజకీయ నాయకులు సహకరించాలని కోరారు. జూన్ 18న బూత్ లెవెల్ అధికారులు, అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి అధికారులకు క్షేత్రస్థాయి సన్నాహక శిక్షణ ఇస్తారని వివరించారు. జూన్ 25 నుండి జూలై 24వరకు బీఎల్ఓలు ప్రతి ఇంటికీ తిరిగి ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేసి వివరాలను సేకరిస్తారని, 2002 ఓటర్ల జాబితా ఆధారంగా కుటుంబ సభ్యుల వివరాలను ఇందులో నమోదు చేయాల్సి ఉంటుందని తెలిపారు. జూలై 24 జూన్ 30వరకు ప్రతి పోలింగ్ కేంద్రంలో గరిష్టంగా 1,200 మంది ఓటర్లు ఉండేలా పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ ప్రక్రియ చేపడతారన్నారు. ఓటర్ల ముసాయిదా జులై 31న జాబితా ప్రచురించి, అభ్యంతరాల స్వీకరణ అనంతరం అక్టోబర్ 1న తుది ఓటర్ల జాబితాను అధికారికంగా విడుదల చేస్తారని అన్నారు. ఎవరైనా తప్పు సమాచారం ఇస్తే నేరుగా పేరు తొలగించకుండా, ముసాయిదా జాబితా తర్వాత నోటీసు ఇచ్చి, విచారణ జరిపి చర్యలు తీసుకుంటారని పేర్కొన్నారు. వలస వెళ్లిన వారు, మరణించిన వారు, మరియు డూప్లికేట్ ఓటర్లను గుర్తించి జాబితా నుండి తొలగించడం జరుగుతుందని స్పష్టం చేశారు. ప్రజా ప్రాతినిధ్య చట్టం, 1950 లోని సెక్షన్ 31 ప్రకారం, ఓటర్ల జాబితాలో పేరు నమోదు కోసం ఉద్దేశపూర్వకంగా తప్పుడు సమాచారం లేదా తప్పుడు డిక్లరేషన్ ఇస్తే ఒక సంవత్సరం జైలు శిక్ష, జరిమానా లేదా రెండు విధించే అవకాశం ఉందని తెలిపారు. ప్రస్తుత జాబితాలో పేరు లేని కొత్త ఓటర్లు తప్పనిసరిగా ఫామ్6 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

ఓటర్ల జాబితా ప్రచురణ తేదీ అయిన 01అక్టోబర్ 2026 నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకో వడానికి అర్హులని వెల్లడించారు. ఒక ప్రాంతం నుండి మరో ప్రాంతానికి మారిన వారు ఫామ్8 ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి. హరిసింగ్, జిల్లా రెవిన్యూ అధికారి డి. ప్రేమ్ రాజ్, రాజేశ్వర్ రావు, అంజాద్, ఐ ఎన్ సి, కరుణాకర్ రెడ్డి, సత్యనారాయణ బిఆర్ఎస్, బి జె పి అభి ద్, గోపి సి పి ఐ (ఎం) స్టాలిన్ బి ఎస్ పి తదితరులు పాల్గొన్నారు.

## మోగనున్న భాజా భజంత్రీలు

### మొదటి పేజీ తరువాయి..

కారణంగా గ్యాస్, పెట్రోల్, డీజిల్, బంగారం ధరలు కొండెక్కిన సంగతి తెలిసిందే. దీంతో శుభకార్యాలపై పెరిగిన ధరల ప్రభావం తీవ్రంగా పడుతుంది. ఈ నెల రోజుల వ్యవధిలో ముహూర్తాలు తక్కువగా ఉండడంతో అన్నింటికీ డిమాండ్ పెరిగింది. వాహనాలు, ఫంక్షన్ హాల్స్, పురోహితులు, క్యాటరింగ్, స్టేజి డెకరేషన్, భోజనాల ఏర్పాటు అన్నింటికీ అనుకున్న దాని కంటే ఖర్చు అంచనా పెరుగుతుంది. అయినప్పటికీ ఖర్చులు పెట్టక తప్పదు. శుభకార్యాలు ఘనంగా నిర్వహించాలంటే ఖర్చు విషయంలో వెనకడుగు వేయకూడదు. ఇది ఇలా ఉండగా ప్రస్తుతము పెట్టుబడుల సీజన్. ప్రైవేటు పాఠశాలల్లో చేర్పించే విద్యార్థులకు తల్లిదండ్రులు ఫీజులు చెల్లించాలి. రైతులు వ్యవసాయ పెట్టుబడులు పెట్టాలి. ఈ క్రమంలో శుభకార్యా లు పెట్టుకుంటే ఖర్చు విపరీతంగా పెరుగుతుంది.

# పేదలకు మెరుగైన వైద్యం అందించాలి

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:**



ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే పేద ప్రజలకు నాణ్యమైన, మెరుగైన వైద్య సేవలు అందించడం అధికారుల ప్రధాన బాధ్యత అని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి స్పష్టం చేశారు. బుధవారం భువనగిరి పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని ఆయన ఆకస్మికంగా సందర్శించి వివిధ విభాగాల పనితీరును క్షుణ్ణంగా పరిశీలించారు. ఆసుపత్రిలో అమలవుతున్న ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ కార్యక్రమాన్ని సమీక్షించిన కలెక్టర్, ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్ నమోదుల ప్రక్రియను స్వయంగా పరిశీలించారు. యాదాద్రి భువనగిరి జిల్లాను మోడల్ జిల్లాగా ఎంపిక చేసిన నేపథ్యంలో హెల్త్ అకౌంట్ నమోదుల సంఖ్యను మరింత పెంచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఆసుపత్రిలోని శానిటేషన్ నిర్వహణ, బ్లడ్ బ్యాంక్ సేవలు, నవజాత శిశువుల ప్రత్యేక సంరక్షణ విభాగం పనితీరు, బాలింతలు , చిన్నారులకు అందిస్తున్న వైద్య సేవలు, ప్రయోగశాలలో నిర్వహిస్తున్న పరీక్షలు, టీహబ్ ద్వారా అందిస్తున్న సేవలపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. రోగులకు అందుతున్న సేవల నాణ్యతపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని సూచించారు. ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటిస్తున్నారా అనే విషయాన్ని ఆరా తీశారు. రోజువారీగా ఇన్‌పేషెంట్, ఔట్‌పేషెంట్ విభాగాలకు వచ్చే రోగుల సంఖ్య, వారికి అందిస్తున్న వైద్య సేవల గురించి వివరాలు సేకరించారు. ఆసుపత్రిలోని వివిధ వార్డులను సందర్శించి చికిత్స పొందుతున్న రోగులతో నేరుగా మాట్లాడి వారికి అందుతున్న సేవలపై అభిప్రాయాలు తెలుసుకున్నారు. ప్రతి నెల నిర్వహిస్తున్న ప్రసవాల సంఖ్యపై వివరాలు తెలుసుకున్న కలెక్టర్, ప్రభుత్వ ఆసుపత్రుల్లో సాధారణ ప్రసవాల శాతాన్ని పెంచేందుకు వైద్య సిబ్బంది కృషి చేయాలని సూచించారు. గర్భిణులు, బాలింతలకు మెరుగైన సేవలు అందించి ప్రభుత్వ వైద్య వ్యవస్థపై ప్రజల్లో మరింత విశ్వాసం పెంపొందించాలన్నారు. ఆసుపత్రిలో మందుల కొరత తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, అవసరమైన ఔషధ నిల్వలను ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. ఖాళీగా ఉన్న ఉద్యోగాల పరిస్థితిని సమీక్షించి, ముఖ్యంగా ల్యాబ్ టెక్నీషియన్లు , ఇతర సిబ్బంది భర్తీకి ఉన్న అవకాశాలపై అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. అదేవిధంగా ఆసుపత్రి అభివృద్ధి సంఘం సమావేశాన్ని త్వరలో నిర్వహించి అభివృద్ధి పనులపై సమగ్ర కార్యాచరణ రూపొందించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో ఎటువంటి నిరక్ష ్యం సహించబోమని హెచ్చరించారు. ఈ తనిఖీలో ఆసుపత్రి పర్యవేక్షకులు డాక్టర్ కె. అరుణకుమారి, సివిల్ సర్జన్, ఆర్ఎంఓ డాక్టర్ ఏ. జయలక్షి ్మ, సీఏఎస్, ఆర్ఎంఓ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, సహాయ సంచాలకులు (అడ్మిన్), నర్సింగ్ అధికారులు, వివిధ శాఖల అధికారులు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే కుట్ర భగ్నం

**ఎన్టీఆర్ విగ్రహంకు నిప్పు పెట్టిన కేసులో ఇద్దరు నిందితుల అరెస్టు**

**కారు, సెల్‌ఫోన్లు స్వాధీనం జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్**

**నల్లగొండ ప్రతినిధి, ప్రభాతవార్త జూన్ 17 ,** ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టి తెలంగాణా లో సామాజిక ఉద్రిక్తతలను సృష్టించాలనే ఉద్దేశంతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు విగ్రహం దహనయత్నం చేసిన ఘటనను నల్లగొండ టూ టౌన్ పోలీసులు ఛేదించారు. రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైన ఈ ఘటనపై నల్లగొండ పోలీసులు వేగంగా లోతైన దర్యాప్తు చేసి ఇద్దరు నిందితులను అరెస్టు చేశారు. ఎస్పీ శరత్ చంద్ర పవార్ వివరాల ప్రకారం నల్లగొండ పట్టణంలోని హైదరాబాద్ రోడ్డులో ఎన్.జి. కళాశాల సమీపంలో ఉన్న తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు , మాజీ ముఖ్యమంత్రి, ప్రముఖ సినీ నటుడు ఎన్టీఆర్ విగ్రహం నుంచి ఈ నెల 6 తెల్లవారుజామున మంటలు రావటంతో గమనించిన స్థానికులు మంటలు ఆర్పివేసి పోలీసులకు సమాచారమిచ్చారు. కేసు నమోదు చేసిన పోలీసులు సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి డీఎస్పీ కె. శివరాంరెడ్డి పర్యవేక్షణలో ప్రత్యేక దర్యాప్తు బృందాలను ఏర్పాటు చేసి నల్లగొండ సీసీఎస్,టూ టౌన్ పోలీసులు సంయుక్తంగా సంఘటన స్థలం పరిసర ప్రాంతాల్లోని సీసీ ఫుటేజ్ ని పరిశీలించారు. పోలీసుల సీసీటీవీ ఫుటేజీల ఆదారంగా బాలినో కారులో వచ్చిన దుండగులు పాత బెడ్‌షీట్లను ఎన్టీఆర్ విగ్రహంపై కప్పి, పెట్రోల్ పోసి నిప్పంటించి అక్కడి నుంచి పరారయ్యారని గుర్తించారు. ఈఘాతుకానికి పాల్పడిన వారిని పట్టుకోవడానికి నల్లగొండ పోలీసులు సాంకేతిక పరిజ్ఞానం తో నిందితులైన హైదరాబాద్ చైతన్యపురి కి చెందిన ప్రైవేట్ లెక్చరర్ గా పనిచేస్తున్న పాలకురి అశోక్ కుమార్ గౌడ్ , మహేశ్వరం మండలంకు చెందిన ప్రైవేట్ ఉద్యోగి ఎలుకంటి ప్రణీత్ లను అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు. పోలీసుల విచారణలో ప్రజల మధ్య విద్వేషాలను రెచ్చగొట్టాలనే ఉద్దేశంతో రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహాలను లక్ష్యంగా చేసుకుని వాటిని ధ్వంసం చేయాలని ప్రణాళిక రూపొందించినట్లు అంగీకరించారు. కుట్రలో భాగంగా మొదట నల్లగొండలోని ఎన్టీఆర్ విగ్రహాన్ని ఎంపిక




చేసుకుని దాడికి సంబంధించిన ప్రణాళికను సిద్ధం చేసినట్లు నిందితులు నేరం అంగీకరించినట్లు ఎస్పీ వెల్లడించారు. నిందితులనుంచి బలెనో కారు తో పాటు రెండు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకుని ఫోన్లలో డిజిటల్ ఆధారాలను మరింత లోతుగా విశ్లేషిస్తున్నట్లు ఎస్పీ తెలిపారు .సామాన్య ప్రజల జీవనానికి విఘాతం కలిగించడం, ప్రజా ఆస్తులను ధ్వంసం చేయడం వంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ స్పష్టం చేశారు. సామాజిక శాంతి, సామరస్యాలను దెబ్బతీసే కుట్రలను పోలీసులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారని, ఇటువంటి ఘటనలకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అత్యంత వేగంగా కేసు ఛేదించి నిందితులను అరెస్టు చేసిన డీఎస్పీ కె. శివరాం రెడ్డి, టూ టౌన్ సీఐ ఎస్. రాఘవరావు, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్లు డి. చంద్రశేఖర్ రెడ్డి, జితేందర్ రెడ్డి, రూరల్ ఎస్ఐ డి. సైదాబాబు, హెడ్ కానిస్టేబుల్ విష్ణువర్ధన్ గిరి, సీసీఎస్ సిబ్బంది పుష్పగిరి, శివరాజు, సాయి, నరేశ్, నాగార్జున, కమల్, టూ టౌన్ సిబ్బంది బాలకోటి, షకీల్, శంకర్‌లను జిల్లా ఎస్పీ అభినందించారు.

# రాబోయేది టిఆర్ఎస్ ప్రభుత్వం...కాబోయే సీఎం కెసిఆర్...

**మాజీ మంత్రి గుంత కండ్ల జగదీష్ రెడ్డి**



**హుజూర్ నగర్ టౌన్, జూన్ 17, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ మెజార్టీ స్థానాలు కైవసం చేసుకుని సీఎంగా టిఆర్ఎస్ పార్టీ అధినేత కేసిఆర్ పదవి చేపట్టడం ఖాయమని మాజీ మంత్రి గుంతకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. బుధవారం హుజూర్ నగర్ పట్టణంలోని శ్రీ లక్ష్మీ ఫంక్షన్ హాల్లో బి ఆర్ ఎస్ పార్టీ నిర్వహించిన ముఖ్య కార్యకర్తల నాయకుల సమావేశంలో ఆయన పాల్గొ ని మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ దేశంలో బిజెపి ప్రభుత్వం కుటిల రాజకీయాలు చేస్తూ తెలంగాణ ప్రజలను అభివృద్ధికి దూరం చేస్తున్నారని అన్నారు. చంద్రబాబు మోడీల ప్రతిరూపంగా రేవంత్ రెడ్డి పనిచేస్తూ రాష్ట్రాన్ని అధోగతి పాలు చేస్తున్నారని దుయ్యబట్టారు. తెలంగాణ అభివృద్ధి బిఆర్ఎస్ పార్టీ కేసీఆర్ తోనే సాధ్యమని వచ్చే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాల న్నారు.నాయకులపై కార్యకర్త లపై అక్రమ కేసులు పెడితే సహించేది లేదని అందరూ సమిష్టిగా ఎదుర్కోవాలని పార్టీ అండగా ఉంటుందని అన్నారు. కొంతమంది అధికారులు కాంగ్రెస్ పార్టీ తొత్తులుగా వ్యవహరిస్తు న్నారని పాము అధికారంలోకి వచ్చిన తర్వాత వారికి తగిన రీతులు బుద్ధి చెబుతామన్నా రు రాష్ట్రంలో సర్ ప్రక్రియ ద్వారా బిఆర్ఎస్ పార్టీ నాయకుల కార్యకర్తల ఓట్లను తొలగించే కుట్ర జరుగుతుం దని నాయకులు కార్యకర్తలు అప్రమత్తంగా ఉండి పార్టీ నాయకుల సానుభూతిపరుల ఓట్లు తొలగించకుండా చూసుకోవాలన్నారు. బి ఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు కు చాలా ప్రాధాన్యత ఉందని పార్టీ నాయకులు కార్యకర్తలు బూత్ స్థాయిలో పార్టీ ఓట్లను అక్రమార్గంలో తొలగించకుండా జాగ్రత్త పడాలని కోరారు. మూడు నెలలు అప్రమత్తంగా ఉండి సర్ ప్రక్రియను అవగాహన చేసుకుని ఓట్లు తొలగించ కుండా చూసుకోవాలన్నారు. పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో అక్కడి టిఎంసి పార్టీ ఓట్ల తొలగింపు ప్రక్రియ ద్వారా బిజెపి అధికారం రావడం జరిగిందని అన్నారు. 1950 హెల్ప్ లైన్ ను సద్వినియోగం చేసుకొని ఓటి తొలగిస్తే ఈ నెంబర్కు కాల్ చేయండి. వచ్చే ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం కృషిలో భాగంగా ప్రతి నాయకుడు కార్యకర్త ఓట్లు రద్దు కాకుండా చూసుకొని జాగ్రత్త పడాలని సూచించా రు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో సమిష్టిగా పనిచేసి పార్టీని అధికారంలోకి తీసుకురావ డానికి కృషి చేద్దాం అన్నారు. నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి మాట్లాడుతూ అధికార కాంగ్రెస్ పార్టీ దుర్వినియోగా నికి పాల్పడి ఓటు తొలగించ కుండా చూసుకోవాలన్నారు. పార్టీ నాయకులకు కార్యకర్త లకు ఎప్పుడు అందుబాటులో ఉంటామని అధైర్య పడవద్ద ని హితోపలికారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్ రేగట్ట మల్లికార్జున్ రెడ్డి, కంచర్ల కృష్ణారెడ్డి, పిల్లుట్ల రఘు, మాజీ జెడ్పిటిసి కొప్పుల సైదిరెడ్డి, జక్కుల నాగేశ్వర రావు బెల్లంకొండ అమర్, కే ఎల్ ఎన్ రెడ్డి,అబ్దుల్ నబి, అరి బండి సురేష్, ఇరుగు పిచ్చయ్య, గంధ మల్ల జయబాబు, రాపోలు నవీన్ కుమార్ తదితర నాయకులు పాల్గొన్నారు

## శిథిలావస్థలో ఉన్న ఇంటిని సందర్శించిన కాంగ్రెస్ నాయకులు

**నార్కెట్ పల్లి ప్రభాతవార్త , జూన్ 17** ప్రజా సమస్యలను తెలుసుకునే కార్య క్రమంలో భాగంగా గ్రామంలోని 8వ వార్డులో కాంగ్రెస్ నాయకులు పర్య టించారు. ఈ సందర్భంగా శిథిలావస్థకు చేరుకుని, స్వల్ప వర్షానికే కూలిపోయే ప్రమాదంలో ఉన్న అబ్దుల్లా ఇంటిని సందర్శించి పరిస్థితిని పరిశీలించారు.ఇంటి దుస్థితిని చూసిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు గడ్డం పశుపతి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యను వెంటనే ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం దృష్టికి తీసుకెళ్లి బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద అబ్దుల్లాకు గృహం మంజూరు అయ్యేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ప్రజల సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామ 8వ వార్డు సభ్యురాలు నవ్య శివకుమార్, 9వ వార్డు సభ్యుడు కల్యాణ్, కాంగ్రెస్ నాయకుడు స్వామి తదితరులు పాల్గొన్నారు.



# నేరాలు-దారుణాలు

## రాజపేటలో ప్రమాదవశాత్తు జారి పడి కూలీ మృతి

**రాజాపేట జూన్ 17 ప్రభాతవార్త**

రాజపేట మండలంలో విషాద ఘటన చోటుచేసుకుంది. మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన రామ్ ప్రసాద్ అనురాగి (40) అనే కూలీ ప్రమాదవశాత్తు జారి పడి మృతి చెందాడు.పోలీసుల వివరాల ప్రకారం, జీవనోపాధి కోసం సుమారు మూడు సంవత్సరాల క్రితం రాజపేటకు వచ్చిన రామ్ ప్రసాద్ అనురాగి కూలీ పనులు చేసుకుంటూ జీవిస్తున్నాడు. సోమవారం (జూన్ 15) ఉదయం ఓ వివాహ వేడుకకు హాజరయ్యేందుకు స్నానం చేస్తుండగా బాత్‌రూమ్‌లో ప్రమాదవశాత్తు జారి కిందపడిపోయాడు. దీంతో అతనికి తీవ్ర గాయాలు కాగా నోటి నుంచి రక్తస్రావం కావడంతో అపస్మారక స్థితికి చేరుకున్నాడు. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే అంబులెన్స్‌లో గజ్వేల్ ఆసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం సికింద్రాబాద్‌లోని గాంధీ ఆసుపత్రికి తరలించారు. కాగా చికిత్స పొందుతూ సోమవారం సాయంత్రం మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతుడి బంధువు విపిన్ కుమార్ ఫిర్యాదు మేరకు రాజపేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతుడి మరణంపై ఎలాంటి అనుమానాలు లేవని ఫిర్యాదుదారు పేర్కొన్నట్లు పోలీసులు తెలిపారు.

## కరెంట్ షాక్‌తో యువకుడు మృతి

**భాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే బాలు నాయక్.**



**దేవరకొండ, జూన్ 17, ప్రభాత వార్త :** దేవరకొండ నియోజకవర్గం లోని చందంపేట మండలం, పెద్దమూల గ్రామానికి చెందిన చేపూరి అరుణ్ కుమార్ కరెంట్ షాక్‌కు గురై దురదృష్టవశాత్తు మృతి చెందారు. ఈ విషాదకర ఘటన విషయం తెలుసుకున్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి మృతుడి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన ఎమ్మెల్యే,ఈ కష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని సూచించారు. మృతుడి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ నివాళులర్పించారు. అలాగే బాధిత కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఆయన తో పాటు గ్రామ సర్పంచ్,కోరుట్ల మాజీ సర్పంచ్ మల్లారెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు మేకల వెంకటయ్య, లింగాల నగేష్ గౌడ్, గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భాధితుని కుటుంబ సభ్యులని పరామర్శించారు.

## మనం ఆధ్వర్యంలో నిరుపేదలకు అన్నదానం



**నార్కట్‌పల్లి, ప్రభాతవార్త జూన్ 17** కాంగ్రెస్ పార్టీ నకిరేకల్ అసెంబ్లీ నియోజకవర్గ టీపీసీసీ కార్యదర్శి ధైద రవీందర్ పుట్టినరోజు సందర్భంగా “ఆకలి నిలయం మనం“ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ప్రత్యేక సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బిక్షాటన చేసేవారికి, నిరుపేదలకు, బాటసారులకు, నిస్సహాయులకు కలిపి 100 మందికి అన్నదానం చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ధైద రవీందర్ మాట్లాడుతూ, ప్రతిరోజూ వందలాది మంది ఆకలితో ఉన్న వారికి ఉచిత భోజనం అందిస్తూ మానవతా సేవ చేస్తున్న “ఆకలి నిలయం మనం“ సంస్థ సేవలు అభినందనీయమని అన్నారు. సమాజ సేవ పట్ల అంకితభావంతో పనిచేస్తున్న సంస్థ నిర్వాహకుడు ధైద నాగరాజును ప్రత్యేకంగా అభినందించారు. సంస్థకు తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో విక్రమాచారి, గుంటూరి ఈశ్వర్‌రావు, సంస్థ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భవిత కేంద్రంలో చేరిన విద్యార్థులు

**నడిగూడెం, జూన్ 17, ప్రభాతవార్త:**

మండలంలోని బృందావనపురం ప్రాథమిక పాఠశాలలోని భవిత కేంద్రంలో అంగవైకల్యం విద్యార్థిని విద్యార్థులను బుధవారం చేర్పించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి వనం సత్యనారాయణ మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాలలో అంగవైకల్యం కలిగి పాఠశాలలకు రాలేని ఆరు నుంచి 18 సంవత్సరాల వయసు కలిగిన విద్యార్థిని విద్యార్థులను భవిత కేంద్రాల్లో, ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో చేర్పించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో అధిక సంఖ్యలో విద్యార్థులను చేర్పించి బలోపేతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు




సురేష్, సి ఆర్ టి లు నందిగామ రామారావు, రాజుల గురుస్వామి, బండారు గోవర్ధన్, సరళ కుమారి, రాణి, వినయ్ కుమారి తదితరులు పాల్గొన్నారు.

## ర్యాంకర్ ను అభినందించిన అధికారులు

**నడిగూడెం, జూన్ 17, ప్రభాతవార్త:**

మండలం లోని కరివిరాల తెలంగాణ మోడల్ స్కూల్లో ఇంటర్ మొదటి సంవత్సరం బైపిసి గ్రూపులో కొండ్రు గీతిక అనే విద్యార్థినికి 440 మార్కులకు గాను 430 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో పదవ ర్యాంకు సాధించింది .విద్యార్థినిని మండల విద్యాధికారి వనం సత్యనారాయణ బుధవారం అభినందించారు .నీట్ పరీక్షకు కావాల్సిన మెటీరియల్ ను విద్యార్థినికి అందజేశారు. చదువులో మరిన్ని విజయాలను సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సాయి ఈశ్వరి,



సీఆర్పీలు నందిగామ రామారావు ,రాజుల గురుస్వామి, బండారు గోవర్ధన్ పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నడిగూడెం తహసిల్దారుగా మంగ

**నడిగూడెం, జూన్ 17, ప్రభాతవార్త**

:నడిగూడెం తహసిల్దార్ గా ఎల్. మంగ బుధవారం బాధ్యతలను చేపట్టారు. మఠంపల్లి మండలం తహసీల్దారుగా పనిచేస్తు బదిలీపై ఆమె ఇక్కడికి వచ్చారు. నడిగూడెంలో ఇంతకుముందు ఇన్చార్జి తహసిల్దారుగా పనిచేస్తున్న సోమ పంగు సూరయ్య పదోన్నతి పై తహసిల్దారుగా యాదాద్రి భువనగిరి జిల్లాకు వెళ్లారు.



తాసిల్దారుగా బాధ్యతలు చేపట్టిన మంగ మాట్లాడుతూ ప్రజల, రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఏ సమస్యలున్నా తన దృష్టికి తీసుకురావాలని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది ఆమెకు స్వాగతం పలికి అభినందించారు.

## అధ్వాన్న రహదారితో అవస్థలు

**నడిగూడెం, జూన్ 17, ప్రభాతవార్త:**



మండలంలోని చెన్నకేశవపురం గ్రామం నుండి తుమ్మలపల్లి వెళ్లే గ్రామ రహదారి అధ్వానంగా తయారై రాకపోకలకు ఇబ్బందిగా మారింది. గుంతలు పడి, కంకర తేలి పాదాచారులు సైతం నడిచి వెళ్లలేని పరిస్తితి నెలకొంది. ఉపాధి హామీ కూలీలు పనుల నిమిత్తం వెళ్లలేకపోతున్నారు. విద్యార్థులు పాఠశాలలకు వెళ్లేందుకు రహదారి అధ్వానంగా ఉండడంతో ఇబ్బందులు పడుతున్నారు. వర్షాకాలంలో బురద మయంగా మారి నడిచి వెళ్లలేని పరిస్థితి ఏర్పడుతుంది. నిత్యం ఎంతోమంది ఈ రహదారి గుండా ప్రయాణం చేస్తుంటారు. బుధవారం కోదాడ నియోజకవర్గ ఓబీసీ మోర్చా కన్వీనర్ మేకల నాగరాజు రహదారిని పరిశీలించారు. రోడ్డు మరమ్మతులు జరిపించి రాకపోకలకు ఇబ్బంది కలగకుండా చూడాలని ఆయన కోరారు. అవసరమైతే సీసీ రోడ్డు నిర్మించాలన్నారు.

## విద్యార్థులకు పా ఠ్యపుస్తకాలు పంపిణీ

**మునగాల ,జూన్ 17, ప్రభాతవార్త :**

మండల పరిధిలోని బరకత్ గూడెం గ్రామంలోని శ్రీనివాస నగర్ ప్రాథమిక పాఠశాలలో పాఠ్యపుస్తకాలను ఎంఈఓ పిడతల వెంకటేశ్వర్లు విద్యార్థులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థుల మెరుగైన విద్య కోసం ప్రభుత్వ పాఠశాలల్లోనే టిఫిన్ మధ్యాహ్న భోజనం అందిస్తూ పాఠ్య పుస్తకాలు పంపిణీ చేస్తూ ప్రణాళిక బద్ధంగా విద్యాభ్యాసం చేస్తుందన్నారు. ప్రతి పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ప్రభుత్వం విద్యా విధానంలో తీసుకొస్తున్న మార్పులపై ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చి ప్రభుత్వ బడిలో విద్యార్థుల సంఖ్య పెంచే విధంగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో హెడ్మాస్టర్ చెవుల బిక్షపతి, ఉపాధ్యాయులు విక్రమ్ రెడ్డి ,మేకల మధు తదితరులు పాల్గొన్నారు.



## సర్కార్ బడిలో చేరిన ఉపాధ్యాయుడు కూతురు



**నడిగూడెం, జూన్ 17, ప్రభాతవార్త:**

మండలంలోని రామాపురం ప్రాథమిక పాఠశాల (ఎస్సీ కాలనీ) లో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న బండ్ల ఏడుకొండలు తన ద్వితీయ కుమార్తె బండ్ల రోహితను తాను పనిచేస్తున్న పాఠశాలలో బుధవారం ఐదవ తరగతిలో చేర్పించారు. గ్రామ సర్పంచ్ బూత్కూరి వెంకట్ రెడ్డి, వార్డు సభ్యులు వీరభద్రం సమక్షంలో అడ్మిషన్ చేశారు. ప్రధానోపాధ్యాయులు గోవయ్య అడ్మిషన్ స్వీకరించారు. ప్రభుత్వ ఉపాధ్యాయుడు తాను పనిచేస్తున్న పాఠశాలలోనే తన కూతురిని చేర్పించి ఆదర్శంగా నిలిచారు. ప్రతి ఒక్కరు ఏడుకొండలు ను అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వెంకటరెడ్డి పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. పాఠశాల అభివృద్ధికి తన వంతు సహకారం అందజేస్తానని సర్పంచి వెంకటరెడ్డి అన్నారు

## చదువులో రాణించాలి

**నడిగూడెం, జూన్ 17, ప్రభాతవార్త:**

మండలం లోని సిరిపురం ప్రాథమిక పాఠశాల1 నుంచి 202627 విద్యా సంవత్సరానికి గాను ఆరుగురు విద్యార్థులు గురుకులానికి ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయురాలు ప్రవీణ తెలిపారు. గురుకుల విద్యాలయాల సంస్థ నిర్వహించిన ప్రవేశ పరీక్షలో ప్రతిభను కనపరిచి 5వ తరగతిలో సీట్లు సాధించారు. పాఠశాలలో 4వ తరగతి చదువుతున్న కీర్తిక,నిహారిక, పూజ,దీక్షిత 5వ తరగతి చదువుతున్న జశ్వంత్, లక్ష్మీశ్రీనివాస్ ఎంపికయ్యారని ఆమె తెలిపారు.ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, స్నేహితులు ,తల్లిదండ్రులు వారిని అభినందించారు. చదువులో మరింత రాణించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని అన్నారు. మరిన్ని విజయాలను సాధించాలని ఆకాంక్షించారు.

## పోలీసు సిబ్బందిపై దాడి చేసిన వ్యక్తి అరెస్ట్

**హాలియా, ప్రభాతవార్త, జూన్ 17:**

హాలియా పోలీస్ స్టేషన్ పరిధిలోని వీరయ్యనగర్ (వీ.బి.నగర్)లో డయల్112 విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బంది గృహహింస ఫిర్యాదు మేరకు సంఘటన స్థలానికి వెళ్లగా, మద్యం మత్తులో ఉన్న వ్యక్తి పోలీసు సిబ్బందిపై దాడి చేసి విధి నిర్వహణకు ఆటంకం కలిగించాడు. ఈ ఘటనలో ఒక హోంగార్డుకు స్వల్ప గాయాలు అయ్యాయి. ఫిర్యాదు మేరకు హాలియా పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేయగా నిందితుడు తురక రాంబాబు (32)ను బుధవారం అరెస్ట్ చేసి న్యాయస్థానం ముందు హాజరు పరిచారు.

## సర్ పై బి ఎల్ ఏ లకు అవగాహన కార్యక్రమం

**తిరుమలగిరి జూన్ 17 ప్రభాతవార్త.**



తిరుమలగిరి మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం నందు ఓటర్ నమోదు సార్ పై బూతు లెవెల్ ఏజెంట్లకు తాసిల్దార్ హరిప్రసాద్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఆదేశాల మేరకు తిరుమలగిరి మండలంలో ఉండబడిన ఓటర్ల సవరణ కార్యక్రమం ఉంటుందని ముందుగా బూత్ లెవెల్ ఏజెంట్లతో ఈ అవగాహన కార్యక్రమం ప్రతి బుధవారం బుధవారం తాసిల్దార్ కార్యాలయంలో నిర్వహిస్తామన్నారు ఈనెల 25 నుండి జూలై 24 వరకు బూతులు అధికారుల చేత ఇంటింటికి సందర్శించి వారికి ఎనిమరేషన్ పారాలు అందజేయడం జరుగుతుందని అన్నారు 24న పోలింగ్ స్టేషన్లో హేతుబద్ధీకరణ ఉంటుందన్నారు జూలై 31 నుండి ఆగస్టు 30 వరకు అభ్యంతరాలు ఉంటే తిరుమలగిరి తాసిల్దార్ కార్యాలయం హెల్ప్ లైన్ డెస్క్ లో కంప్లైంట్ చేయొచ్చని ఆయన సూచించారు. అక్టోబర్ 1న ఓటర్ తుది జాబితా ఏర్పడుతుందని ఆయన చెప్పారు ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే బిఎల్ఓ లకు ద్వారా ఇన్ఫర్మేషన్ ఇవ్వొచ్చునని ఆయన సూచించారు వారు స్పందించని యెడల సూపర్వైజర్లకు తెలియపరచవచ్చునని ఆయన చెప్పారు తిరుమలగిరి మండలంలో 40 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని వీటిని వివిధ పార్టీల బూతు లెవెల్ ఏజెంట్లు తో కలిసి బూతులు ఆఫీసర్లు నిర్వహిస్తారని ఆయన సూచించారు ప్రతి కుటుంబానికి ఎనిమిది నిమిషాల పారాలు ఇచ్చి వారం రోజుల తర్వాత వారితోనే సంతకాలు చేయించుకుని వారిని ఓటును ఎలా తొలగించాలి ఎలా ఉంచుకోవాలో అవగాహన కల్పించి ఆ పారాలను తిరిగి తీసుకుంటామని వారన్నారు. ఈనెల 19న శుక్రవారం నాడు బూత్ లెవెల్ అధికారులకు మరియు సూపర్వైజర్లకు , మరియు 20న శనివారం రోజున బూత్ లెవెల్ ఏజెంట్లకు తొండ రైతు వేదిక నందు మీటింగ్ కలదని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్స్ జాన్ మహమ్మద్, కిషన్, అనిత, సుభద్ర మరియు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు ఆయన సూచించారు.

## ఫ్రీ స్కూలు విద్యను అభ్యసించేలా ప్రోత్సహించాలి

**త్రిపురారం, జూన్ 17. ప్రభాతవార్త:.**

సమగ్ర మహిళా శిశు అభివృద్ధి పథకం ( ఐసిడిఎస్ ) ఆధ్వర్యంలో



నిర్వహించే అంగన్ వా డీ కేంద్రాలలో 36 ఏళ్ళ వయసున్న చిన్నారులు ఒత్తిడి లేని ఆటపాటలతో కూడిన ఫ్రీ స్కూలు విద్యను అభ్యసించేలా ప్రోత్సహించాలని త్రిపురారం సర్పంచ్ బై రం లక్ష్మి కృష్ణ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని త్రిపురారం కాలనీ అంగన్వాడి కేంద్రంలో "అమ్మ మాట అంగన్ వా డి బాట" కార్యక్రమంలో భాగంగా సూపర్వైజర్ గోపిశెట్టి మల్లేశ్వరి తో కలిసి ఆమె మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు అందించే సేవలతో పాటు ప్రీ స్కూల్ విద్యను అందిస్తున్నందున ఆ ఈడు కలిగిన పిల్లలందరిని అంగన్ వా డీ కేంద్రాల్లో చేర్పించాలన్నారు. అంతకుముందు ప్రీ స్కూల్ ఆవశ్యకతను వివరిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు చింతకాయల యాదయ్య, వలసాని సైలమ్మ అంగన్వాడి టీచర్ నేతి శైలజ తదితరులున్నారు.

## నేడు విద్యుత్ సరఫరా లో స్వల్ప అంతరాయం

**త్రిపురారం,జూన్ 17. ప్రభాతవార్త:.**

మండలంలోని కామారెడ్డి గూడెం విద్యుత్ ఉపకేంద్రం పరిధిలోని గ్రామాలకు ఈనెల 18న ఉదయం 8 గంటల నుండి 12 గంటల వరకు విద్యుత్ సరఫరా లో స్వల్ప అంతరాయం ఏర్పడనున్నట్లు విద్యుత్ ఏఈ అ డావత్ బాలు తెలిపారు. బుధవారం స్థానికంగా ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ నిడమనూరు మండలం ఎర్రబెల్లి 132/33కేవీ నుండి33కేవీ కామారెడ్డి గూడెం ఫీడర్ లో విద్యుత్ లైన్లకు తగులుతున్న చెట్ల కొమ్మలను తొలగించుటకు విద్యుత్ సరఫరాను ఆ సమయంలో తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. నాణ్యమైన, మెరుగైన విద్యుత్ సేవలు పొందేందుకు అన్ని రకాల వినియోగదారులు విద్యుత్ అధికారులు సిబ్బంది, ఉద్యోగులకు సహకరించాలన్నారు.

## శ్రీ త్రిశక్తి మహా గాయత్రి మందిరంలో పూర్ణాహుతి ఉత్సవాలు

### ఉత్సవాలలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే దంపతులు

**భువనగిరి రూరల్ జూన్ 17 ప్రభాతవార్త**

భువనగిరి పట్టణ శివారులోని శ్రీ త్రిశక్తి మహా గాయత్రి దేవాలయంలో 33 రోజులుగా నిర్వహిస్తున్న పూర్ణాహుతి ఉత్సవాలలో చివరి రోజు జ్ఞాన యజ్ఞం,మహా పూర్ణాహుతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. బుధవారం ముగింపు ఉత్సవాలలో భాగంగా ముఖ్యఅతిథిగా స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి దంపతులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజ శ్రేయస్సుకై లోక కళ్యాణార్థం అమ్మవారి ఆశీస్సులతో భువనగిరి నియోజకవర్గంలోని ప్రజలందరూ క్షేమంగా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ వ్యవస్థాపకులు దివ్యజ్ఞాన గురూజీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే దంపతులను సన్మానించారు.ఈ కార్యక్రమానికి స్థానిక మున్సిపాలిటీ చైర్



పర్సన్ తంగేళ్లపల్లి శ్రీవాణి రవికుమార్ దంపతులు, వైస్ చైర్మన్ దంపతులు పోతంశెట్టి మంజుల వెంకటేశ్వర్లు, తోటకూర వెంకటేష్ యాదవ్, స్థానిక కోర్టు డిపి చందుపట్ల రజిని విశ్వేశ్వర్ రావు దంపతులు, శ్రీ గాయత్రి చారిటబుల్ ట్రస్ట్ గౌరవ అధ్యక్షులు చందుపట్ల వెంకటేశ్వరరావు, అధ్యక్షులు డాక్టర్, కె. రాధాకృష్ణమూర్తి, గౌరవ సభ్యులు కనకాల శ్యాంసుందర్రావు, కే విజయలక్ష్మి, కే భాస్కరరావు, రామేశ్వరరావు, బి ఎస్ రమేష్, కనకాచారి,కాంగ్రెస్ నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

## విద్యార్థుల సంఖ్యను పెంపొందించడంలో ఉపాధ్యాయుల కృషి అభినందనీయం

**హాలియా, ప్రభాతవార్త, జూన్ 17:**

అనుముల మండలం కొత్తపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంపొందించడానికి ఉపాధ్యాయులు చేస్తున్న కృషి అభినందనీయమని అనుముల మండల విద్యాధికారి రామచంద్రయ్య, సర్పంచ్ అలుగుల బ్రహ్మానందరెడ్డి అన్నారు. బుధవారం పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాసం ప్రీ, ప్రైమరీ తరగతుల ప్రారంభోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకను పాఠశాల యాజమాన్యం ప్రతిష్టాత్మకంగా నిర్వహించింది. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు విఘ్నేశ్వర పూజ, సరస్వతి పూజలు నిర్వహించి వేద పండితుల ఆశీర్వచనాలతో అక్షరాభ్యాసాన్ని సామూహికంగా పూర్తి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్తపల్లి ప్రాథమిక పాఠశాల మండలంలోని అన్ని పాఠశాలలకు ఆదర్శంగా నిలుస్తుంది అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపించాలని కోరారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ గోవర్ధన్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్



కోరేపాక గౌతమి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు దాస వెంకన్న, లోక్యానాథ్, సీనియర్ ఉపాధ్యాయులు రాజ్యలక్ష్మి, చింతల వెంకటేశ్వర్లు, ప్రశాంత్, దివ్య లక్ష్మి, సరిత, ఆండాలు, గ్రామ పెద్దలు, ప్రముఖులు, తల్లిదండ్రులు, యువత అంగన్వాడి టీచర్లు, ఆశాలు, విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు సిబ్బందిపై దాడి చేసిన వ్యక్తి అరెస్ట్

**హాలియా, ప్రభాతవార్త, జూన్ 17:**



హాలియా పోలీస్ స్టేషన్ పరిధిలోని వీరయ్యనగర్ (వీ.బి.నగర్)లో డయల్ 112 విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బంది గృహహింస ఫిర్యాదు మేరకు సంఘటన స్థలానికి వెళ్లగా, మద్యం మత్తులో ఉన్న వ్యక్తి పోలీసు సిబ్బందిపై దాడి చేసి విధి నిర్వహణకు ఆటంకం కలిగించాడు. ఈ ఘటనలో ఒక హోంగార్డుకు స్వల్ప గాయాలు అయ్యాయి. ఫిర్యాదు మేరకు హాలియా పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేయగా నిందితుడు తురక రాంబాబు (32)ను బుధవారం అరెస్ట్ చేసి న్యాయస్థానం ముందు హాజరు పరిచారు. ఈ సందర్భంగా హాలియా ఎస్సై సాయి ప్రశాంత్ మాట్లాడుతూ ప్రజలు పోలీసు సిబ్బంది విధి నిర్వహణకు సహకరించాలని, ప్రభుత్వ ఉద్యోగులపై దాడులు చట్టరీత్యా శిక్షార్హమైన నేరమని తెలిపారు.

## ప్రీ స్కూలు విద్యను అభ్యసించేలా ప్రోత్సహించాలి

**త్రిపురారం, జూన్ 17. ప్రభాతవార్త:.**



సమగ్ర మహిళా శిశు అభివృద్ధి పథకం ( ఐసిడిఎస్ ) ఆధ్వర్యంలో నిర్వహించే అంగన్ వా డీ కేంద్రాలలో 36 ఏళ్ళ వయసున్న చిన్నారులు ఒత్తిడి లేని ఆటపాటలతో కూడిన ప్రీ స్కూలు విద్యను అభ్యసించేలా ప్రోత్సహించాలని త్రిపురారం సర్పంచ్ బై రం లక్ష్మి కృష్ణ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని త్రిపురారం కాలనీ అంగన్వాడీ కేంద్రంలో "అమ్మ మాట అంగన్ వా డి బాట" కార్యక్రమంలో భాగంగా సూపర్వైజర్ గోపిశెట్టి మల్లేశ్వరి తో కలిసి ఆమె మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు అందించే సేవలతో పాటు ప్రీ స్కూల్ విద్యను అందిస్తున్నందున ఆ ఈడు కలిగిన పిల్లలందరిని అంగన్ వా డీ కేంద్రాల్లో చేర్పించాలన్నారు. అంతకుముందు ప్రీ స్కూల్ ఆవశ్యకతను వివరిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు చింతకాయల యాదయ్య, వలసాని సైలమ్మ అంగన్వాడి టీచర్ నేతి శైలజ తదితరులున్నారు.

## నా భూమి నాకు దక్కలేదనే మనస్తాపంతో రైతు ఆత్మహత్యాయత్నం

**ఆత్మకూరు(ఎం), జూన్ ప్రభాతవార్త:**

ఉమ్మడి కుటుంబ ఆస్తుల పంపకాల్లో జరిగిన అన్యాయమే తన ఆత్మహత్యాయత్నానికి కారణమని ఆరోపిస్తూ ఆత్మకూరు(ఎం) మండలం తుక్కాపూర్ గ్రామానికి చెందిన పొన్నగాని వెంకటేష్ గౌడ్ తీవ్ర మనస్తాపానికి గురై ఆత్మహత్యకు ప్రయత్నించిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. కుటుంబ సభ్యులు, గ్రామస్తుల కథనం ప్రకారం గత 50 ఏళ్లుగా కొనసాగుతున్న కుటుంబ భూ వివాదం కారణంగా తనకు రావాల్సి న వాటా భూమి దక్కకపోవడంతో వెంకటేష్ గౌడ్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. తుక్కాపూర్ గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 44లో ఉన్న సుమారు 24 ఎకరాల భూమి ఉమ్మడి కుటుంబ ఆస్తిగా ఉందని, ఆస్తి పంపకాల సమయంలో తమ కుటుంబానికి రావాల్సి న భూమిని ఇతర కుటుంబ సభ్యులు తమ పేర్లపై నమోదు చేసుకున్నారని వెంకటేష్ గౌడ్ ఆరోపించారు. తమ తాతల కాలం నుంచి ఉన్న ఆస్తిలో తన తండ్రి వాటాకు చెందిన భూమిని కొందరు బంధువులు అక్రమంగా తమ పేర్లపై చేసుకున్నారని, పలుమార్లు గ్రామ పెద్దల సమక్షంలో పంచాయతీలు జరిగినా సమస్యకు పరిష్కారం లభించలేదని ఆయన కుటుంబ సభ్యులు తెలిపారు. గత ఐదేళ్లుగా రెవెన్యూ అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లినా న్యాయం జరగలేదని, తనకు రావాల్సి న నాలుగు ఎకరాల భూమి విషయంలో అనేకసార్లు విజ్ఞప్తులు చేసినప్పటికీ స్పందన లేకపోవడంతో వెంకటేష్ తీవ్ర ఆవేదనకు గురయ్యారని కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. తనకు జరిగిన అన్యాయంపై ఒక లేఖ రాసి, అందులో కొందరి పేర్లను ప్రస్తావిస్తూ తన మరణానికి వారే కారణమని పేర్కొన్నట్లు సమాచారం. మంగళవారం రాత్రి పొలంలో ఉన్న సమయంలో వెంకటేష్ అధిక మోతాదులో నిద్రమాత్రలు తీసుకున్నట్లు తెలిసింది. హైదరాబాదులో ఉన్న కుటుంబ సభ్యులు ఫోన్ ద్వారా అనుమానం రావడంతో లొకేషన్ ఆధారంగా అతని వద్దకు చేరుకుని వెంటనే ఆస్పత్రికి తరలించారు. ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స కోసం ప్రైవేట్ ఆస్పత్రికి తరలించినట్లు తెలిసింది. ప్రస్తుతం ఆయన చికిత్స పొందుతున్నట్లు సమాచారం. ఈ ఘటనపై గ్రామంలో తీవ్ర చర్చ జరుగుతోంది. బాధిత కుటుంబం తెలిపిన వివరాల ప్రకారం భూ వివాదంపై గతంలో ఎన్నోసార్లు గ్రామ పెద్దల సమక్షంలో చర్చలు జరిగినప్పటికీ సమస్య పరిష్కారం కాలేదని పేర్కొన్నారు. రెవెన్యూ అధికారులు, జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకుని పూర్తి విచారణ నిర్వహించి తమకు న్యాయం చేయాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు. ఇదిలా ఉండగా, విషయం తెలుసుకున్న స్థానిక పోలీసులు స్పందించారు. బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదును స్వీకరించి సమస్యపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, రైతుకు న్యాయం జరిగేలా సహకరిస్తామని ఆత్మకూరు పోలీస్ స్టేషన్ ఎస్ఐ సత్యనారాయణ హామీ ఇచ్చినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు




## సర్పంచ్ చొరవతో బాగైన రోడ్డు

**.తిరుమలగిరి జూలై 17 ప్రభాతవార్త.**

తిరుమలగిరి మండలంలోని తాటిపాములలో ఉన్న పల్లె దవాఖానకు గతంలో సరైన రహదారి సౌకర్యం లేకపోవడం వల్ల రోగులు, వృద్ధులు, గర్భిణీలు మరియు ఇతర ప్రజలు దవాఖానకు చేరుకోవడంలో అనేక ఇబ్బందులు ఎదుర్కొనేవారు. ఈ సమస్యను గుర్తించిన గ్రామ సర్పంచ్ బోయపల్లి కృష్ణయ్య ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని స్వయంగా చొరవ తీసుకొని పల్లె దవాఖాన వరకు సీసీ రోడ్డు నిర్మాణం చేయించడం ఎంతో అభినందనీయమైన గ్రామ ప్రజలు అంటున్నారు ఈ రహదారి నిర్మాణం వల్ల ప్రస్తుతం రోగులు సులభంగా దవాఖానకు చేరుకోగలరు ముఖ్యంగా వృద్ధులు, అత్యవసర వైద్య సేవలు అవసరమైన వారు మరియు గ్రామ ప్రజలందరికీ ఈ రోడ్డు ఎంతో ఉపయోగకరంగా మారింది. గ్రామ అభివృద్ధి మరియు ప్రజారోగ్యం పట్ల సర్పంచ్ చూపిన అంకితభావం నిజంగా ప్రశంసనీయమైనది. గ్రామ ప్రజలు అంటున్నారు ఇలాంటి సర్పంచి ఉండడం వల్ల గ్రామం ఎంతగానో అభివృద్ధి చెందుకొని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు ప్రజల అవసరాలను గుర్తించి, వాటి పరిష్కారానికి కృషి చేస్తున్న సర్పంచ్ బోయపల్లి కృష్ణయ్య కు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు

## విద్యార్థులకు బుక్కులు పంపిణీ చేసిన సర్పంచ్

**తిరుమలగిరి జూన్ 17 ప్రభాతవార్త.**

తిరుమలగిరి మండలంలోని రాఘవపురం గ్రామపంచాయతీలో ప్రాథమిక పాఠశాల లో విద్యార్థులకు ఆ గ్రామ సర్పంచ్ ధరావత్ చిరంజీవి నాయక్ స్కూల్ విద్యార్థినీ విద్యార్థులకు నూతన పుస్తకములు బుధవారం నాడు అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకోవాలని ఆయన సూచించారు ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యను ఉపాధ్యాయులు బోధిస్తున్నారని ఇలాంటి ఉపాధ్యాయుల విద్యను విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## రెడ్ క్రాస్ సంస్థలో సభ్యులుగా చేరాలి



**మోత్కూర్ జూన్ 17 ప్రభాతవార్త**

అంతర్జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థ అయిన రెడ్ క్రాస్ సొసైటీలో సభ్యులుగా చేరాలని ఆ సొసైటీ యాదాద్రి భువనగిరి జిల్లా చైర్మన్ డాక్టర్ జి లక్ష్మీ నరసింహ రెడ్డి కోరారు. బుధవారం మోత్కూరు తహసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ జ్యోతి అధ్యక్షతన జరిగిన సమావేశంలలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అనుబంధంగా ఉన్న ఏకైక స్వచ్ఛంద సేవా సంస్థ రెడ్ క్రాస్ అని రాష్ట్రస్థాయిలో గవర్నర్ జిల్లా స్థాయిలో కలెక్టర్ మండల స్థాయిలో తహసిల్దార్ అధ్యక్షులుగా వ్యవహరిస్తారని పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు రెడ్ క్రాస్ లో సభ్యత్వం తీసుకోవడంతో పాటుగా వారి ద్వారా కొంత సభ్యత్వం చేర్పించాలని కోరారు. సభ్యులుగా చేరిన వారు అరటిక రాసిన నిర్వహించే స్వచ్ఛంద కార్యక్రమాలలో పాల్గొని తమ వంతు సహాయ సహకారాలు అందించాలని సూచించారు. తహసిల్దార్ జ్యోతి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ద్వారా 300 మందిని సభ్యత్వంగా చేర్పించాలన్న లక్ష్యాన్ని తమకు నిర్దేశించారని, సిబ్బంది సహకరించి స్వచ్ఛందంగా సేవ చేయాలనుకునే వారిని ఇందులో సభ్యులుగా చేర్పించాలని కోరారు.కార్యక్రమంలో ఎంపీడీవో బాలాజీ నాయక్ ఆర్ ఐ సుమన్ , రెడ్ క్రాస్ జిల్లా డైరెక్టర్ ఎస్ ఎన్ చారి తదితరులు పాల్గొన్నారు

# జిల్లా ఎల్లలు దాటి అదృశ్యమైన నా భర్త ఆచూకి తెలపండి

## మర్రిగూడ పోలీస్‌స్టేషన్‌లో ఓ అభాగ్యురాలు పిర్యాదు





**మర్రిగూడ,జూన్ 17,ప్రభాతవార్త :** జిల్లా సరిహద్దులు దాటి అదృశ్యమైన తన భర్త ఆచూకీ తెలపండి అంటూ ఓ అభాగ్యురాలు మర్రిగూడ మండలం వట్టిపల్లి గ్రామం నుండి నెలరోజులపైగా ఫిర్యాదు చేసినప్పటికీ మర్రిగూడ పోలీసుల నుండి ఎలాంటి సమాధానం రాకపోవడంతో 35 రోజులుగా ఆ భాగ్యురాలు ప్రతిరోజు పోలీస్ స్టేషన్‌కు తిరుగుతూ కంటబడిన ప్రభాతవార్తతో తన ఆవేదనను తెలిపిన సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. మర్రిగూడ పోలీసులకు పడకంటి శివలీల ఇచ్చిన ఫిర్యాదుల వివరాల ప్రకారం రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండలం,చరికొండ గ్రామంకు చెందిన పడకంటి మహేష్ గౌడ్ (28) నల్లగొండ జిల్లా మర్రిగూడ మండలం తన మామగారైన పందుల యాదయ్య గౌడ్ ఇంటికి అనారోగ్య రీత్యా తన భార్య పడకంటి శివలీల గత నెలలో వచ్చారు.తన భర్త మహేష్ గత నెల 12వ తేదీన ఏపీ 29 బి కే 27 84 బైక్ పై పని మీద బయటకు వెళ్ళాడని,అదే సమయంలో ఆయన వద్ద ఉన్న మొబైల్ ఫోన్ కూడా ఇంట్లోనే వదిలేసి వెళ్లాడని తెలిపారు.ఆ తర్వాత చౌరస్తాలో బైకును కూడా వదిలేసి వెళ్లినట్లు ఫిర్యాదు చేసిన అనంతరం బట్టబయలైంది.అనంతరం తన భర్త ఇంటికి రాకపోవడంతో అనుమానంతో మరుసటి అనగా 13 జూన్ 2026న మర్రిగూడ పోలీస్ స్టేషన్లో "తన భర్త ఆచూకీ తెలియజేయండి" అని ఆవేదనతో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.గత 35 రోజులుగా ఎలాంటి న్యాయం జరగపోగా,ఆచూకీ కోసం వర్రిగూడ పోలీసులు ఆశ్రయించి నెల రోజుల పైగా తిరుగుతున్న ఓ అభాగ్యురాలి దీనగాథ ఇది.జిల్లా సంబంధిత అధికారులే న్యాయం చేయాల్సి ఉంటుందని ఫిర్యాదురాలి సమీప బంధువులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా తనకు న్యాయం చేకూర్చాలంటూ ముగ్గురు సంతానం కలిగిన పడకంటి శివలీల మర్రిగూడ పోలీస్ స్టేషన్‌కు ప్రతిరోజు హాజరు కావడంతో భర్త అదృశ్యంపై పలు అనుమానాలకు దారితీస్తుందని పలువురు మధ్య చర్చనీయాశంగా మారింది.




# ఉన్నత చదువులకు విద్యార్థికి నగదు అందించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి.

**నాంపల్లి,జూన్17,ప్రభాతవార్త:**



విద్యార్థిని ఉన్నత చదువులకు ఆర్థిక సహాయం అందించి అండగా నిలిచారు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి.నాంపల్లి పట్టణ కేంద్రానికి చెందిన విద్యార్థిని కామిశెట్టి దివ్యశ్రీ 2024-25 విద్యాసంవత్సరంలో ఇంటర్మీడియట్‌లో జిల్లా టాపర్‌గా నిలిచి ఉన్నత విద్యకు ప్రిపేర్ అవుతున్న దృష్ట్యా ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి నగదుగా 25 వేల రూపాయలు చెక్కును మండల కాంగ్రెస్ నాయకులచే బుధవారం రోజున అందించారు.యుపిఎస్‌కి ప్రిపేర్ అవుతున్న దివ్యశ్రీకి మండల కాంగ్రెస్ కమిటీ తరఫున ఎల్లప్పుడు సహాయ సహకారాలు అందిస్తామని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి రవీందర్‌రెడ్డి హామీ ఇచ్చారు.దివ్యశ్రీ మాట్లాడుతూ తన ఆశయాలుసాధించడానికి కష్టపడతానని, తనకు ప్రోత్సాహకరంగా వెన్నంటే ఉంటున్న శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి,మండల కాంగ్రెస్ నాయకులలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏరెడ్ల రఘుపతిరెడ్డి,పెద్దిరెడ్డి రాజు, మాజీ ఎంపీపీ పూల వెంకటయ్య,నాంపల్లి పట్టణ ఉప సర్పంచ్ పానుగంటి వెంకటయ్య గౌడ్,నాయకులు సుధాకర్ రెడ్డి,రఘుపతి రెడ్డి,నాంపల్లి మండల యాదవ సంఘం అధ్యక్షులు అబ్బనబోయిన ఏడుకొండలు యాదవ్,తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశంలో ఎమ్మెల్యే బాలు నాయక్

**చింతపల్లి,జూన్17,ప్రభాతవార్త:**



చింతపల్లి మండలం తీడేడు (వెంకటంపేట) గ్రామానికి చెందిన సందే వెంకటమ్మ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా నిర్మించుకున్న నూతన గృహంలో బుధవారం గృహప్రవేశ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద కుటుంబాలకు సొంత ఇంటి కలను సాకారం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు.ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి గౌరవప్రదమైన నివాసాన్ని అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను మరింత వేగవంతంగా అమలుచేస్తూ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగు పరచడమే ప్రభుత్వ సంకల్పమని పేర్కొన్నారు.అనంతరం నూతనగృహాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే,సందే వెంకటమ్మ కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసి సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సుజాత,హౌసింగ్ ఏఈ చందు,ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ శేఖర్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం,సర్పంచ్ ఉలుపాల స్వప్న,మాజీ సర్పంచ్‌లు కాయితి జితేందర్ రెడ్డి,దాసరి శ్రీనివాస్‌యాదవ్, ఉప సర్పంచ్ ఇడమోని వెంకటయ్య,ధరణిపతి రమణారావు,సందే లక్ష్మయ్య,శివర్ల శంకర్ యాదవ్,మురళి,సందే వెంకటయ్య,నర్సింహ,కలగొని రాజశేఖర్,సైదులు, శివ,రాజు,శ్రీను,అంజయ్య,మీనారావు,కొరివి యాదగిరి,కొండల్,ఇడమోని శంకర్ ,గంటేల నరేష్,కటపాక వెంకటయ్య,గునమోని శ్రీనివాస్,దాసరి మారయ్య, ఉడుత లింగయ్య,గ్రామ ప్రజలు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# వాటర్ ట్యాంక్ మంజూరు చేయాలని ఎమ్మెల్యేకు వినతి

**చింతపల్లి,జూన్ 17,ప్రభాతవార్త:**



చింతపల్లి మండలంలోని తీడేడు గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కారం కోసం అదనంగా 20 కేఎల్ సామర్థ్యం ఔగల నూతన వాటర్ ట్యాంక్‌ను మంజూరు చేయాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్‌కు గ్రామ సర్పంచ్ ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మిషన్ భగీరథద్వారా ప్రస్తుతం సరఫరా అవుతున్న తాగునీరు గ్రామ ప్రజల అవసరాలకు సరిపోవడం లేదని తెలిపారు.గ్రామంలో జనాభా పెరుగుతున్న నేపథ్యంలో తాగునీటి అవసరాలు కూడా అధికమవుతున్నాయని పేర్కొన్నారు.ముఖ్యంగా వేసవికాలంలో నీటి కొరత తీవ్రంగా ఉంటోందని,గ్రామ ప్రజలకు నిరంతరాయంగా,తగిన మోతాదులో తాగునీరు అందించేందుకు అదనంగా 20 కేఎల్ సామర్థ్యంగల వాటర్‌ట్యాంక్ అత్యవసరమని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు.గ్రామ ప్రజల అవసరాలను గుర్తించి నూతన వాటర్ ట్యాంక్ మంజూరుకు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేను కోరారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఇడబోయిన వెంకటయ్య యాదవ్,మాజీ ఉప సర్పంచ్‌లు ఉలుపాల శేఖర్ రెడ్డి,ధరణిపతి రమణారావు,వార్డు సభ్యులు బొడ్డు పార్వతమ్మ యాదగిరి,మాదగోని కృష్ణ గౌడ్,గంటెల అలివేలు సోమయ్య, దాసరి కళమ్మ ముత్తయ్య,రెడ్డి పద్మ పరమేష్,శివర్ల పర్వతాలు యాదవ్,బీఆర్ఎస్ నాయకులు మర్రు రామారావు,సిమర్ల శ్రీను యాదవ్,మెరిక శంకరయ్య,సందె దేవయ్య,తదితరులు పాల్గొన్నారు.

# సర్ పేరుతో ఓట్లు తొలగించేందుకు బిజెపి కుట్రను తిప్పి కొట్టాలి

## ...ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం

చండూరు,జూన్17,ప్రభాతవార్త:




.ప్రజాస్వామ్యం వ్యవస్థలో ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని,భారత పౌరులకు రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రత్యేక నవరణ పేరుతో ప్రజలకు ఓటు హక్కు లేకుండా చేసేందుకు జరుగుతున్న కుట్రను అడ్డుకుని ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని సిపిఐ జిల్లా కార్యదర్శి,ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అన్నారు.బుధవారం చండూరు మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయం మాధగోని నరసింహ భవనంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో నెల్లికంటి సత్యం మాట్లాడుతూ ఓటు హక్కును కాపాడుకోవాలని అన్నారు.ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే ముస్లిం క్రిస్టియన్ ఆదివాసీలు,దళితులు ఓట్లను బిజెపి కుట్ర చేస్తుందని అన్నారు.సిబిఐ ఈడీలను కేంద్ర ప్రభుత్వం తన చెప్పు చేతుల్లో పెట్టుకొని ప్రశ్నించే గొంతుకలపై పై దాడులు చేస్తుందని ఆరోపించారు.నీట్ ప్రవేశ పరీక్ష లీకేజీ పై బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.ఎరువుల,ఇంధన ధరలనుపెంచి నరేంద్రమోడీ ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్నారని అన్నారు.ఎన్నికల సమయంలో తెలంగాణలో కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన హామీలు అన్నింటిని అమలులోవిఫలం చెందిందని అన్నారు.రైతు భరోసా రైతు రుణమాఫీ పూర్తి స్థాయిలో అమలు చేయాలని అన్నారు.రెండున్నర సంవత్సరంలోనే కాంగ్రెస్ ప్రభుత్వంపట్ల ప్రజా వ్యతిరేక వచ్చిందని అన్నారు.నల్గొండ జిల్లాలో పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులు పూర్తిచేసి రైతాంగానికి సాగునీరు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు నల్పరాజు రామలింగయ్య,సిపిఐ చండూరు మండల కార్యదర్శి నలపరాజు సతీష్ కుమార్,మండల పార్టీ సహాయ కార్యదర్శులు పల్లె యాదయ్య,బొడ్డు వెంకటేశ్వర్లు,చెల్లా శ్రీను,సిహెచ్ ఉషయ్య, బండమీదివెంకన్న గంటా రమేష్,ఈ సంజీవ,తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయం పునర్నిర్మానానికి శంకుస్థాపన

**మర్రిగూడ,జూన్17,ప్రభాతవార్త:**

మర్రిగూడ మండల కేంద్రంలో శ్రీ స్వయంభు భవాని రామలింగేశ్వర స్వామి నూతన దేవాలయానికి ఆలయ నిర్మాణ దాతలు గుమ్మకొండ రజిత మధుసూదన్ రెడ్డిలచే బుధవారం అర్చకులు ప్రత్యేక పూజలు,హోమం నిర్వహించి,ఘనంగా శంకుస్థాపన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మర్రిగూడ గ్రామ సర్పంచ్ వీరమళ్ళ శిరీషలోకేష్ గౌడ్,గ్రామ పెద్దలు గుమ్మకొండ రఘునందన్‌రెడ్డి దంపతులు,పోనుగోటి విజయరామరావు, పాల్వాయి అనిల్ రెడ్డి,మాజి సర్పంచ్ నల్ల యదయ్య గౌడ్,మాస నీలిమ చంద్రశేఖర్,మాజి ఎంపీటీసీ బాలయ్య,కాకులవరం నరేష్ రెడ్డి,పందుల రాములు గౌడ్,చెరుకు శ్రీరాములు,కొలుకులపల్లి యదయ్య,పోనుగోటి శేఖర్,రాపోలు యాదగిరి,అర్థం వేణు,పల్లె వెంకటయ్య,ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి

## తెవ్యకాసం జిల్లా అధ్యక్షుడు కత్తుల లింగస్వామి

**చిట్యాల రూరల్, జూన్ 17, ప్రభాతవార్త :** ఈ నెల 20, 21, 22 తేదీల్లో మహబూబ్‌నగర్‌లో నిర్వహించనున్న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం (తెవ్యకాసం) రాష్ట్ర 4వ మహాసభలను విజయవంతం చేయాలని సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షుడు కత్తుల లింగస్వామి వ్యవసాయ కార్మికులకు పిలుపునిచ్చారు. చిట్యాల మండలంలోని చిన్నకాపర్తి గ్రామంలో బుధవారం సంఘం నాయకులతో కలిసి ఆయన మహాసభల ప్రచార కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రామిక వర్గం కార్మికుల పరిస్థితి రోజురోజుకు దిగజారుతోందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాల వల్ల సంపన్నులుపేదల మధ్య అంతరం పెరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆకలి, దరిద్రం, నిరుద్యోగం పెరుగుతున్నాయని, గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని బలహీనపరిచే చర్యలు, కార్మిక వ్యతిరేక విధానాలు, నాలుగు లేబర్ కోడ్లు, విద్యుత్ సవరణ బిల్లు, విత్తన బిల్లులు రైతులు, వ్యవసాయ కార్మికులపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని విమర్శించారు. వ్యవసాయ కార్మికులకు తిండి, బట్ట, ఇల్లు, సాగుభూమి, కనీస వేతనం, ఉపాధి, విద్య, వైద్యం వంటి ప్రాథమిక హక్కులు అందడం లేదన్నారు. రాష్ట్రంలో ఉన్న 72 లక్షల భూకమతాల నేపథ్యంలో పోడు రైతులకు, అసైన్డ్ రైతులకు హక్కు పత్రాలు ఇవ్వాలని, కౌలు రైతులను ఆదుకోవాలని, భూమిలేని వ్యవసాయ కార్మికులకు హామీ ఇచ్చిన రూ.12 వేల ఆర్థిక సాయం అందించాలని, ప్రభుత్వ స్థలాల్లో ఇళ్లు నిర్మించుకున్న పేదలకు ఇంటి పట్టాలు మంజూరు చేసి గృహ నిర్మాణాలను చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యలన్నింటిపై రాష్ట్ర మహాసభలో సమగ్రంగా చర్చించి భవిష్యత్ పోరాట కార్యాచరణను రూపొందిస్తామని తెలిపారు. జూన్ 20న మధ్యాహ్నం 2 గంటలకు బాలుర జూనియర్ కళాశాల గ్రౌండ్‌లో నిర్వహించే భారీ ప్రదర్శన,



బహిరంగ సభకు త్రిపుర మాజీ ముఖ్యమంత్రి మాణిక్ సర్కార్ ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు. మాజీ ఎంపీ తమ్మినేని వీరభద్రం, వ్యవసాయ కార్మిక సంఘం అఖిల భారత ప్రధాన కార్యదర్శి బి.వెంకట్, కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు జాన్ వెస్లీ, రాజ్యసభ ఎంపీ, సంఘం జాతీయ నాయకుడు శివదాసన్, రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి టి.సాగర్, సీఐటీయూ రాష్ట్ర నాయకురాలు పి.జయలక్ష్మి, జీఎంపీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కిల్లె గోపాల్, ఆవాజ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎండీ జబ్బర్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జి.నాగయ్య, ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకట్రాములు, ఉపాధ్యక్షుడు బి.ప్రసాద్ తదితరులు పాల్గొననున్న నేపథ్యంలో వ్యవసాయ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం చిట్యాల మండల అధ్యక్షుడు కోనేటి రాములు, కార్యదర్శి కల్లూరి కుమారస్వామి, నాయకులు రూపని ఇద్దయ్య, ఈరమళ్ళ సత్తయ్య, బొడ్డు నరసింహ, మెట్టు అంజయ్య, మెట్టు లింగస్వామి, కోనేటి సాయిలు, కొత్త సుధాకర్, మామిడి విష్ణుమూర్తి, బోయ లింగస్వామి, రుద్రారపు పార్వతమ్మ పాల్గొన్నారు.

# ఆపదలో ఉన్న కుటుంబాలకు సీఎం సహాయ నిధి భరోసా

### పేదల వైద్య ఖర్చులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తోంది

### ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే వేముల వీరేశం

**నకిరేకల్, ప్రభాతవార్త. జూన్ 17,** పేద మరియు మధ్యతరగతి కుటుంబాలు అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు పడకుండా రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక భరోసా కల్పిస్తోందని ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. కేతపల్లి మండలంలోని గుడివాడ గ్రామానికి చెందిన కుమ్మరికుంట్ల శివ అనారోగ్యంతో హైదరాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా, ముఖ్యమంత్రి సహాయ నిధి (ఎల్‌ఓసీ) ద్వారా మంజూరైన రూ.1.50 లక్షల చెక్కును ఆయన కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య రక్షణకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. అవసరమైన సమయంలో ఆర్థిక సహాయం అందించి బాధిత కుటుంబాలకు భరోసా కల్పించడం ప్రభుత్వ ప్రధాన



లక్ష్యమన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ముఖ్యమంత్రి సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనారోగ్యంతో బాధపడుతున్న కుమ్మరికుంట్ల శివ త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి సాధారణ జీవితంలోకి రావాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వృద్ధాశ్రమంలో దైద రవీందర్ జన్మదిన వేడుకలు

**నకిరేకల్, ప్రభాతవార్త. జూన్ 17,** ప్రజా సేవకుడు, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి దైద రవీందర్ జన్మదిన వేడుకలను నకిరేకల్ మున్సిపాలిటీ కేంద్రంలోని వృద్ధాశ్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గార్లపాటి రవీందర్ రెడ్డి, నర్సింగ్ మహేష్ గౌడ్, వంటపాక నక్షత్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వృద్ధులతో కలిసి వారు కేక్ కట్ చేసి పంచిపెట్టారు. అనంతరం వృద్ధాశ్రమంలోని వృద్ధులకు పండ్లు పంపిణీ చేయడంతో పాటు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దైద రవీందర్ ప్రజా సేవలో ముందుంటూ సామాజిక కార్యక్రమాలకు విశేష ప్రాధాన్యత ఇస్తున్నారని కొనియాడారు. ఆయన జన్మదినాన్ని సేవా కార్యక్రమాలతో జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వంగూరి ప్రసాద్, గోసుకొండ రమేష్, వంటపాక దాసు, దైద సురేష్, పట్టేటి వెంకటేష్, కక్కిరేణి శివగౌడ్, గూడపూరి వెంకటేష్, పాలడుగు నరేష్, నకరికంటి మధు, చెరువుపల్లి సైదులు, పశుపతి రఘుపతి, రేణిగుంట్ల సాయి, యనమల సాయి, మట్టి గిరి, దాసరి నివాస్, ఎడ్ల తేజ యాదవ్, రాపోలు నాగేష్, మల్లయ్య, వెంకటేశు, సతీష్ పాండరీ, చెట్టుప్రోలు శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# సీఎం రేవంత్ రెడ్డిపై విమర్శలు సరికాదు

## : గద్దపాటి దానయ్య



**కట్టంగూర్, జూన్ 17, ప్రభాతవార్త,** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంలపై నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య చేసిన విమర్శలు సరికాదని రేఫరెండం మాజీ సర్పంచ్ గద్దపాటి దానయ్య తీవ్రంగా ఖండించారు. ఈమేరకు బుధవారం అయిన కట్టంగూర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ ఇస్తే దళితుడిని సీఎం చేస్తానని, ఇంటికో ఉద్యోగం, మూడెకరాల భూమి ఇస్తానని నమ్మించి కేసీఆర్ మోసం చేశారని మండిపడ్డారు. ప్రజలకు కాకుండా కేసీఆర్ తన కుటుంబ సభ్యులకే పదవులు ఇచ్చుకుని రాష్ట్రాన్ని దోచుకు న్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ద్వారా గెలిచి, ఓట్లేసిన ప్రజలను మోసం చేసి టిఆర్ఎస్ లో చేరారని మాజీ ఎమ్మెల్యే చిరుమర్తిని విమర్శించారు. గతంలో కాంగ్రెస్‌లో ఉన్నప్పుడు కేసీఆర్‌ను తిట్టిన విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. మాజీ ఎమ్మెల్యే చిరుమర్తికి సీఎం రేవంత్ రెడ్డిని విమర్శించే నైతిక హక్కు లేదని, ఇకనైనా అబద్ధపు ప్రచారాలు మానుకోవాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో వార్డు మెంబర్ ఎరుకల శశిధర్ గౌడ్, కనకాల కేశవులు, వనం రాంబాబు, కొరివి సంతోష్, ఈసం లింగయ్య, మద్దెల గణేష్ తదితరులు పాల్గొన్నారు.




# అనవసరపు ఆరోపణలు మానుకోవాలి

చిట్యాల, జూన్ 17, ప్రభాతవార్త



నకిరేకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ వేముల వీరేశం పై మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య చేస్తున్న అనవసరపు ఆరోపణలు మానుకోవాలని డిసిసి ప్రధాన కార్యదర్శి పోకల దేవదాస్, మున్సిపల్ చైర్ పర్సన్ అందరికీ గీతా రమేష్ లు హెచ్చరించారు. మెట్రో రైలు మొదటి దిశలోనే నష్టాలు వస్తున్నాయని ఎల్ అండ్ టీ సంస్థ చేతులెత్తిస్తే, ప్రజా ప్రయోజనం నిమిత్తం తెలంగాణ ప్రభుత్వం టేక్ ఓవర్ చేసిందని తెలిపారు. మెట్రో రైలు రెండో దశ పనుల కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని, ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని అభినందించాల్సింది పోయి, విమర్శించడం తగదని అన్నారు. నకరికల్ ఎమ్మెల్యే వేముల వీరేశం స్వగ్రామానికి, మాజీ ఎమ్మెల్యే గ్రామానికి వెళ్లి అక్కడ ప్రజలను అడిగి నిజం తెలుసుకుందామా అని ప్రశ్నించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు బెల్లి సత్తయ్య, నాయకులు బొబ్బల రామ్ రెడ్డి, ఇబ్రహీం తదితరులు ఉన్నారు.

# గణితంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి నగదు పురస్కారం

చిట్యాల, జూన్ 17, ప్రభాతవార్త



స్థానిక జడ్పి ఉన్నత పాఠశాలలో గణితం లో ఉత్తమప్రతిభ కనపరచిన వారికి మండలానికి చెందిన జూనియర్ కళాశాల అధ్యాపకుడు దాసరి శ్రీరాములు తన తల్లిదండ్రులు దాసరి సత్తమ్మ సాయిలు విద్యాసాహిత్య సహకార సంస్థ పేరు మీద నగదు పురస్కారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుశీల మాట్లాడుతూ వ్యక్తిగత జీవితమే కాక, సమాజాన్ని దేశం బాగు చేసే సామర్థం కేవలం చదువుకు మాత్రమే ఉన్నదని, క్రమశిక్షణ తో చదువుకొవాలని విద్యార్థులకు సూచించారు. గణితంలో ప్రతిభ కనబరచిన జి సంకీర్తన, షాహీన్, పూజ, యాస్మిన్, శిరీష లకు నగదు పురస్కారాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చిలకరాజు శ్రీనివాస్, కోణం శ్రీనివాస్, పద్మజ, కవిత, సైదులు ప్రసన్న, శైలజ, మంజుల, సాదిక్ జానకి సౌమ్య తదితరులు ఉన్నారు.

# బ్రాహ్మణవెల్లంల గ్రామంలో ప్రీ స్కూల్ ప్రారంభం

**నార్కట్‌పల్లి, ప్రభాతవార్త జూన్ 17** చిన్నారులకు ప్రీ ప్రైమరీ విద్యను అందించాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రీస్కూల్ కార్యక్రమంలో భాగంగా నార్కట్‌పల్లి మండలం బ్రాహ్మణవెల్లంల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రీ స్కూల్‌ను గ్రామ సర్పంచ్ చిరుమర్తి ధర్మయ్య బుధవారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం విద్యార్థులకు పాఠ్య పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ చిరుమర్తి ధర్మయ్య మాట్లాడుతూ విద్యార్థులు చిన్నప్పటి నుంచే క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. విద్యే భవిష్యత్తుకు బలమైన పునాది అని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు ఎం. సరిత, ఉపాధ్యాయుడు బి. అంజయ్య, వాలంటీర్లు రేణుక, పరుశురాం, మోనిక, అంగన్‌వాడీ టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్లక్ష్య ధోరణి

## చిన్నారుల తల్లులకు కనీస సౌకర్యాలు కరువు.








**దేవరకొండ, జూన్ 17, ప్రభాత వార్త :** దేవరకొండ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాల్సి న ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్లక్ష్య ధోరణి కొనసాగు తోందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా చిన్నపిల్లల తల్లులకు అవసరమైన కనీస సౌకర్యాలు కూడా అందుబాటులో లేకపోవడంతో వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆసుపత్రికి వచ్చే బాలింతలు, చిన్నారుల తల్లులు కూర్చోవడానికి సరైన ఏర్పాట్లు లేకపోవడం, తాగునీరు, పరిశుభ్రమైన మరుగుదొడ్లు వంటి మౌలిక సదుపాయాల కొరత కారణంగా అవస్థలు పడుతున్నట్లు బాధితులు వాపోతున్నారు. ఈ సమస్యలపై ఆసుపత్రి సిబ్బందిని ప్రశ్నిస్తే "మాకు సంబంధం లేదు" అంటూ నిర్లక్ష్యంగా సమాధానం మిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాల్సి న ఆసుపత్రిలో ఇలాంటి పరిస్థితులు నెలకొనడం పట్ల స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత ఉన్నతాధికారులు వెంటనే స్పందించి ఆసుపత్రిలో ఉన్న సమస్యలను గుర్తించి, చిన్నారుల తల్లులకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని ప్రజలు కోరుతున్నారు. ప్రభుత్వం వైద్య రంగ అభివృద్ధికి కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో మాత్రం రోగులకు సరైన సౌకర్యాలు అందడం లేదని స్థానికులు విమర్శిస్తున్నారు.

**ఏఎన్ఎం సిబ్బంది వివరణ :**

ఈ సమస్యలపై ఆసుపత్రి సూపరింటెండెంట్ దృష్టికి పలుమార్లు తీసుకెళ్లినా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని వారు ఆరోపిస్తున్నారు. చిన్నారులతో ఆసుపత్రికి వచ్చే తల్లులు గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తోందని, దీనివల్ల తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నామని పేర్కొన్నారు. తమ పరిధిలో ఉన్న సేవలను అందిస్తున్నామని, మౌలిక సదుపాయాలకు సంబంధించిన సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. కానీ ఇప్పటి వరకు ఏర్పాటుచేయలేదని, మేము కూర్చోవడానికే చైర్లు లేక ఇబ్బంది పడుతున్నామని ఏఎన్ఎం సిబ్బంది సమాధానం చెబుతున్నారు. ఇప్పటికైనా ఆసుపత్రి మేనేజ్మెంట్ స్పందించి అవసరమైన సౌకర్యాల కల్పన కోసం సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## దేవరకొండ ఏరియా ఆసుపత్రిలో ఎమ్మెల్యే ఆకస్మికా తనిఖీ.

**దేవరకొండ, జూన్ 17, ప్రభాత వార్త :**

దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రిని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ బుధవారం ఉదయం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులను స్వయంగా పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితులు, అందుతున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసు కున్నారు. అనంతరం ఆసుపత్రిలో రోగులకు అందిస్తున్న భోజన వసతులను పరిశీలించి, భోజనం నాణ్యత ఎలా ఉందని రోగులను నేరుగా అడిగి తెలుసుకున్నారు. రోగులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా మెరుగైన వైద్య సేవలు అందించాలని, అవసరమైన మందులు, సౌకర్యాలు అందు బాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని వైద్య సిబ్బందికి సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే పేద, మధ్యతరగతి ప్రజలకు నాణ్యమైన



వైద్యం అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రోగుల పట్ల వైద్యులు, సిబ్బంది మానవతా దృక్పథంతో వ్యవహరించాలని, ఆసుపత్రిలో పరిశుభ్రత, సేవల నాణ్యతను ఎప్పటికప్పుడు మెరుగుపరచాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## వెల్గో ఎలక్ట్రిక్ స్కూటీ షోరూంని ప్రారంభం

### సినీ నటుడు లోహిత్ కుమార్

**నల్గొండ టౌన్ జూన్ 17, ప్రభాత వార్త:** నల్గొండ పట్టణంలోని విద్యుత్ నగర్ లో సోనూ ఎంటర్ ప్రైజెస్ ఎలక్ట్రిక్ స్కూటీ షోరూంని యాక్టర్ లోహిత్ కుమార్ బుధవారం ప్రారంభించడం జరిగింది. వారు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు పర్యావరణ పరిరక్షణ కి మరియు ఇంధన పొదుపు కి తోడ్పాటు అందించి ప్రతి ఒక్కరు ఎలక్ట్రిక్ స్కూటీ ఉపయోగించాలని అన్నారు. ఈ యొక్క షోరూంలో ఎలక్ట్రిక్ స్కూటీలతో పాటుగా అందరికి అందుబాటు ధరలో ఉండే ఆల్కలైన్ వాటర్ ఫిల్టర్లు మరియు సబ్సిడీతో కూడిన సోలార్ లు కూడ ఈ యొక్క షోరూంలో అందుబాటులో ఉంటాయని ప్రొప్రైటర్ కొండోజు నరసింహ చారి చెప్పడం జరిగింది. ఈ యొక్క ప్రారంభోత్సవ కార్యక్రమానికి కంపెనీ యాజమాన్యం మరియు పెద్ద ఎత్తున లీడర్స్ మరియు ప్రజలు పాల్గున్నారు.



## పీఏ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇన్చార్జిగా ప్రధానోపాధ్యాయులు జె శ్రీనివాసరావు

**పెద్ద అడిశర్లపల్లి, 17 జూన్ ప్రభాతవార్త:** పీఏ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయుని బాధ్యతలను సీనియర్ ఉపాధ్యాయులైన జె శ్రీనివాస్ రావుకు పూర్తిస్థాయి



ప్రధానో పాధ్యాయులు బాధ్యతలను అప్పగించారు, పాఠశాల నిర్వహణను సజావుగా నడపడానికి ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులకు బాధ్యతలు అప్పగించారు, ఈ సందర్భంగా పాఠశాల జూలై 2018 నుండి జూన్ 2024 వరకు గత ఆరేళ్లుగా జడ్.పి.హెచ్.ఎస్ ,పీఏ పల్లి కాంప్లెక్స్ ప్రధానో పాధ్యాయులుగా ముందుండి నడిపించిన జె.శ్రీనివాసరావు మరొకమారు జడ్.పి.హెచ్.ఎస్ పీఏ పల్లి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులుగా బాధ్యతలు స్వీకరించుతున్న వేళ వారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుతున్న జడ్పీహెచ్ఎస్ పీఏ పల్లి పాఠశాల ఉపాధ్యాయ బృందం. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతం చేయడమే తమ లక్ష్యం అని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పి జీవన్ కుమార్ ,జే శ్రీనయ్య, వి.వెంకటేశ్వర్లు , వెంకటమ్మ, సిబ్బంది పాల్గొన్నారు.




## జర్నలిస్టు పిల్లలకు ఫీజులో రాయితీ సర్క్యులర్ జారీ చేయాలి

### టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్షులు గార్లపాటి కృష్ణారెడ్డి



**నల్గొండ టౌన్ జూన్ 17, ప్రభాతవార్త:** నల్గొండ జిల్లాలోని జర్నలిస్టు కుటుంబ సభ్యుల పిల్లలకు ప్రైవేటు పాఠశాలలలో ఫీజులో 75 శాతం నుంచి 100 శాతం వరకు రాయితీకి సంబంధించిన సర్క్యులర్ ను వెంటనే జారీ చేయాలని టియుడబ్ల్యూజే (ఐజేయు ) జిల్లా అధ్యక్షుడు గార్లపాటి కృష్ణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పులిమామిడి మహేందర్ రెడ్డి లు అధికారులకు విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టు పిల్లలకు ఫీజులో రాయితీ సర్క్యులర్ జారీ చేయాలని కోరుతూ టియుడబ్ల్యూజే (ఐజేయు ) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం నల్గొండ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా అధి కారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ.. జర్నలిస్టు పిల్లలకు ఫీజులో రాయితీకి సంబంధించిన సర్క్యులర్ కోసం ఈ నెల 5వ తేదీన జిల్లా విద్యాశాఖ అధికారికి విజ్ఞప్తి చేయడం జరిగిందన్నారు. అయితే సాంకేతిక కారణాలతో సర్క్యులర్ జారీ లో ఆలస్యం జరిగిందని తెలిపారు. పాఠశాలలు పునః ప్రారంభమైన దృష్ట్యా పేద మధ్యతరగతి కుటుంబాలు అధికంగా ఉన్న జర్నలిస్ట్ కుటుంబ సభ్యులకు న్యాయం చేయాలని కోరారు. ఇతర జిల్లాలలో జారీ అయిన విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకుపోవడంతో పాటు అందుకు సంబంధించిన ప్రతులను కూడా అందించడం జరిగిందని తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమం దృష్ట్యా తక్షణమే సర్క్యులర్ జారీకి చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారని వారి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా ఎలక్ట్రాన్ మీడియా ప్రధాన కార్యదర్శి దోటి శ్రీనివాస్, చిన్న పత్రికల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పిట్టల రామకృష్ణ, జిల్లా ప్రెస్ క్లబ్ సహాయ కార్యదర్శి కంచర్ల అంజయ్య, జిల్లా నాయకులు తెలగమల్ల దశరథ, సూరారం ప్రసాద్, రమేష్, ఐబిసి కెమెరామెన్ వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ సీతా రామాంజనేయ, చంద్రమౌళీశ్వర దేవాలయ 21వ వార్షికోత్సవం

**కొండమల్లేపల్లి, జూన్17, ప్రభాతవార్త:**

కొండమల్లేపల్లి పట్టణంలోని చౌరస్తాలో గల ప్రముఖ దేవాలయం శ్రీ సీతారామాంజనేయ, చంద్రమౌళీశ్వర దేవాలయం 21వ వార్షికోత్సవాన్ని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం అయిదున్నర గంటలకు సుప్రభాత సేవా కార్యక్రమంతో మొదలుపెట్టారు. దేవతామూర్తులకు అభిషేకం చేసి పూలమాలలతో దివ్యాంగ సుందరంగా అలంకరణ చేశారు. అనంతరం ప్రముఖ పురోహితులు పాల గణపతి శర్మ, పాల సదాశివశర్మ, ధేరం జయప్రకాష్ శర్మలు గణపతి, రుద్ర, రామతారక, నవగ్రహ, సర్వదేవత హోమాలు నిర్వహించారు. ఈ పవిత్ర హోమ కార్యక్రమంలో బొడిగ సాంబశివ గౌడ్ లలిత, బొడిగ శంకర్ గౌడ్ లక్ష్మీ శ్రీ, చెట్లపల్లి శ్రీనివాస్ ఇందిర, రావుల సత్యనారాయణ కొండలమ్మ, ఏరుకొండ రాములలిత దంపతులు కూర్చున్నారు. కార్యక్రమంలో పాల్గొన్న దంపతులను ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు. అర్చకులు పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పసునూరు యుగంధర్ రెడ్డి, ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి నీల లక్ష్మయ్య, కోశాధికారి మైల బుచ్చిరెడ్డి, నాయిని రమేష్ రెడ్డి, నాయని సుభాష్ రెడ్డి, బచ్చు వెంకటేశ్వర్లు, రాచమల్ల నరసింహ, బూడిద వెంకటయ్య, నూతనగంటి ఈశ్వర్, వింజమూరు సత్యనారాయణ, కుంభం ముత్యపు రెడ్డి, నీల విజయ్, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక సమగ్ర సవరణ పారదర్శకంగా నిర్వహించాలి

**జిల్లా అదనపు కలెక్టర్( రెవెన్యూ) కె వెంకారెడ్డి**

**భువనగిరి రూరల్ జూన్ 17 ప్రభాతవార్త**

ఇంటింటి సర్వేలో భాగంగా బూత్ స్థాయి అధికారులు ప్రత్యేక సమగ్ర సవరణ పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె వెంక రెడ్డి అన్నారు. భువనగిరి మండలంలోని బూత్ స్థాయి అధికారులకు తహసిల్దార్ జగన్ మోహన్ ప్రసాద్ ఆధ్వర్యంలో బుధవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యాదాద్రి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె. వెంక రెడ్డి, భువనగిరి రెవెన్యూ డివిజనల్ అధికారి ఎం. కృష్ణారెడ్డి లు హాజరై మాట్లాడారు. ఓటర్ల జాబితా ప్రక్షాళనలో ఈ ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియకున్న ప్రాముఖ్యతను, ఇంటింటి సర్వే సమయంలో బిఎల్ వోలు లు చేపట్టాల్సిన కార్యకలాపాలను, గణన ఫారమ్‌ను నింపడంలో ఓటర్లకు సహాయపడే విధానాలను వివరించారు. అర్హులైన ఓటర్లు ఎవరూ జాబితాలో చేరకుండా



మిగిలిపోకూడదని, అనర్హులు ఎవరూ నమోదు కాకూడదని వారు స్పష్టం చేశారు. ఏమైనా తప్పిదాలు జరిగితే బూత్ స్థాయి అధికారులదే బాధ్యత అని హెచ్చరించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో భువనగిరి ఎన్నికల విభాగం నైబ్ తహసీల్దార్ ఆర్. ప్రణయ్ కుమార్, జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనర్ నర్సి రెడ్డి, ట్రైనర్లు సంజీవ్ రెడ్డి, వెంకటేశ్వర్లు, బూతు స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంచాలి

**జిల్లా అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు పిలుపు**



**యాదాద్రి భువనగిరి బ్యూరో, ప్రభాతవార్త :**

జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను గణనీయంగా పెంచేందుకు విద్యాశాఖ, స్థానిక సంస్థలు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఏ. భాస్కర్‌రావు అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న నాణ్యమైన విద్య, ఆధునిక సౌకర్యాలు, విద్యార్థుల సంక్షేమానికి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను తల్లిదండ్రులకు విస్తృతంగా వివరించి, ఎక్కువ మంది విద్యార్థులను ప్రభుత్వ బడుల్లో చేర్పించేందుకు కృషి చేయాలని సూచించారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో మండల విద్యాధికారులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, పంచాయతీ అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఐఈఆర్పీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ప్రస్తుతం నాణ్యమైన బోధనతో పాటు మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ఈ విషయాలను గ్రామాలు, కాలనీల స్థాయిలో ప్రజలకు చేరవేసి బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. విద్యార్థుల విద్యా స్థాయిని అంచనా వేసేందుకు బేస్‌లైన్ సర్వేను తప్పనిసరిగా నిర్వహించాలని, దాని ఆధారంగా ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలు రూపొందించి నాణ్యమైన విద్య అందించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ప్రతి విద్యార్థికి ఆధార్ కార్డు ఉండేలా చర్యలు తీసుకోవాలని, 100 శాతం యూడైస్ నమోదు పూర్తిచేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలోని పాఠశాలల్లో కొనసాగుతున్న సివిల్ పనులను వేగవంతం చేసి వెంటనే పూర్తి చేయాలని ఇంజనీరింగ్ శాఖ అధికారులను ఆదేశించారు. అలాగే జిల్లాలో గుర్తించిన 62 శిథిలావస్థలో ఉన్న పాఠశాల భవనాల కూల్చివేతకు ఇప్పటికే అనుమతులు మంజూరైన నేపథ్యంలో వర్షాకాలం ప్రారంభమయ్యేలోపు వాటి తొలగింపు పనులు పూర్తిచేయాలని స్పష్టం చేశారు. విద్యార్థుల భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని హెచ్చరించారు. జిల్లా విద్యాశాఖ అధికారి బొల్లారం భిక్షపతి మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో నాలుగేళ్లు పూర్తి చేసుకున్న పిల్లలను ప్రీప్రైమరీ తరగతుల్లో, బడి ఈడు పిల్లలందరినీ పాఠశాలల్లో చేర్పించేలా ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ప్రతి గ్రామంలో విద్యార్థుల నమోదు పెరిగేలా ఉపాధ్యాయులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అలాగే భవిత కేంద్రాల్లో దివ్యాంగ విద్యార్థుల నమోదు పెంచేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్‌రెడ్డి, టీజీఈడబ్ల్యూఐడీసీ డీఈఈఎం శివకుమార్, సెక్టోరియల్ అధికారులు పెసరు లింగారెడ్డి, షేక్ జానీ ఆఫ్షన్, శ్రీహరి అయ్యంగార్, సీహెచ్ రాధ, ఏఎస్‌సీవో నరహరి, మండల విద్యాధికారులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

# కష్టకాలం లో పార్టీకి అండగా ఉన్న వారిని గుర్తిస్తుంది

**బీబీనగర్, జూన్ 17 ప్రభాతవార్త**

పార్టీ కష్ట కాలంలో ఉన్న సమయంలో పార్టీ జెండాను మోసిన ప్రతి నాయకునికి, కార్యకర్తకు పార్టీ గుర్తింపునిస్తుందని, పార్టీని నమ్ముకున్న ప్రతి ఒక్కరికి పార్టీ న్యాయం చేస్తుందని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. ఇటీవల వ్యక్తిగత కారణాలు చూపిస్తూ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన బీబీనగర్ మాజీ ఎంపిటిసి గోలి నరేందర్ రెడ్డిని బుధవారం భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి తన ఆలోచన ఘనంతో నరేందర్ రెడ్డి ఇంటి కి వెళ్లి మాట్లాడారు. బుజ్జగింపుల అనంతరం గోలి నరేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో కొనసాగేందుకు సుముఖం తెలిపారు. రానున్న కాలంలో గోలి నరేందర్ రెడ్డి కి తగిన ప్రాధాన్యత కల్పిస్తూ నామినేటెడ్ పదవి ఇవ్వడానికి ఎమ్మెల్యే ముందుకు వచ్చినట్లు సమాచారం. దీంతో గోలి నరేందర్ రెడ్డి ఒప్పుకొని కాంగ్రెస్ పార్టీలో కొనసాగేందుకు సుముఖం తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాబోయే రోజుల్లో నరేందర్ రెడ్డి కి మంచి భవిష్యత్తు ఉంటుందని దానికి నాది పూర్తి భరోసా



అని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి హామీ ఇచ్చారు. దీంతో పార్టీ నాయకులు సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గోలి పింగల్ రెడ్డి, పంజాల రామాంజనేయులు గౌడ్, పొట్టోళ్ల శ్యామ్ గౌడ్, సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి, వార్డు సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

## నూతన పట్టు వస్త్రాల అలంకరణకు హాజరైన మాజీ ఎమ్మెల్యే

**మోత్కూర్ జూన్ 17 ప్రభాతవార్త**

మోత్కూర్ మున్సిపాలిటీ కేంద్రంలోని వైజే ఫంక్షన్ హాల్లో బి ఆర్ఎస్ నాయకులు బుర్ర ప్రకాష్ గౌడ్ పిల్లలను నూతన పట్టు వస్త్రాల అలంకరణ మహోత్సవానికి తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ బుధవారం హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు నేఊరి ధర్మేందర్ రెడ్డి, మదర్ డైరీ డైరెక్టర్ రచ్చ లక్ష్మి నర్సింహారెడ్డి, బి ఆర్ఎస్ నాయకులు చిప్పలపల్లి మహేందర్ నాథ్, కమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కొండా సోమలు, బయని పిచ్చయ్య, దాసరి



తిరుమలేశు, జంగ శ్రీను, డబ్బేటి శైలజ గౌడ్, కూరేళ్ల పరమేష్, క్రాంతి కుమార్ రెడ్డి, మో రిగాల శీను, పాల్గొన్నారు.

# భువనగిరి వార్త

## తన పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించిన ఉప సర్పంచ్

**బీబీనగర్, జూన్ 17 ప్రభాతవార్త**



మండలంలోని మక్త అనంతారం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో అదే గ్రామానికి చెందిన ఉపసర్పంచ్ గ్యార మనీషా వెంకటేష్ తన ఇద్దరు పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించారు. తన ఇద్దరు అమ్మాయిలు చోధన శ్రీ 4వ తరగతి బహుల్య శ్రీ రెండవ తరగతి లో చేర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని వసతులు కల్పించడంతో పాటు మెరుగైన విద్యను అందించడం పట్ల ఆకర్షితులై ప్రభుత్వ పాఠశాలలో చేర్పించినట్లు తెలిపారు. చాలా అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. బడిబాటలో పాల్గొన్న ఉపాధ్యాయులను ఈ సందర్భంగా అభినందించారు.

## చరిత్రను తప్పుదోవ పట్టించడం దారుణం

**మోత్కూర్ జూన్ 17 ప్రభాతవార్త**

ప్రాంతీయ అసమానతలను పెంపొందించే విధంగా చరిత్రను తప్పుదోవ పండించడం దారుణమని ప్రజా భారతి అధ్యక్ష కార్యదర్శులు బోళ్ల హనుమంతు బయ్యని వెంకటేశ్వర్లు ఆక్షేపించారు. బుధవారం వారు విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల తెలంగాణ ప్రభుత్వం ప్రచురించిన ఇంటర్మీడియట్ మొదటి సంవత్సర పాఠ్యపుస్తకంలో యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన ప్రసిద్ధ సాహితీవేత్త కూరెళ్ల విఠలాచార్య జన్మస్థలాన్ని నల్లగొండ జిల్లాగా పేర్కొనడం శోచనీయమని అన్నారు. వాస్తవానికి కూరెళ్ళ విఠలాచార్య జన్మస్థలం రామన్నపేట మండలం వెల్లంకి. ప్రస్తుతం ఇది యాదాద్రి జిల్లాలో ఉన్నది. ప్రచురణకర్తలు ఇప్పటికైనా మార్పు చేయాలని కోరారు.

## అడ్మిషన్లు ఉధృతం

**మోత్కూర్ జూన్ 17 ప్రభాతవార్త**



పాఠశాలలు ప్రారంభంలోనే అమావాస్య మంగళవారం అంటూ ప్రజల్లో ఉన్న మూఢనమ్మకాలకు గత రెండు రోజులు అడ్మిషన్ అందుకోలేదని బుధవారం నుండి అడ్మిషన్లు పెరిగాయని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అరవింద్ రాయుడు తెలిపారు. బుధవారం ఒక్కరోజే సుమారు 30 మంది విద్యార్థులు మోత్కూరు ప్రాథమిక పాఠశాల మరియు వివిధ ప్రైవేటు పాఠశాలల నుండి స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అడ్మిషన్లు పొందారని అని తెలిపారు. ప్రధానోపాధ్యాయులు అరవింద రాయుడు మాట్లాడుతూ శాస్త్రీయ విజ్ఞానం అభివృద్ధి చెందిన ఈ రోజుల్లో కూడా ఇంకా ప్రజల్లో మూఢనమ్మకాలు బలంగా ఉండడం బాధాకరమని అన్నారు. తల్లిదండ్రులు వారి మూఢనమ్మకాలకు పిల్లలను బలి చేయొద్దని కోరారు. కార్యక్రమంలో అంగడి బజార్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు పి. రాములు జి. మల్లేశం ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సేంద్రియ సాగును ప్రోత్సహించండి

ఎమ్మెల్యే బిఎల్ఆర్.

**మిర్యాలగూడ,జూన్ 17. ప్రభాతవార్త:.**

భూసార పరిరక్షణతో పాటు నేల ఆరోగ్యాన్ని కాపాడుతు భూసార పరీక్షలకు అనుగుణంగా కాంప్లెక్స్ ఎరువుల వినియోగాన్ని తగ్గించుకునేందుకు పచ్చి రొట్టె ఎరువుల ను వినియోగించుకొని సేంద్రియ సాగును ప్రోత్సహించాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ ఆర్ )అన్నారు. బుధవారం స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ( పాక్స్)లో రైతులకు ప్రభుత్వం రాయితీపై అందించే జీలుగు, జను ము, ఎరువుల బస్తాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక వ్యవసాయ సహాయ సంచాలకులు కున్ రెడ్డి జగదీశ్వర్ రెడ్డితో కలిసి మాట్లాడుతూ రైతుల సంక్షేమము, అభివృద్ధితోపాటు వ్యవసాయ రంగ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని అందులో భాగంగానే 50 రాయితీపై పచ్చి రొట్టె ఎరువుల విత్తనాలను రైతులకు అందించడంతోపాటు పంట మార్పిడి పై రైతులు అవగాహన పెంచుకోవాలన్నారు. వ్యవసాయ అధికారులు శాస్త్రవేత్తలు అందించే సలహాలు సూచనలతో పాటు అందుబాటులో ఉన్న శాస్త్ర సాంకేతిక ఆధునిక యంత్ర పరికరాలతో సాగు పెట్టుబడులు తగ్గించి అధిక ఫల సా యం పొందాలన్నారు. రైతులకు అవసరమైన నాణ్యమైన విత్తనాలతో పాటు ఎరువులను, సాగునీటి సౌకర్యం ఇతర వ్యవసాయ అవసరాలను అందిం



దుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. వ్యవసాయ అధికారులు రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సాగు చేసిన పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించి తగు సూచనలు, సలహాలు అందించాలన్నారు. సమగ్ర నీటి యాజమాన్య పద్ధతులు పాటించి కూలీల కొరత తో పాటు సమయం, డబ్బు ఆదా చేసే ఎద చల్లే పద్ధతి ద్వారా విత్తనాన్ని విత్తుకోవాలన్నారు. వ్యవసాయ అధికారులు శాస్త్రవేత్తలు సూచించిన వరి వంగడాలని ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో సాగు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాక్స్ ఛైర్మన్, డిసిసిబి డైరెక్టర్ బంటు శ్రీనివాస్, ఆత్మ ప్రాజెక్టు ఛైర్మన్ బ్రహ్మానంద రెడ్డి, నాయకులు గాయం ఉపేందర్ రెడ్డి,ముది రెడ్డి నర్సిరెడ్డి, పొదిలి శ్రీనివాస్, బసవయ్య గౌడ్, వ్యవసాయ అధికారి ఎం ఋశేం ద్రమణి, సీఈవో సతీష్ కుమార్, ఎరువుల డీలర్ల సంఘం అధ్యక్షులు తెడ్ల జవహర్ బాబు, ఏఈవోలు రమేష్, నాగయ్య, గోపి, పార్వతి, ఆ ఫ్రిన్ తదితరున్నారు .

## జీవనోపాధిని పెంచడమే లక్ష్యం

ఏపీఓ శ్రీనివాస్ రెడ్డి

**మాడుగులపల్లి, జూన్ 17 ప్రభాతవార్త**

మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద, గ్రామీణ ప్రాంతాలలోని, కుటుంబాలకు, ఆర్థిక సంవత్సరం లో,కనీసం 125 రోజుల పాటునైపుణ్యం లేని శారిరక శ్రమతో కూడిన ఉపాధిని కల్పించే చట్ట భద్దమైన పథకం అమలులో, మండలంలోని కల్వల పాలెం గ్రామం ముందంజ లో ఉందని ఏపీఓ నంద్యాల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గ్రామంలో ఉపాధి కూలీలందరు,కలసి,మెలసి వనబోజనాలు



నిర్వహించు కోవడం,వారి ఐక్యతకు నిదర్శనమని,ఏపీఓ,ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ చిట్యాల సుకన్య ప్రశంశించారు. అనంతరం ఏపీఓ కు,ఫీల్డ్ అసిస్టెంట్ లకు,గ్రామస్థులుశాలువాలతో సన్మానించినట్లు తెలిపారు

## అంగన్వాడీ కేంద్రాల్లో ప్రీ ప్రైమరి విద్య సద్వినియోగం చేసుకోవాలి

**మిర్యాలగూడ, జూన్ 17 ప్రభాతవార్త**



మూడేండ్లు నిండిన చిన్నారులకు అంగన్వాడీ కేంద్రాల్లో అందిస్తున్న ప్రీ ప్రైమరి విద్యను సద్వినియోగం చేసుకోవాలని 34, 35 వార్డుల కౌన్సిలర్లు దైద స్వప్న, దైద సోమ్ సుందర్ లు అన్నారు. అమ్మ మాట అంగన్వాడి బా టకార్యక్రమంలో భాగంగా బుధవారం గాంధీనగర్ సెక్టార్ అంగన్వాడీ కేంద్రాలలో కొత్తగా చేరిన విద్యార్థుల చేత సూపర్ వైజర్ నజీమా బేగం అక్షరాబ్యాసం చేయించి మాట్లాడారు. అంగన్వాడీ కేంద్రంలో నమోదు చేయబడిన పిల్లలకు పాఠ్యపుస్తకాలను అనుసరిస్తూ ఆంగ్లంలో బోధనలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. పిల్లల శారీరక మానసిక ఎదుగుదలకు సంపూర్ణ భోజనం స్నాక్స్ అందిస్తామన్నారు. గర్భిణీలు బాలింతలు చిన్నారులు అంగన్వాడీ కేంద్రాలలో అందే అన్ని సేవలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు సైదమ్మ, భారతి, ఉమా రేవతి వాణి, ధనలక్ష్మి ఆయాలు కవిత, ఎల్లమ్మ ,రాధ, రమణ ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## మతి స్థిమితం లేని మహిళను కుటుంబ సభ్యులకు అప్పగింత

**మాడుగులపల్లి, జూన్ 17 ప్రభాతవార్త**



మండలంలోని, కేశవా పురం గ్రామానికి చెందిన దారోజు లక్ష్మి, గత ఐదు రోజులుగా మతి స్థిమితం సరిగా లేకపోవడం తో తప్పి పోయినట్లు గుర్తించి, పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేసినట్లు తెలిపారు. వాట్సాప్ గ్రూపులలో వచ్చిన సమాచారం మేరకు కేశవా పురం సర్పంచ్ బూర రమేష్ ద్వారా,మహిళను పాముల పాడు గ్రామంలో ఉన్నట్లు గుర్తించి, మహిళ కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చి వారికి అప్పగించినట్లు పాములపాడు సర్పంచ్ కునుకుంట్ల అంజయ్య తెలిపారు.

## మిర్యాలగూడలో నేటి నుంచి రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ పోటీలు

హాజరుకానున్న 30 జిల్లాల క్రీడాకారులు

**మిర్యాలగూడ, జూన్ 17 ప్రభాతవార్త**

బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ ఆదేశాల మేరకు జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 18 నుంచి 21 వరకు నల్లగొండ జిల్లా మిర్యాలగూడలో పురుషుల, మహిళల సింగిల్స్, డబుల్, మిక్స్ డబుల్ రాష్ట్ర స్థాయి బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు డాక్టర్ అంజయ్య, అధ్యక్షులు డాక్టర్ ప్రశాంత్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ నవీన్ కుమార్, జిల్లా కోచ్ మారబోయిన రామకృష్ణలు తెలిపారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పట్టణంలోని క్లియో స్పోర్ట్స్ ఎరీనా ఇండోర్ స్టేడియంలో రాష్ట్ర స్థాయి బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పోటీలలో రాష్ట్రంలోని సుమారు 30 జిల్లాల నుంచి క్రీడాకారులు పాల్గొంటారన్నారు. పోటీల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, పోటీలను పరిశీలించేందుకు నేషనల్ చీఫ్ కోచ్ పుల్లెల గోపీచంద్ సైతం హాజరుకానున్నట్లు తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య

ప్రధానోపాధ్యాయులు కరుణాకర్ రెడ్డి

**మిర్యాలగూడ, జూన్ 17 ప్రభాతవార్త**

ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్య లభిస్తుందని ప్రధానోపాధ్యాయులు అలుగుబెల్లి కరుణాకర్ రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బకలవాడలో విద్యార్థిని విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉచిత పాఠ్యపుస్తకాలు, మధ్యాహ్న భోజనం,ఉచిత యూనిఫామ్ స్కాలర్ షిప్ లు మధ్యతరగతి వర్గాల కుటుంబాలు ప్రభుత్వ పాఠశాల తమ పిల్లలను చేర్చేందుకు ఆసక్తి చూపాలన్నారు. ఈ ఏడాది 10వ తరగతి ఫలితాలలో 30 మంది విద్యార్థిని విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించారన్నారు. ఈ విద్యా సంవత్సరంలో కూడా నూతనంగా అడ్మిషన్ల సంఖ్య గణనీయంగా పెరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మాధవి , కర్నాటి శీను, అజ్మతు నీలియ నల్లమేకల వెంకయ్య ముదిరాజ్, పిడి సైదులు,శీలం చంద్రయ్య,రహీం, సైదా నాయక్, శేఖర్ రెడ్డి, ఖమ్మంపాటి శ్రీను,నాగరాజు, శ్రీనివాస్ రెడ్డి, జయరాజు తదితరులు పాల్గొన్నారు.




## అడ్మిషన్ల పెంపునకు చొరవ చూపాలి

డిఈఓ సుశీందర్ రావు

**మాడుగులపల్లి, జూన్ 17 ప్రభాత వార్త**



మాడుగులపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,కేజీబీవీ లను సందర్శించి, పాఠశాలలోని,విద్యార్థుల సంఖ్య నమోదు,అడ్మిషన్ల సంఖ్య, ఎన్రోల్మెంట్, పాఠ్య పుస్తకాల పంపిణి, అంశాలపై, ఎంఈఓ వెంకటమ్మ ను వివరాలడిగి,తెలుసుకున్నారుఅనంతరం కస్తూర్బా గాంధీ భాలికల విద్యాలయం లో, విద్యార్థులకు అందుతున్న మోలిక సౌకర్యాలను, వంటగది, కిచెన్,పరిసరాలను పరిశీలించారు.విద్యార్థులకు అందచేసే భోజనం, అల్పాహారం విషయం లో నాణ్యత పాటించాలని సూచించారు.వారి వెంట ఎస్ ఓ సునీత,కేజీబీవీ సిబ్బంది ,తదితరులున్నారు

## వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి

**వేములపల్లి, జూన్ 17: ప్రభాత వార్త**



రాష్ట్రంలో వ్యవసాయ కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వ్యవసాయ కూలీలకు రోజువారీ కనీస వేతనాన్ని రూ.800గా నిర్ణయించి అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.భూమిలేని వ్యవసాయ కార్మిక కుటుంబాలకు ప్రభుత్వం సంవత్సరానికి రూ.12 వేల నగదు ఆర్థిక సహాయం అందించాలని వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి రెముడాల బిక్షం

## ఘనంగా ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి జన్మదిన వేడుకలు

**మోతె, జూన్ 17 ప్రభాత వార్త.**




. కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతి రెడ్డి జన్మదిన వేడుకలను మండలంలోని నర్సింహాపురం ఎంపీపీఎస్ పాఠశాల తో పాటు పలు గ్రామలలో బుధవారం ఘనంగా నిర్వహించారు. మోతె మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కీసర సంతోష్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విద్యార్థులకు నోట్బుక్స్, స్వీట్లు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి చేస్తున్న సేవలను ఈ సందర్భంగా నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పులి ఈదయ్య గౌడ్ , గ్రామ శాఖ అధ్యక్షులు మామిడి వెంకటేశ్వర్లు,తుమ్మేటి అశోక్ రెడ్డి, ఉపసర్పంచ్ బొల్లం యలమంచి యాదవ్, కార్యదర్శి బక్కయ్య, పాఠశాల బృందం, గ్రామ నాయకులు పొట్టా నాయక్, జి. వెంకన్న, రాంరెడ్డి, బొల్లం లింగయ్య, నల్ల ప్రసాద్, దోసపాటి రంగయ్య, నగేష్ తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్రంలో అసమర్థ ప్రభుత్వం పాలన

### టి ఆర్ ఎల్ డి పార్టీ అధ్యక్షుడు కపిలవాయి దిలీప్ కుమార్





**హుజూర్ నగర్ టౌన్, జూన్ 17, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అసమర్ధ పాలన తో ప్రజలు యువత అనేక అవస్థలు పడుతు న్నారని రాష్ట్రీయ లోక్ దళ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ కపిలవాయి దిలీప్ కుమార్ అన్నా రు. బుధవారం హుజూర్ నగర్ లో తెలంగాణ రాష్ట్రీయ లోక్ దళ్ పార్టీ జిల్లా కార్యాలయంను ప్రారంభించి న అనంతరం ఆయన మాట్లాడు తూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఆవిర్భవించిన తర్వాత గత పాల కుల పదేళ్ల కాలంలో తెలంగాణలో ఎంతో దోపిడీ విధ్వంసం జరిగింద న్నారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందని అన్నారు. రాష్ట్రంలోని ముఖ్యమైన అన్నీ ప్రభుత్వ శాఖ ల్లో అవినీతి పేరుకు పోయిందని విమర్శించారు. ఎందరో తెలంగాణ ఉద్యమకారుల బలిదానాల వల్ల వచ్చిన స్వరాష్ట్రమ లో నిజమైన సామాజిక తెలంగాణ కోసం ఉద్భ వించిందే తెలంగాణ రాష్ట్రీయ లోక్ దళ్ పార్టీ అన్నారు. రానున్న ఎన్నికల్లో తమ పార్టీ తెలంగాణ లోని అన్ని ఎంపీ, ఎమ్మెల్యేల స్థానాలతో పాటు అన్ని ఎన్నికల్లో పోటీ చేస్తుంద న్నారు. ఈనెల 27న తెలంగాణ రాష్ట్రంలోని వరంగల్ లో లోక్ దళ్ పార్టీ జాతీయ అధ్యక్షు లు, కేంద్ర నైపుణ్య అభివృద్ధి శాఖ మంత్రి జయంతి సింగ్ ఆధ్వర్యంలో పార్టీ ఆధ్వర్యంలో భారీ ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నా మని, అదే మాదిరిగా పార్టీ ఆధ్వర్యంలో లక్ష్యం కోసం ఒక లక్ష సైన్యం పేరిట ఒక యువజన కార్యక్రమాన్ని ఇక్కడే ప్రారంభించ బోతున్నట్లు తెలిపారు. సూర్యాపేట టి ఆర్ ఎల్ డి పార్టీ ఇంచార్జి గౌర బీరప్ప మాట్లాడుతూ కాంగ్రెస్, బి ఆర్ ఎస్ పార్టీలు అవి నీతి అక్రమాలలో దొందూ దొందే అని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల పెన్షన్ విధానాల్లో మార్పులు తెస్తామని ప్రతి పెన్షన్ దారునికి హామీ ఇచ్చి రేవంత్ సర్కార్ మోసం చేసిందన్నారు. ఎన్నో సంవత్సరా లుగా ఇక్కడ విద్యార్థులకు ఫీజు రీయాంబర్స్ మెంట్, స్కాలర్షిప్ లు ఇవ్వకుండా పేద విద్యార్థులను చదువుకు దూరం చేస్తున్నారన్నా రు. అర్హులకు ఇళ్ల స్థలాలు సంక్షేమ పథకాలు అందడం లేదని రేషన్ కార్డ్ ఉన్న వాళ్లకు గృహ జ్యోతి పథకం అందటం లేదన్నారు. మంత్రి ఉత్తమ్ అనుచరుల భూకబ్జాలకు హుజూర్ నగర్ నియోజక వర్గంలో అంతులేకుండా పోయిందని విమర్శించారు. టి ఆర్ ఎల్ డి పార్టీ జిల్లా అధ్యక్షులు సోమగాని నరేందర్ గౌడ్ మాట్లాడుతూ కే సీ ఆ ర్ పాలన మొత్తం కుటుంబ పాలనతో ముగిసిందని ఇప్పుడున్న రేవంత్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల్ని మోసం చేస్తుందని అన్నారు అవినీతి రహిత సమాజం కోసం చదువుకున్న యువత ముందుకు వచ్చి రాజకీయాల్లో పాల్గొనాలి అన్నారు. తమిళనాడులో అధి కారం చేపట్టిన విజయ్ టి వి కే పార్టీ మాదిరిగా రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో టి ఆర్ ఎల్ డి పార్టీ వచ్చే ఎన్నికల్లో సంచలనం సృష్టించబోతుందని జోష్యం చెప్పారు. ఈ కార్యక్రమం లో టి ఆర్ ఎల్ డి పార్టీ నాయకులు గిరి కుండే, నరసింహా రావు, విశాల్ వంజరి, రిషబ్ జైన్, తదితర పార్టీ నాయకులు పాల్గొన్నారు

## విద్యతోనే సమాజంలో అసమానతలు తొలగిపోతాయి

### రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని నియమించాలి

### బీసీ హక్కుల సాధన సమితి ధనుంజయ నాయుడు



**నేరేడుచర్ల జూన్ 17 ప్రభాతవార్త** విద్యతొనె సమాజంలో అసమానతలు తొలగి పోతాయని, ప్రభుత్వ హాస్టల్లో గురుకులాలలో చేరి విద్యనభ్య సించాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనంజయ నాయుడు కోరారు, బుధవారం ఆయన నేరేడుచర్ల లో మాట్లాడుతూ పిల్లలు బాగా చదువుకోవడం వల్లనే సమాజంలో ఎంతో గౌరవం దక్కుతుందని గుర్తించాలని అందరూ చదువుకుంటేనే ఆర్థిక అసమానతలు తొలగిపోతాయని ప్రభుత్వ పాఠశాలలు గురుకులాల్లో అన్ని రకాల సౌకర్యాలు ప్రభుత్వం ఉచితంగా కల్పిస్తున్నదని బీసీ ఎస్సీ ఎస్టీలు చదువులో వెనకబడి పోవద్దని ఇందుకు బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా క్షేత్రస్థాయిలో పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడానికి కృషి చేస్తారని ఆయన తెలిపారు ఒక్క రూపాయి ఖర్చు లేకుండా మూడవ తరగతి నుంచి పీ జి వరకు చదువుకొనే అవకాశం ఉందని అన్నారు, రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని నియమించాలని పిల్లలు ఉన్నత విద్యలు చదివితే సమాజంలో సామాజిక ఆర్థిక అసమానతలు తొలగిపోతాయని అందరూ చదువుకొని స్వశక్తితో ఎదిగి స్వయం ఉపాధి కల్పించుకుంటే ప్రభుత్వ ఇచ్చే రాయితీల కోసం బిక్షాల కోసం ఎదురు చూడరని అన్నారు ఆయన వెంట బీసీ హక్కుల సాధన సమితి జిల్లా గౌరవ అధ్యక్షుడు చిలకరాజు శ్రీను జిల్లా సహాయ కార్యదర్శి కొమ్మరాజు వెంకట్ ఏఐవైఎఫ్ పట్టణ అధ్యక్షుడు పరికె భరత్ తదితరులు పాల్గొన్నారు

## కన్నుల పండువగ పునర్వసు నక్షత్ర పూజలు



**నేరేడుచర్ల జూన్ 17 ప్రభాతవార్త** శ్రీరాముడి జన్మ నక్షత్రం సందర్భంగా నేరేడుచర్ల లోనిశ్రీ కోదండ రామాలయంలో బుధవారం కన్నుల పండువగా ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వ హించారు, ఆలయ పూజారి కొలచిన దిలీప్ కుమార్ ఆధ్వర్యంలో వేదమంత్రాలతో సంప్రదాయ సిద్ధంగా అత్యంత భక్తి శ్రద్ధలతోవిశ్వక్సే న పూజ పుణ్యాహవాచనం అనంతరం విశేష పంచామృత అభిషేకాలు నీరాజనం మంత్రపుష్పం పూజా కార్యక్రమాలను నిర్వహించారు, అనంతరం భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తీర్థ ప్రసాదాలను అందజేశారు, ఈ పూజా కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొణతం సత్యనారాయణ రెడ్డి, చింతకుంట్ల పూర్ణచంద్రారెడ్డి, తాటికొండ వెంకటరెడ్డి, భువనగిరి అంజయ్య,జెట్టి వెంకన్న, చింతకుంట్ల శ్రీనివాస్, కొప్పు లక్ష్మీనారాయణ గౌడ్, మర్రు శ్రీనివాసరావు, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ పాఠశాలలో ఖాళీగా ఉన్న అన్నీ పోస్టులు భర్తీ చేయాలి



**హుజూర్ నగర్ టౌన్, జూన్ 17, ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలలో ఖాళీగా ఉన్న టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలని పి డి ఎస్ యు డివిజన్ అధ్యక్ష కార్యద ర్శులు పులి రాఖీ, కామళ్ల ఉదయ్ లు అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరిం చాలని కోరుతూ హుజూర్ నగర్ ఆర్డీవో వి శ్రీనివాసు లు కు పి డి ఎస్ యు ఆధ్వర్యంలో బుధవారం వినతి పత్రం అందించారు. ఈ సందర్భం గా వారు మాట్లా డుతూ డివిజన్ లోని అన్నీ ప్రభు త్వ పాఠశాలలో మౌలిక సదుపా యాలైన మరుగుదొడ్లు,, త్రాగునీటి వసతి, తరగతి గదులను నిర్మించి పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా ఆర్డీవో వి. శ్రీనివాసు లు జిల్లా కలెక్టర్ తో మాట్లాడి సాధ్యమైనంత సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ నాయ కులు దుగ్గి గోపీచంద్ పాల్గొన్నారు.




## దాత సహకారంతో మరుగుదొడ్లకు మరమ్మతు

**హుజూర్ నగర్ రూరల్, జూన్ 17, ప్రభాతవార్త:**



హుజూర్ నగర్ మండలం బూరుగడ్డ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థుల సౌకర్యార్థం దాత నారాయణ రావు దేశ్ముఖ్ సుమారు రూ.45 వేల వ్యయంతో పాఠశాలలోని ఆరు మరుగుదొడ్లను మరమ్మతు చేయించారు .మరుగుదొడ్లు కు కొత్త డోర్లు అమర్చి, పాత కమ్మోడ్ల స్థానంలో కొత్త కమ్మోడ్లను ఏర్పాటు చేసి వినియోగానికి అనుకూలంగా తీర్చిదిద్దారు.విద్యార్థుల ఆరోగ్యం, పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇస్తూ చేపట్టిన ఈ సేవా కార్యక్రమాన్ని గ్రామస్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అభినందించారు. ఈ సందర్భంగా దాతను పాఠశాల హెడ్ మాస్టర్, సిబ్బంది ఘనంగా సన్మానించారు. బూరుగడ్డ గ్రామంలో ప్రభుత్వ విద్యా సంస్థల అభివృద్ధికి నారాయణ రావు దేశ్ముఖ్ మరిన్ని సేవలు అందించాలని గ్రామస్తులు కోరారు.

## కల్లూరులో మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యం



**నేరేడుచర్ల జూన్ 17 ప్రభాతవార్త** కల్లూరు గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యం అని సర్పంచ్ చలసాని మంజుల శ్రీనివాసరావు అన్నారు, బుధవారం నేరేడుచర్ల మండలం కల్లూరు గ్రామంలో 12 లక్షల రూపాయలతో నిర్మించనున్న అంగన్వాడి భవనానికి, 10 లక్షల తొ నిర్మించనున్న మహిళా సంఘం భవనానికి శంకుస్థాపన చేసి ప్రాథమిక పాఠశాలలో పాఠ్యపుస్తకాలను, అంగన్వాడీ కేంద్రంలో ప్రీ ప్రైమరీ విద్యార్థులకు దుస్తులను పంపిణీ చేసిన సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర భారీ నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో గ్రామంలో వర్గాల వారికి కావలసిన వనరులను ఏర్పాటు చేయడానికి కృషి చేస్తానని పేర్కొన్నారు, ప్రభుత్వం సంక్షేమ పథకాలను అర్హులైన వారి అందరికీ అందేలా పాటుపడతానని అన్నారు, గ్రామంలో తాగునీరు విద్యుత్ పారిశుద్ధ్యమో రహదారుల సౌకర్యాలతో పాటు అవసరమైన భవనాల నిర్మాణానికి కృషి చేస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి సోమ సుందర్ రెడ్డి, ఏపిఎం శ్రీనివాస్ , ఏపీవో శేఖర్, గ్రామ కార్యదర్శి ఇంజమూరి సైదులు, వార్డు మెంబర్లు, రాజకీయ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## అధిక జ్యేష్టమాసం ముగిసింది

### వివాహ శుభమూహుర్తములు సిద్ధం

**మేళ్ళచెరువు జూన్ 17 ప్రభాతవార్త:** స్థానిక శ్రీఇష్టకామేశ్వరీ సమేత శ్రీస్వయంభూ శంభులింగేశ్వరస్వామివారి ఆలయములో బుధవారం వేధ పండితులు, ప్రధానార్చకులు కొంకపాక శివవిష్ణువర్ధణశర్మ మాట్లాడుతూ అధిక జ్యేష్ట మాసం ముగిసిందని వివాహ శుభముహూర్తములు జూన్ 18 నుంచి జూలై 11వరకు ఉన్నాయని ఆషాడ మాసం, గురుమూఢం ప్రారంభమై ఆగష్టు 15 వరకు వివాహముహూర్తములు లేవని అన్నారు. జూన్ 17- 1920212224252627 28, 16791011 2 ఉన్నాయని వివరించారు. ఈకార్యక్రమములో పలువురు వేధ పండితులు పాల్గొన్నారు.

# పది రోజుల్లో నాలుగు విడతల్లో ఇందిరమ్మ ఇండ్ల సర్వే

రాజాపేట ఏఈ వివేకానంద్ పనితీరుపై పిడి సంతృప్తి....

నమిలలో గుడిసెలను పరిశీలించిన అలివేలు.....





**రాజాపేట జూన్ 17 ప్రభాతవార్త** ఆలేరు నియోజకవర్గానికి రెండవ విడతలో 2 వేల ఇందిరమ్మ ఇండ్లు మంజూరి అయ్యాయని, పది రోజుల్లో నాలుగు విడతల్లో సర్వే లబ్ధిదారుల కోసం జరగనుందని యాదాద్రి భువనగిరి జిల్లా గృహ నిర్మాణ శాఖ పిడి లక్కా అలివేలు అన్నారు బుధవారం రాజాపేట మండల పరిషత్ కార్యాలయంలో గెజిటెడ్ ఉద్యోగులు, పంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసిన హోసింగ్ పి డి లక్కా అలివేలు మాట్లాడారు. మండలంలో మొదటి విడత ఇందిరమ్మండ్ల మంజూరి నిర్మాణం వివరాలను హౌసింగ్ ఏఈ వివేకానంద్ గౌడ్ అడిగి తెలుసుకుని ప్రత్యేకంగా అభినందించి సంతోషం వ్యక్తం చేశారు. రెండవ విడతలో కొన్ని నియమాలను సడలించి నిబంధనలు ఏర్పాటు చేసినట్లు వివరించారు. రూఫ్ రీప్లేస్మెంట్ చేసుకునే విధంగా అవకాశం కల్పించినట్లు తెలిపారు . మొదటగా గుడిసెలలో నివాసమున్న వారికి ప్రాధాన్యత ఉంటుందని చెప్పారు.దృఢమైన గోడలు ఉండి వాటిపై రేకులు లేదా పెంకుతో పైకప్పు ఉంటే స్లాబ్ వేసుకునేందుకు 2 లక్షల రూపాయలు మంజూరు చేయనున్నట్లు, 200 నుండి 600 ఎస్ఎఫ్టి వరకు అవకాశం ఉంటుందని చెప్పారు . బేస్ మెంట్ నిర్మాణం ఉన్నవారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయనున్నట్లు వారికి మూడు లక్షల రూపాయలు చెల్లించబడుతుందని 200 నుండి 600 ఎస్ఎఫ్టి వరకు స్థలంలో నిర్మాణం ఉండాలని వివరించారు.గుడిసెల పరిశీలన : రాజాపేట మండలం నమిల గ్రామంలో బుధవారం ఇందిరమ్మ ఇళ్ల కోసం గుడిసెలను హౌజింగ్ పీడీ లక్క ఆలువేలు పరిశీలించారు. ఈ కార్య క్రమంలో సర్పంచ్ పులి రాజు ఉప సర్పంచ్ మార్క శివకుమార్ మాయకోటి రాజు, బొమ్మగాని శ్రీను, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సీలేవేరు బాలరాజు గౌడ్, హౌసింగ్ ఏఈ వేముల వివేకానంద్ గౌడ్ , పంచాయితీ కార్యదర్శి జమీల్ పాల్గొన్నారు. నమిల మధిర గ్రామమైన పిట్టలగూడెంలో మొత్తం 50 గుడిసెలు ఉండగా నమిల గ్రామంలో ఎనిమిది గుడిసెల నివాసితులను పిడి పరిశీలించారు.పి డి అలివేలు ఈ సందర్భంగా లబ్ధిదారులతో మాట్లాడిన హౌసింగ్ పీడీ, ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ప్రతి అర్హులైన నిరుపేద కుటుంబానికి సొంత ఇంటి కలను సాకారం చేయడమే లక్ష్యమని తెలిపారు. ఇళ్ల నిర్మాణ పనులు వేగ వంతంగా పూర్తి చేసి లబ్ధిదారులు త్వరగా గృహ ప్రవేశం చేసేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. గ్రామంలో చేపడుతున్న పనులపై స్థానిక ప్రజల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్న ఆమె, నిర్మాణాల్లో ఎలాంటి సమస్యలు ఉన్నా వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. నిర్మాణ సామగ్రి నాణ్యత విషయంలో రాజీ పడకుండా అన్ని పనులు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

## యాదగిరి గుట్ట వార్త



## విద్యతోనే జీవితాల్లో మార్పు

ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థుల భవిష్యత్తు ఉంటుంది

యాదాద్రి భువనగిరి జిల్లా డీఈవో బొల్లారం బిక్షపతి



**మోటకొండూర్, జూన్ 17, ప్రభాతవార్త:** విద్యతోనే జీవితాల్లో మార్పు ,ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులకు భవిష్యత్తు ఉంటుందని,పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపాలని యాదాద్రి భువనగిరి జిల్లా డీఈవో బొల్లారం బిక్షపతి అన్నారు ఆయన బుధవారం మండలంలోని తేర్యాల ప్రాథమి కోన్నత పాఠశాలలో విద్యార్థులు లేక గత సంవత్సరం మూసి వేయగా ఈ విద్యోసంవత్సరంలో ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోనే నిష్ణాతులైన ఉపాధ్యా యులు ఉంటారని, గ్రామంలోని విద్యార్థు లందరూ మన ప్రభుత్వ పాఠశాలలోనే చదువు కోవాలని, మంచి భవిష్యత్తును నిర్మించు కోవాలని అన్నారు.సర్పంచ్ మంత్రి లత స్వామి మాట్లాడుతూ గ్రామంలో విద్యార్థులందరూ మన పాఠశాలకు వస్తారని మరో ఇద్దరు ఉపాధ్యాయులను కేటాయించాల్సిందిగా కోరారు.పాఠశాలకు అవసరమైన అన్ని వసతులు కల్పిస్తామని డిఈఓ తెలిపారు. మండలంలోని ప్రాథమిక పాఠశాల వర్టూరు,అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్ చందేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మోటకొండూర్ లను సందర్శించారు. ఈ కార్య క్రమంలో మండల విద్యాధికారి కేతిరెడ్డి రఘురాంరెడ్డి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మోర బాలగంగాధర్ రెడ్డి, ఉపసర్పంచ్ బాజ మోహన్ , గ్రామ పాలకవర్గం, పాఠశాల ఉపాధ్యాయిని మణెమ్మ, సిఆర్పి సత్తిరెడ్డి , నరేందర్ గ్రామస్థులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులు.. అభివృద్ధి శూన్యం

**: కల్లూరి రామచంద్రరెడ్డి**



**ఆలేరు, జూన్ 17 (ప్రభాతవార్త):** ఆలేరు నియోజకవర్గంలో రాజ్యాంగ పాలన నడుస్తుందా లేక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పాలన నడుస్తుందా అని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కల్లూరి రామచంద్రరెడ్డి ప్రశ్నించారు. బుధవారం ఆలేరు పట్టణంలోని రహదారి బంగ్లా లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ నియోజకవర్గంలో చెప్పుకోదగ్గ అభివృద్ధి పనులు జరగలేదని విమర్శించారు. ప్రజా పాలన పేరుతో ప్రజలను మభ్యపెడుతూ, ఫేస్‌బుక్, ట్విట్టర్, రీల్స్ ప్రచారానికే పరిమిత మవుతున్నారని ఆరోపించారు. రాష్ట్రంలోని రైతులు, ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వ పాలనతో విసిగిపోయారని పేర్కొన్నారు. అభివృద్ధి కంటే అక్రమ అరెస్టులు, రాజకీయ కక్షసాధింపులకే ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోం దని విమర్శించారు. తెలంగాణ ప్రజలు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయ కత్వాన్ని మళ్లీ కోరుకుంటున్నారని, బిఆర్ఎస్ ప్రభుత్వం తిరిగి రావాలని ఎదురు చూస్తున్నారని తెలిపారు. రేపు యాదగిరిగుట్ట మండలం వంగపల్లి గ్రామంలో లక్ష్మీ నరసింహ గార్డెన్ జరిగే సార్ పై బూత్ ఏజెంట్ల అవగాహన కార్యక్రమం కు బిఆర్ఎస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేష్, మండల అధ్యక్షులు గంగుల శ్రీనివాస్ యాదవ్, పిఎసిఎస్ చైర్మన్ మొగలగాని మల్లేశం, శిల్పనాపురం గ్రామ సర్పంచ్ మూలగాని నరసయ్య, ఆడెపు బాలస్వామి, కౌన్సిలర్ యాట శివ, ఎండి ఫయాజ్, అంగిడి బిక్షపతి తదితరులు పాల్గొనారు.

## విద్యార్థులకు ఉచిత పాఠ్య, నోట్ పుస్తకాలు పంపిణీ

**తుర్కపల్లి, జూన్ 17 ప్రభాతవార్త**

తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఉచిత పాఠ్య, నోటు పుస్తకాలను గ్రామ సర్పంచ్ బానోతు బులి వీరన్న అందజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను అందుకొని చక్కటి విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని అన్నారు .ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ప్రేమలత, కార్యదర్శి నాగరాజు, వార్డు సభ్యులు, గ్రామస్తులు సాయి, కారోబార్ శ్రీశైలం, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు



**జెడ్పిహెచ్ఎస్ తుర్కపల్లిలో...**తుర్కపల్లి మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం విద్యార్థులకు పాఠ్య పుస్తకాలను సర్పంచ్ సోమల వెంకటేశం, ప్రధానోపాధ్యాయుడు రాంపల్లి శ్రీనివాస్ లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను వినియోగించుకొని మంచి ఫలితాలు సాధించాలని అన్నారు .ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పెద్ది బిక్షమయ్య, పలుగుల సతీష్ కుమార్ దూదిపాల జ్యోతి ,మూసుకుల సుజాత, చింతలపూడి విశ్వేశ్వరరావు, బీరెల్లి హరిత, బండి మధుకర్ ,రాజమైన అంబాజీ, ఆదరాసు పల్లి వెంకటలక్ష్మి, భూక్య గోవిందు, విద్యార్థులు పాల్గొన్నారు

## సింగారంలో సామూహిక అక్షరాభ్యాసం

శ్రీకారం చుట్టిన ఎం. ఈ. ఓ. చందా రమేష్..



**రాజాపేట జూన్ 17 ప్రభాతవార్త** రాజాపేట మండలం సింగారం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో బుధవారం సామూహిక అక్షరాభ్యాస కార్య క్రమము నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖ అధికారి చందా రమేష్ సింగారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు రవీంద్రారెడ్డి, విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు గ్రామ సర్పంచ్‌లు పాల్గొని అక్షరాభ్యాస కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఒకటవ తరగతిలో నూతనముగా 20 మంది విద్యార్థులు పాఠశాలలో చేరారు . ఈ కార్యక్రమం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల సింగారం ప్రధాన ఉపాధ్యాయులు ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో నిర్వ హించారు. ఎం. ఈ. ఓ.చందా రమేష్, సింగారం గెజిటెడ్ ప్రధానో పాధ్యాయులు రవీంద్రారెడ్డి, సర్పంచ్ కొండ ప్రమీల, ఎ ఎ పి సి చైర్మన్ కటికెల సంధ్య హెచ్ ఎం సరిత, టీచర్ అనిత, కొండా పండరి, సీఆర్పీ వెంకట్ రెడ్డి, తల్లిదండ్రులు, గ్రామస్థులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల కు పచ్చని తోరణాలు ఏర్పాటు చేశారు పండుగ వాతావరణంలో కార్యక్రమం జరిగింది. మొదటగా శ్రీ సరస్వతి చిత్రపటం వద్ద ప్రత్యేక పూజలు చేశారు

## ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నూతన కమిటీ ఎన్నిక

**ఆలేరు, జూన్ 17 (ప్రభాతవార్త):** ఆలేరు మండలం మంతపురి గ్రామంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నూతన కమిటీ ఎన్నికలు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కందుల నర్సింగరావు ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడిగా కందుల స్వామి, గ్రామ ఎంఎస్పీ అధ్యక్షుడిగా గ్యార బాలచందర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు కందుల స్వామి మాట్లాడుతూ, తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ గ్రామంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ సంస్థలను మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానన్నారు. మాదిగల హక్కుల సాధన, సామాజిక న్యాయం, వర్గీకరణ సాధనే లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు. సంస్థ బలోపేతానికి ప్రతి కార్యకర్తతో కలిసి పనిచేస్తూ గ్రామంలోని యువతను ఉద్యమంలో భాగస్వామ్యం చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎంఎస్పీ అధ్యక్షుడు నల్ల చంద్రస్వామి, ఎమ్మార్పీఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి కందుల శంకర్, మండల నాయకులు కందుల కుమార్, గ్యార భిక్షపతి, గ్యార పరశురాములు తదితరులు పాల్గొన్నారు.



## స్వేరోస్ గ్రామ కమిటీ ఎన్నిక

మోతె, జూన్ 17 ప్రభాత వార్త..

మండల పరిధిలోని తుమ్మలపల్లి గ్రామంలో స్వేరోస్ గ్రామ నూతన కమిటీని స్వేరోస్ నెట్‌వర్క్ సూర్యాపేట జిల్లా కోశాధికారి జిల్లపల్లి శివకృష్ణ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా ఎన్నుకున్నారు. గ్రామ అధ్యక్షుడిగా నవిలే నరేష్, ప్రధాన కార్యదర్శిగా నవిలే నరేష్, ఉపాధ్యక్షులుగా పవన్ కళ్యాణ్, కోశాధికారిగా సైదులు, సోషల్ మీడియా ఇన్‌చార్జిలుగా మధు, విఘ్నేష్, జాయింట్ సెక్రటరీగా రవి, అడ్వైజర్‌గా గణేష్, కమిటీ సభ్యులుగా నరేష్, వీరబాబు, వినయ్, గణేష్, వినయ్ తదితరులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లపల్లి శివకృష్ణ మాట్లాడుతూ, డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ ఆలోచనల నుంచి పుట్టిన స్వేరోస్ నెట్‌వర్క్ "అక్షరం – ఆర్థికం – ఆరోగ్యం" అనే నినాదంతో అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం అహర్నిశలు



కృషి చేస్తోందన్నారు. స్వేరోస్ చీఫ్ కన్వీనర్ బల్గూరి దుర్గయ్య ఆదేశాల మేరకు కోదాడ నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామ గ్రామాన స్వేరోస్ కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.




## ప్రభుత్వ స్కూల్లో వెల్లువెత్తిన అడ్మిషన్లు



తిరుమలగిరి జూన్ 17 ప్రభాతవార్త.

వివిధ ప్రైవేట్ పాఠశాలల నుండి 45మంది విద్యార్థినీ విద్యార్థులు బుధవారం నాడు ఎంపీపీ ఎస్ తిరుమలగిరి లో నూతనంగా నమోదు అయినారు. తల్లిదండ్రులు స్వచ్ఛందంగా పాఠశాలకు విచ్చేసి తమ పిల్లలను పాఠశాలలో చేర్పించడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.అశోక్ రెడ్డి తెలిపారు పాఠశాలపై నమ్మకం పెట్టుకొని తమ పిల్లలని చేర్చిన తల్లిదండ్రులందరికి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు

## ఫాతిమా స్కూల్ లో బుక్స్ సీజ్

డిఈవో తో ఫోన్లో మాట్లాడిన విద్యార్థి సంఘ నాయకులు..మండల విద్యాధికారులు తనిఖీ పాఠశాలలో బుక్ స్టోర్ రూమ్ ని సీజ్ చేసిన అధికారులు

తిరుమలగిరి జూన్ 17 ప్రభాతవార్త.

తిరుమలగిరి పట్టణ కేంద్రంలో ఫాతిమా పాఠశాలలో పెద్ద ఎత్తున పుస్తకాలు అమ్ముతున్నారని సమాచారంతో తెలంగాణ విద్యా పరిషత్ నాయకులు పాఠశాల ను తనిఖీ చేయగా, పుస్తకాలు అమ్ముతున్న విషయాన్ని గమనించి జిల్లా విద్యాశాఖ అధికారులకు ఫోన్ చేయగా వెంటనే స్పందించి స్థానిక విద్యా అధికారులను పంపించి ఫాతిమా స్కూల్ లో బుక్స్ స్టోర్ రూమ్ ని సీజ్ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘం నేతలు మాట్లాడుతూ చట్ట విరుద్ధంగా అధిక ధరలతో బుక్స్ విక్రయిస్తున్న ప్రయివేట్ పాఠశాల పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇక్కడ అధిక ధరలకు పుస్తకాలు విక్రయించడానికి ఎంఈఓ ప్రైవేటు పాఠశాల తో కుమ్మక్కయ్యారని వారు ఆరోపించారు ఇప్పటి ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి అధిక ధరలకు పుస్తకాలు విక్రయిస్తున్న అధిక మొత్తంలో



నిబంధనలకు విరుద్ధంగా ఫీజు వసూలు చేస్తున్న ప్రైవేటు పాఠశాలపై చర్యలు తీసుకోవాలని వారు కోరారు ఇదే కాకుండా ప్రవేట్ స్కూల్ యజమానులు ఐబిటి ఒలంపాడు పేర్లతో అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని కూడా వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కో ఆర్డటర్ హరీష్, రాకేష్, మదన్, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు యూరియా యాప్ ప్రారంభం

.ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకున్న రైతులకే యూరియా. మండల వ్యవసాయ అధికారి బి.కృష్ణ సందీప్.

సూర్యాపేట రూరల్, జూన్ 17( ప్రభాత వార్త ):

రైతులకు యూరియా కొరకు యూరియా యాప్ ప్రారంభించామని, ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకున్న రైతులకే ముందుగా యూరియా ఇవ్వడం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి బి.కృష్ణ సందీప్ తెలిపారు. ఈ సదా అవకాశాన్ని సూర్యాపేట మండల రైతు సోదరులకు తేదీ 1806 2026 ఉదయం 10 గంటల నుంచి యూరియా బుకింగ్ యాప్ ని సూర్యాపేట జిల్లాలో మొదలు పెట్టడం జరుగుతుందని , కనుక రైతు లందరూ ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ ద్వారా యూరియాని బుకింగ్ చేసుకోగలరని అయన తెలిపారు. యూరియా బుక్ చేసుకోవడానికి ఈ క్రింది సూచనలు పాటించగలరు. 1. యూరియా బుక్ చేసుకోవడం కొరకు ముందుగా మీ ఫోన్ నెంబర్ ని పట్టా బుక్కు నెంబర్ కి లింక్ అయిందో లేదో సరి చూసుకోగలరు. 2. ఆ తర్వాత మీ, సాగు విస్తరణని ధృవీకరించగలరు 3. ఆ తర్వాత బుకింగ్ లోకి వెళ్లి యూరియాని విడుతలవారీగా బుకింగ్ చేసుకోగలరు. ఒకవేళ మీకు ఎటువంటి సమస్యలు ఉన్న మీ సంబంధిత వ్యవసాయ విస్తీర్ణ అధికారి గారిని సంప్రదించగలరు యూరియా బుక్ చేసుకున్న రైతులు తప్పకుండా 1. పట్టా బుక్కు జిరాక్స్ 2. ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకొని బుకింగ్ చేసుకున్న షాప్/సొసైటీ కు వెళ్లి యూరియాని తీసుకోగలరు. గమనిక:ప్రతి రైతు కూడా తప్పకుండా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి, అలా చేసుకున్న రైతులకు మాత్రమే యూరియా ఇవ్వడం జరుగుతుందని కావున రైతు సోదరులు సహకరించగలరని అయన ఒక ప్రకటనలో తెలిపారు

## రైతులకు భూసార పరీక్షలపై అవగాహన కార్యక్రమం

తిరుమలగిరి జూన్ 17 ప్రభాతవార్త.



కే.వి.కేగడ్డిపల్లి శాస్త్రవేత్త, మండల వ్యవసాయ శాఖ, మరియు ఆత్మ వారు తిరుమలగిరి మండలంలోని తాటిపాముల గ్రామంలో బుధవారం నాడు ఖేత్ బచావో అభియాన్ నేలలను రక్షించుకుందాం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి కృషి విజ్ఞాన కేంద్రంగడ్డిపల్లి శాస్త్రవేత్త డా. పి. అక్షిత్ సాయి, సైంటిస్ట్ (వ్యవసాయ విస్తరణ), కెవికె గడ్డిపల్లి వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా శాస్త్రవేత్త మాట్లాడుతూ భూసారాన్ని కాపాడటానికి, రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి సహజ వ్యవసాయాన్ని చేయాలని అన్నారు.భూసార పరీక్ష కు మట్టి నమూనా సేకరించే విధానం పై అవగాహన కల్పించారు.అధికంగా రసాయన ఎరువులు వాడటం వల్ల భూసారం తగ్గిపోతోంది.ఈ ప్రచారం ఒక నెల రోజుల పాటు జిల్లాలోనీ అన్ని గ్రామాల్లోనూ ఈ కార్యక్రమం కొనసాగుతుంది అన్నారు.ఈ కార్యక్రమం వ్యవసాయ శాస్త్రవేత్త,డా. పి. అక్షిత్ సాయి, సైంటిస్ట్ వ్యవసాయ విస్తరణ అధికారి మరియు తాటిపాముల గ్రామ సర్పంచ్ బోయపల్లి కృష్ణయ్య మండల వ్యవసాయ అధికారి నాగేశ్వరావు, వ్యవసాయ విస్తరణ అధికారి మహిత, వర్డ్ మెంబర్ దరావత్ రమేష్, మరియు రైతులు పులిమామిడి మల్లేష్, బిసు శ్రీకాంత్ పులిమామిడి యాదగిరి, వేముల రాములు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అభిమానుల సందడిలో మధుకర్ రెడ్డి జన్మదిన వేడుకలు

జాజిరెడ్డిగూడెం, జూన్ 17 (ప్రభాత వార్త):



జాజిరెడ్డిగూడెం మండల కేంద్రానికి చెందిన జిల్లా యువ నాయకుడు గుడిపెల్లి మధుకర్ రెడ్డి జన్మదిన వేడుకలను అర్వపల్లి కూడలిలో అభిమానులు, నాయకులు, కార్యకర్తల సమక్షంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాణాసంచా కాల్చి, డీజే పాటల మధ్య ఉత్సాహభరిత వాతావరణంలో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి వేల్పుల రమేష్ ముదిరాజ్ ప్రత్యేకంగా రూపొందించిన పాటలు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచి అభిమానులను, కార్యకర్తలను ఎంతగానో అలరించాయి. మధుకర్ రెడ్డి ప్రజాసేవలో మరింత ఉన్నత స్థానాలకు చేరుకోవాలని పలువురు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఇందుర్తి వెంకటరెడ్డి, కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి వేల్పుల రమేష్ ముదిరాజ్, యువ నాయకులు జలంధర్, మనోహర్, కోటి, వినయ్‌తో పాటు పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## బీఆర్ఎస్ నాయకుడు చిర్రబోయిన రామచంద్రుకు నివాళి

అడ్డగూడూరు, జూన్ 16 (ప్రభాత వార్త):



మండలంలోని డి.రేపాక గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు చిర్రబోయిన రామచంద్రు ఇటీవల మరణించడంతో తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు గాదరి కిశోర్ కుమార్ బుధవారం మృతుడి నివాసానికి వెళ్లి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రామచంద్రు కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ధైర్యం చెప్పడంతో పాటు తన వంతు సహాయంగా రూ .10వేల ఆర్థిక సాయం అందజేశారు. చిర్రబోయిన రామచంద్రు పార్టీ అభివృద్ధికి చేసిన సేవలను ఈ సందర్భంగా ఆయన గుర్తు చేసుకున్నారు. వారి కుటుంబానికి పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ చిప్పలపల్లి మహేంద్ర నాథ్, మాజీ ఎంపీపీ దర్శనాల అంజయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఈనెల 20న మెగా జాతీయ లోక్ అదాలత్

తుంగతుర్తి . జూన్ 17.ప్రభాతవార్త.

రాజమార్గమని ఎస్సై క్రాంతి కుమార్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 20న జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహించబడుతుందని అన్నారు. ఈ కార్యక్రమాన్ని కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ లోక్ అదాలత్ ద్వారా చిన్న చిన్న కేసులు పరిష్కరించుకోవాలని తెలిపారు. ఆస్తి తగాదాలు ,ప్రామిసరీ నోటు కేసులు ,భూ వివాదాలు, బాగా పంపిణీ కేసులు ,భార్య భర్తల విడాకులు, డ్రంకు అండ్ డ్రైవ్ కేసులు ,మోటార్ ట్రాన్స్పోర్ట్ రోడ్ నిబంధన ఉల్లంఘన కేసులు, చెక్ బౌన్స్ కేసులు ,బ్యాంకు రికవరీ కేసులు, క్రిమినల్ కాంపౌండ్ కేసులు పరిష్కరించుకోవచ్చని తెలిపారు.

## సర్ పై బి ఎల్ ఏ లకు అవగాహన కార్యక్రమం

**తిరుమలగిరి జూన్ 17 ప్రభాతవార్త.**

తిరుమలగిరి మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం నందు ఓటర్ నమోదు సార్ పై బూతు లెవెల్ ఏజెంట్లకు తాసిల్దార్ హరిప్రసాద్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఆదేశాల మేరకు తిరుమలగిరి మండలంలో ఉండబడిన ఓటర్ల సవరణ కార్యక్రమం ఉంటుందని ముందుగా బూత్ లెవెల్ ఏజెంట్లతో ఈ అవగాహన కార్యక్రమం ప్రతి బుధవారం బుధవారం తాసిల్దార్ కార్యాలయంలో నిర్వహిస్తామన్నారు ఈనెల 25 నుండి జూలై 24 వరకు బూతులు అధికారుల చేత ఇంటింటికి సందర్శించి వారికి ఎనిమరేషన్ పారాలు అందజేయడం జరుగుతుందని అన్నారు 24న పోలింగ్ స్టేషన్లో హేతుబద్ధీకరణ ఉంటుందన్నారు జులై 31 నుండి ఆగస్టు 30 వరకు అభ్యంతరాలు ఉంటే తిరుమలగిరి తాసిల్దార్ కార్యాలయం హెల్ప్ లైన్ డెస్క్ లో కంప్లైంట్ చేయొచ్చని ఆయన సూచించారు. అక్టోబర్ 1న ఓటర్ తుది జాబితా ఏర్పడుతుందని ఆయన చెప్పారు ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే బిఎల్ఓ లకు ద్వారా ఇన్ఫర్మేషన్ ఇవ్వొచ్చునని ఆయన సూచించారు వారు స్పందించని యెడల సూపర్వైజర్లకు తెలియపరచవచ్చునని ఆయన చెప్పారు తిరుమలగిరి మండలంలో 40



పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని వీటిని వివిధ పార్టీల బూతు లెవల్ ఏజెంట్లు తో కలిసి బూతులు ఆఫీసర్లు నిర్వహిస్తారని ఆయన సూచించారు ప్రతి కుటుంబానికి ఎనిమిది నిమిషాల పారాలు ఇచ్చి వారం రోజుల తర్వాత వారితోనే సంతకాలు చేయించుకుని వారిని ఓటును ఎలా తొలగించాలి ఎలా ఉంచుకోవాలో అవగాహన కల్పించి ఆ పారాలను తిరిగి తీసుకుంటామని వారన్నారు. ఈనెల 19న శుక్రవారం నాడు బూత్ లెవెల్ అధికారులకు మరియు సూపర్వైజర్లకు , మరియు 20న శనివారం రోజున బూత్ లెవెల్ ఏజెంట్లకు తొండ రైతు వేదిక నందు మీటింగ్ కలదని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్స్ జాన్ మహమ్మద్, కిషన్, అనిత, సుభద్ర మరియు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు ఆయన సూచించారు.




## ఘనంగా ఎమ్మెల్యే జన్మదినోత్సవ వేడుకలు

**నడిగూడెం, జూన్ 17, ప్రభాతవార్త:**

అభివృద్ధి ప్రదాత కోదాడ శాసన సభ్యురాలు నలమాద ఉత్తమ్ పద్మావతి రెడ్డి జన్మదిన వేడుకలను నడిగూడెం మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు, సర్పంచ్ ల ఫోరం మండల కన్వీనర్ బూత్కూరి వెంకటరెడ్డి మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులతో కలిసి కేక్ కట్ చేసారు. అనంతరం మాట్లాడుతూ కోదాడ నియోజకవర్గాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తున్న ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచులు దున్నా శ్రీనివాస్, గోసుల రాజేష్, దాట్ల నాగేశ్వరరావు,వేల్పుల సోమయ్య, అట్టూరి పుష్పవతి నాగేందర్ రెడ్డి, పాటిబండ్ల రుక్మిణి వెంకటేశ్వరరావు, విమలపంగు సరోజినీ రంగయ్య కేశ గాని సరిత లక్ష్మణ్, సిర్రా రమ్య నాగేందర్,కంభంపాటి సరిత చైతన్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లపు శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు ముదిరెడ్డి నలిని వెంకటరెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పందిరి వెంకటరెడ్డి,మొక్క బిక్షపతి,పగడాల ప్రభాకర్ రెడ్డి,శెట్టి సతీష్, పాతకోట్ల నాగేశ్వరరావు,ఎలుగూరి నాగరాజు,నలమాద వీరబాబు,కటికల పుల్లయ్య,గుండు విజయరామారావు,కత్తి విజయ్,నాగవరపు రాము, కాసాని గోపీనాథ్,షేక్ రియాజ్,కుక్కడప్పు భార్గవ్, షేక్ మోలానా, పాతకోట్ల రాము,బాణాల సతీష్ కుమార్, దున్న రాజు,శ్రీరాముల శ్రీనివాస్ లంజపల్లి వీరబాబు,రేపాకుల సందీప్ తదితరులు పాల్గొన్నారు.ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి పుట్టినరోజు వేడుకలను పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ నాయకులు బాణాల నాగరాజు సాయిబాబా ఆలయంలో ఆలయ పూజారి రాజశేఖర్ శర్మతో ప్రత్యేక పూజలు చేయించారు.

## కౌమార బాలికలకు ఆరోగ్యం పై అవగాహన

**కోదాడ, జూన్ 17, ప్రభాతవార్త**

: స్థానిక శాసనసభ్యురాలు నలమాద ఉత్తమ్ పద్మావతి రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం నడిగూడెం మాజీ ఎంపీపీ యాతాకుల జ్యోతి మధుబాబు ఆధ్వర్యంలో కోదాడ ప్రభుత్వ బాలికల పాఠశాలలో విద్యార్థినులకు ఆరోగ్యం, వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రత్యేక అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 200 మంది విద్యార్థినులకు శానిటరీ ప్యాడ్స్, సబ్బులు, నోటు పుస్తకాలు, పెన్నులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సబ్బండ వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ఎమ్మెల్యే ముందుకు సాగుతున్నారన్నారు. ఆడపిల్లలకు విద్య, ఆరోగ్యం రెండు కళ్లలాంటివని, వారు ఆరోగ్యంగా ఉన్నప్పుడే చదువులో రాణించగలరని పేర్కొన్నారు. ఆడపిల్ల చదువు ఆ తరానికే దిక్సూచి లాంటిదని, ఎమ్మెల్యే ఆలోచనలకు అనుగుణంగానే ఈ సేవా కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. ఉత్తమ్ పద్మావతి ఇటువంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకొని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకులు రాయపూడి వెంకటనారాయణ, తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి యాతాకుల మధుబాబు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## కళ్యాణ మండప నిర్మాణానికి విరాళం

**నడిగూడెం, జూన్ 17, ప్రభాతవార్త:**

స్థానిక శ్రీ కోదండ రామస్వామి దేవాలయానికి అనుసంధానంగా నిర్మిస్తున్న కళ్యాణ మండప నిర్మాణానికి దాతలు ముందుకు వచ్చి విరాళం ప్రకటించారు. మండలంలోని వేణుగోపాలపురం గ్రామానికి చెందిన రవిల శ్రీనివాసరావు, భారతమ్మ దంపతులు వారి కుమారులు నరేష్, రమేష్, సురేష్ రూ.10,116 బుధవారం విరాళంగా ప్రకటించారు. పైకాన్ని ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా దాతలను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆలయకమిటీ అధ్యక్షుడు భవిరిశెట్టి వెంకటరత్నం, కొండ వెంకట సత్యనారాయణ , వందనపు సూర్య ప్రకాష్ రావు, చెన్నూరు వెంకటేశ్వర్లు (బాబు) ,వందనపు దయాకర్, దివ్వెల శ్రీనివాసరావు, మహేష్, గజ్జి అప్పారావు వందనపు మోహన్ రావు, బో నగిరి ఉపేందర్ ,చెన్నూరు లోకేశ్వరరావు , వందనపు మోహన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి జన్మదిన వేడుకలు

**అనంతగిరి జూన్ 17 ప్రభాత వార్త:**

కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి జన్మదిన వేడుకలను బుదవారం పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అనంతగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముసుకు శ్రీనివాస్ రెడ్డి కేక్ కట్ చేసి,ఎమ్మెల్యే కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ కోదాడ నియోజకవర్గ ప్రజల అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తూ ప్రజల మన్ననలను పొందుతున్న వ్యక్తి ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బుర్ర పుల్లారెడ్డి,మాజీ ఎంపీపీ చుండూరి వెంకటేశ్వర్లు,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బాబు నాయక్,మండల ఉపాధ్యక్షులు ధరావత్ కృష్ణ నాయక్,జిల్లా కార్యదర్శి కనగాల వీరయ్య,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాగి నరేష్,మండల మహిళా అధ్యక్షురాలు ఖాజాబీ,కిష్టాపురం సర్పంచ్ జ్ఞానేందర్ రెడ్డి,మొగలాయి కోట గ్రామ శాఖ కిరణ్ రెడ్డి,మొగలాయి కోట మాజీ సర్పంచ్ లింగా రాఘవరెడ్డి,గొండ్రియాల గ్రామ శాఖ గొట్టేముక్కుల బాబురావు,వాయిల సింగారం గ్రామ శాఖ కంటూ వేణు,కాంగ్రెస్ నాయకులు కత్రం నాగేందర్ రెడ్డి,మండల యూత్ కాంగ్రెస్ నాయకులు ఆకారపు నరేందర్,యూత్ కాంగ్రెస్ నాయకులు నాగేంద్ర బాబు,మండల ఎస్సీ సెల్ నాయకులు కరిసే రాజు,ఖానాపురం మాజీ సర్పంచ్ గాదే వెంకన్న, బోజియా,గోపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## కట్టంగూరులో ప్రీప్రైమరీ విభాగాల ప్రారంభోత్సవం

**కట్టంగూరు, జూన్ 17, ప్రభాతవార్త,**

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన ప్రాథమిక విద్యను అందించాలనే లక్ష్యంతో ఎంపీపీఎస్ కట్టంగూరులో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రీ ప్రైమరీ విభాగాలను మండల విద్యాధికారి (ఎంఈఓ) అంబటి అంజయ్య, కట్టంగూరు సర్పంచ్ ముక్కాముల శ్యామల శేఖర్‌లు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు ప్రీప్రైమరీ తరగతి గదులను సందర్శించి, చిన్నారులకు అందుబాటులో ఉంచిన విద్యా సదుపాయాలను పరిశీలించారు. చిన్నారులలో విద్యాపట్ల ఆసక్తిని పెంపొందించేలా ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను అభినందించారు. పాఠశాలల అభివృద్ధికి గ్రామస్తులు, తల్లిదండ్రులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్‌పర్సన్ దోరేపల్లి పద్మావతి, వార్డు సభ్యులు పొరకల శ్రీను, ప్రధానోపాధ్యా యులు నరేష్, ఉపాధ్యాయు లు, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు

## ఘనంగా ప్రారంభమైన శ్రీ కంఠమహేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవ వేడుకలు

**మునగాల, జూన్ 17, ప్రభాతవార్త**



:మండల పరిధిలోని నర్సింహులగూడెం గ్రామంలో శ్రీ కంఠమహేశ్వర స్వామి సురమాంబమ దేవి ల కళ్యాణ మహోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా బుధవారం ప్రారంభమయ్యాయి. బుధవారం తెల్లవారుజామున ఆలయం వద్ద మామిడి తోరణం అలంకరణతో మొదలై పూజా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. గౌడ కులస్తుల రుద్రాక్ష మాలాధారణ గ్రామ దిగ్బంధన పొలిమేరలో ఒత్తులు వేశారు. గ్రామ గౌడ సంఘం ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. గురువారం రోజున విగ్రహాల ఊరేగింపు శోభయాత్ర, శుక్రవారం ప్రతి ఇంట జలబిందెల ఊరేగింపు ఆలయం వద్ద గణపతి పూజ అఖండ హోమాలు, పంచామృతాభిషేకాలు నిర్వహించినట్లు తెలిపారు. శనివారం శ్రీ సూరమాంబ సమేత శ్రీ కంఠమహేశ్వర స్వామి వారి యంత్ర స్థాపన విగ్రహాల ప్రతిష్టాపన, స్వామి వారి కళ్యాణం,చివరి రోజు ఆదివారం స్వామివారికి పూజలు ఘటం పూజ కల్పవృక్ష పూజ జరుగుతుందని ఆలయ నిర్వహణ కమిటీ సభ్యులు తెలిపారు

## పోతునూరు టోల్గేట్ వద్ద కారు బైకు ఢీ వ్యక్తి మృతి.

**. పెద్దవూర జూన్ 17 ప్రభాతవా ర్త**

పెద్దవూర మండలం పోతునూరు స్టేజి టోల్గేట్ సమీపంలో బుధవారం సాయంత్రం కారు బైక్ ఢీకొనడంతో ద్విచక్ర వాహనదారుడు అక్కడికక్కడే మృతి చెందాడన్ని.. గోపాల్ రావు తెలిపారు. శ్రీ..తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాద్ నుండి హాలియా వైపు వెళుతున్న గిళీ07 రేది 0305 కారు పెద్దవూర నుండి మల్లేపల్లి వైపు వెళ్తున్న ద్విచక్ర వాహనం తిశి29 తీళి 4224 నెంబర్ గల స్ప్లెండర్ బైక్ ఢీకొట్టడంతో ద్విచక్ర వాహనా దారుడు అక్కడికక్కడే మృతి చెందాడని తెలిపారు. మృతి చెందిన వ్యక్తి వివరాలు ఇంకా తెలియలేదని ఎవరికైనా వివరాలు తెలిసినచో పెద్దవూర పోలీస్ స్టేషన్ 8712670198ఫోన్ నెంబర్ కి సమాచారం అందించాలని తెలిపారు.

## కొండ అంజయ్యగౌడ్ మృతికి పలువురి సంతాపం

**కట్టంగూర్, జూన్ 17 ప్రభాతవార్త,**

మండల కేంద్రానికి చెందిన కొండ అంజయ్య గౌడ్ ఇటీవల మృతిచెందగా బుధవారం జరిగిన దశదిన కార్యక్రమంలో పలువురు రాజకీయ పార్టీల నాయకులు, బంధుమిత్రులు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పెద్ది ఫౌండేషన్ వ్యవస్థాపకులు, టిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు పెద్ది బాల నర్సింహ గౌడ్ కొండ అంజయ్య గౌడ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులైన కొండ వెంకటేశ్వర్లు గౌడ్ , కొండ నాగరాజుగౌడ్ లను ఓదార్చారు. ఈ సందర్భంగా నివాళులు అర్పించిన వారిలో నకిరేకల్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పోగుల నరసింహ, కట్టంగూర్ మాజీ ఉప సర్పంచ్ అంతటి శ్రీనివాస్ గౌడ్, నాయకులు చెవుగోని జనార్దన్ గౌడ్, అంతటి సతీష్ గౌడ్, కోమటి దశరథ, కాపుగంటి శ్రీనివాస్, బొడ్డుపల్లి వెంకన్న, పోగుల నరసింహ గౌడ్, పల్లె సత్తయ్య, పల్లె కృష్ణ, చెవుగోని రవీందర్ గౌడ్, ఎరుకల శ్రీనివాస్, పల్లె గోపి, పోగుల నరేష్, కొండ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ వివాహాలకు అందని చేయూత

**ఆరేళ్లుగా నిలిచిన ప్రోత్సాహక సాయం.. కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న జంటలు**

**యాదాద్రి భువనగిరిబ్యూరో ప్రభాతవార్త:**

సామాజిక సమానత్వానికి బాటలు వేయాలనే ఉద్దేశంతో కులాంతర వివాహాలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆదర్శ వివాహాల పథకం యాదాద్రి భువనగిరి జిల్లాలో కాగితాలకే పరిమితమవుతున్న పరిస్థితి కనిపిస్తోంది. కుల, మత వివక్షలను అధిగమించి సమాజానికి ఆదర్శంగా నిలిచిన జంటలకు ప్రభుత్వం అందించాల్సిన ప్రోత్సాహక ఆర్థిక సాయం ఆరేళ్లుగా అందకపోవడంతో వందలాది కుటుంబాలు తీవ్ర నిరాశలో ఉన్నాయి. వివాహం చేసుకుని కుటుంబ జీవితంలో స్థిరపడిపోయి, ఇద్దరు పిల్లలకు తల్లిదండ్రులైన దంపతులు సైతం నేటికీ తమకు రావాల్సిన ప్రోత్సాహక సాయం కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న పరిస్థితి నెలకొంది. కులాంతర వివాహాలను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అందించే రూ.2.50 లక్షల ఆర్థిక సాయం కోసం జిల్లాలో 2020 21 ఆర్థిక సంవత్సరం నుంచి ఇప్పటి వరకు సుమారు 176 మంది దంపతులు దరఖాస్తులు చేసుకున్నట్లు అధికారిక వర్గాల సమాచారం. అయితే వీరిలో కేవలం 18 మంది జంటలకు మాత్రమే సాయం అందినట్లు తెలుస్తోంది. మిగిలిన 158 మంది లబ్ధిదారుల దరఖాస్తులు వివిధ దశల్లో పెండింగ్‌లో ఉండగా, నిధుల విడుదల లేకపోవడంతో వారి ఆశలు నెరవేరడం లేదు. ఆదర్శ వివాహం చేసుకున్న జంటలు మొదట్లో ప్రభుత్వం ప్రకటించిన ప్రోత్సాహకాన్ని ఆధారంగా చేసుకుని భవిష్యత్ ప్రణాళికలు రూపొందించుకున్నట్లు చెబుతున్నారు. కొందరు చిన్న వ్యాపారాలు ప్రారంభించాలని, మరికొందరు ఇంటి నిర్మాణం లేదా పిల్లల విద్య కోసం ఆర్థిక సాయాన్ని వినియోగించుకోవాలని భావించినప్పటికీ, సాయం అందకపోవడంతో అప్పుల భారం మోస్తున్నట్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలోని పలు మండలాలకు చెందిన లబ్ధిదారులు తమ దరఖాస్తులు ఆమోదం పొందినా నిధులు విడుదల కాకపోవడంతో ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్నారు. సంబంధిత శాఖ కార్యాలయాలను సంప్రదిస్తే "ప్రభుత్వం నుంచి నిధులు రాగానే చెల్లిస్తాం" అనే సమాధానం తప్ప మరే స్పష్టత లభించడం లేదని వారు ఆరోపిస్తున్నారు. పలుమార్లు జిల్లా కార్యాలయాలకు వెళ్లినా ఫలితం లేకపోవడంతో అనేక మంది నిరుత్సాహానికి గురవుతున్నారు. సామాజిక సంక్షేమ రంగంలో పనిచేస్తున్న పలువురు అభిప్రాయం ప్రకారం కులాంతర వివాహాలు ఇప్పటికీ అనేక ప్రాంతాల్లో సామాజిక ఒత్తిళ్లు, కుటుంబ విభేదాల మధ్య జరుగుతున్నాయి. అలాంటి జంటలకు ప్రభుత్వం ప్రకటించిన ఆర్థిక సాయం కేవలం ప్రోత్సాహకమే కాకుండా భద్రతా హామీగా కూడా పనిచేస్తుంది. అయితే సకాలంలో సాయం అందకపోవడం వల్ల పథకం లక్ష్యమే దెబ్బతింటోందని వారు పేర్కొంటున్నారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో లబ్ధిదారులలో అసంతృప్తి వ్యక్తమవుతోంది. కొందరు దంపతులు తమ దరఖాస్తులు సమర్పించి ఐదు నుంచి ఆరు సంవత్సరాలు పూర్తయినా ఒక్క రూపాయి కూడా అందలేదని వాపోతున్నారు. ప్రభుత్వ ప్రకటనలపై నమ్మకం ఉంచి దరఖాస్తులు చేసుకున్న తమను ఇప్పుడు పట్టించుకునే వారే లేరని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత శాఖ వర్గాల సమాచారం ప్రకారం రాష్ట్ర స్థాయిలో నిధుల విడుదల జరగకపోవడమే ప్రధాన కారణంగా కనిపిస్తోంది. జిల్లాల నుంచి అర్హుల జాబితాలు ప్రభుత్వానికి పంపించినప్పటికీ నిధుల కేటాయింపులు జరగకపోవడంతో చెల్లింపులు నిలిచిపోయినట్లు తెలుస్తోంది. పెండింగ్ దరఖాస్తుల సంఖ్య ఏటా పెరుగుతుండటంతో బకాయిల భారం కూడా అధికమవుతోంది. సామాజిక సమానత్వానికి ప్రతీకగా నిలిచే ఆదర్శ వివాహాలను ప్రభుత్వం ఒకవైపు ప్రోత్సహిస్తుండగా, మరోవైపు అర్హులైన జంటలకు ప్రకటించిన సాయం అందకపోవడం విమర్శలకు తావిస్తోంది. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న వందలాది దరఖాస్తులను వెంటనే పరిష్కరించి, అర్హుల ఖాతాల్లో ప్రోత్సాహక సాయాన్ని జమ చేయాలని లబ్ధిదారులు, సామాజిక సంఘాలు ప్రభుత్వాన్ని కోరుతున్నాయి. ఆరేళ్లుగా ఎదురుచూస్తున్న జంటలకు ఎప్పుడెప్పుడు ప్రభుత్వం నుంచి తీపి కబురు వస్తుందోనని వారు ఆశగా ఎదురుచూస్తున్నారు

## స్కాముల ప్రభుత్వం పోయి స్కీముల ప్రభుత్వం వస్తుంది

**ఓటర్ల సవరణ పై అప్రమత్తంగా ఉండాలి:మాజీ మంత్రి జగదీష్ రెడ్డి**

**మిర్యాలగూడ, జూన్ 17. ప్రభాతవార్త:.**



పాలన చేతగాని ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్( స్కాముల ) ప్రభుత్వం పోయి త్వరలో తెలంగాణ దిక్సూచి, అభివృద్ధి మార్గదర్శి కెసిఆర్ నాయకత్వంలోని బారాస ( స్కీములు) వస్తుందని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని టీఎన్ఆర్ గార్డెన్ లో మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే, బారాస నియోజకవర్గ ఇన్చార్జి నలబోతు భాస్కర్ రావు అధ్యక్షతన ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ(సర్ ) పై పార్టీ బూత్ లెవెల్ ఏజెంట్ల ( బి ఎల్ ఎ ) శిక్షణ, బిఆర్ఎస్ డిజిటల్ సభ్యత్వ నమోదుపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు కలిసి పనిచేస్తున్నాయని కాంగ్రెస్ ప్రభుత్వం ఏ శాఖసరిగా పని చేయకుండా పోలీస్ శాఖ మాత్రం పని చేస్తుందన్నారు.సామాజిక మాధ్యమంలో ప్రభుత్వ పనితీరుపై పోస్టులు పెట్టిన వారిపై అక్రమ కేసులు బనాయించి వేధిస్తున్నారన్నారు. పి ఎల్ ఏ లు సర్ పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ ఐపీఎస్ అధికారి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రం ప్రమాదంలో ఉందని, కుంభకోణాల ప్రభుత్వమని ఆరోపించారు. బి ఆర్ఎస్ పార్టీ బూత్ లెవెల్ ఏజెంటు నిరంతరం బిఎల్ఓల వెంట ఉండాలని, ఒక నెల పాటు నిజాయితీ నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. బూత్ పరిధిలో ఒక్క ఓటు కూడా మిస్ కాకుండా చూడాల్సిన బాధ్యత బిఎల్ఎ లపై ఉందన్నారు. ఏజెంట్లకు సర్ పై పూర్తి అవగాహన కల్పించారు. మాజీ రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్ మాట్లాడుతూ బూత్ లెవెల్ ఏజెంటు పూర్తి అవగాహనతో పనిచేయాలని కోరారు. మిర్యాలగూడ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు హయాంలోనే అభివృద్ధి జరిగిందని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీని బలోపేతం చేసేందుకు డిజిటల్ సభ్యతాలు పకడ్బందీగా చేయాలన్నారు. బూత్ లెవల్ ఏజెంట్లు గడప గడపకు తిరిగి ఓట్లు తొలగించకుండా జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు మాట్లాడుతూ నియోజకవర్గ కార్యకర్తలకు నిరంతరం అందుబాటులో ఉండి, కార్యకర్తలకు అండగా ఉంటానన్నారు. వీర్ల పాలెం పవర్ ప్రాజెక్ట్ కెసిఆర్ నాయకత్వంలో మాజీ మంత్రి జగదీష్ రెడ్డి సహకారంతోనే సాధ్యమైందన్నారు.అవగాహన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, రాష్ట్ర నాయకులు అలుగుబెల్లి అమరేందర్ రెడ్డి, చింత రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, నాగార్జున చారి, బిఆర్ఎస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఇలియాస్ ఖాన్, పెద్ది శ్రీనివాస్ గౌడ్, మజీద్,మగ్దమ్, దినేష్, గంగుల బిక్షం యాదవ్, గడ్డం దీపిక విజయ్,ఎండి యూసుఫ్, నారాయణరెడ్డి, వీరకోటి రెడ్డి,ఎడవెల్లి శ్రీనివాసరెడ్డి, చౌగాని బిక్షం గౌడ్, షాహనాజ్ బేగం, కోదాటి రమ,రంగారెడ్డి, షోయబ్, వింజం శ్రీధర్, కోటేశ్వరరావు, గయాస్, అలీమ్, హబీబ్, భూక్య రాంబాబు నాయక్,చిట్టిబాబు నాయక్, మట్టపల్లి సైదులు యాదవ్, కళావతి, కుర్ర చైతన్య, స్రవంతి శ్రీనివాసరావు, బాణావత్ లలిత సక్రనాయక్, గుడిసె దుర్గ ప్రసాద్, వల్లంపట్ల వినోద్ కుమార్, రాష్ట్ర యువజన నాయకులు తుమ్మల ఫణి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక ఓటర్ జాబితా సవరణకు రాజకీయనాయకులు,సహకరించాలి

**.జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్.**

**సూర్యాపేట, జూన్ 17, ప్రభాతవార్త**



:రాజకీయ పార్టీల ప్రతినిధులు క్షేత్రస్థాయిలో బీఎల్ఓలతో సమన్వయం చేసుకుంటూ, ఓటర్ల జాబితా ప్రక్షాళన విజయవంతం అయ్యేలా సహకరించాలని కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ కోరారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారులకు రాజకీయ నాయకులు సహకరించాలని కోరారు. జూన్ 18న బూత్ లెవెల్ అధికారులు, అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి అధికారులకు క్షేత్రస్థాయి సన్నాహక శిక్షణ ఇస్తారని వివరించారు. జూన్ 25 నుండి జూలై 24వరకు బీఎల్ఓలు ప్రతి ఇంటికీ తిరిగి ఎన్యుమరేషన్ ఫారాలను పంపిణీ చేసి వివరాలను సేకరిస్తారని, 2002 ఓటర్ల జాబితా ఆధారంగా కుటుంబ సభ్యుల వివరాలను ఇందులో నమోదు చేయాల్సి ఉంటుందని తెలిపారు. జూలై 24 జూన్ 30వరకు ప్రతి పోలింగ్ కేంద్రంలో గరిష్టంగా 1,200 మంది ఓటర్లు ఉండేలా పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ ప్రక్రియ చేపడతారన్నారు. ఓటర్ల ముసాయిదా జులై 31న జాబితా ప్రచురించి, అభ్యంతరాల స్వీకరణ అనంతరం అక్టోబర్ 1న తుది ఓటర్ల జాబితాను అధికారికంగా విడుదల చేస్తారని అన్నారు. ఎవరైనా తప్పు సమాచారం ఇస్తే నేరుగా పేరు తొలగించకుండా, ముసాయిదా జాబితా తర్వాత నోటీసు ఇచ్చి, విచారణ జరిపి చర్యలు తీసుకుంటారని పేర్కొన్నారు. వలస వెళ్లిన వారు, మరణించిన వారు, మరియు డూప్లికేట్ ఓటర్లను గుర్తించి జాబితా నుండి తొలగించడం జరుగుతుందని స్పష్టం చేశారు. ప్రజాప్రాతినిధ్య చట్టం, 1950 లోని సెక్షన్ 31 ప్రకారం, ఓటర్ల జాబితాలో పేరు నమోదు కోసం ఉద్దేశపూర్వకంగా తప్పుడు సమాచారం లేదా తప్పుడు డిక్లరేషన్ ఇస్తే ఒక సంవత్సరం జైలు శిక్ష, జరిమానా లేదా రెండు విధించే అవకాశం ఉందని తెలిపారు.ప్రస్తుత జాబితాలో పేరు లేని కొత్త ఓటర్లు తప్పనిసరిగా ఫామ్6 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఓటర్ల జాబితా ప్రచురణ తేదీ అయిన 01అక్టోబర్ 2026 నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని వెల్లడించారు. ఒక ప్రాంతం నుండి మరో ప్రాంతానికి మారిన వారు ఫామ్8 ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.కార్యక్రమం లో అదనపు కలెక్టర్ బి. హరిసింగ్, జిల్లా రెవిన్యూ అధికారి డి. ప్రేమ్ రాజ్, రాజేశ్వర్ రావు, అంజాద్, ఐ ఎన్ సి, కరుణాకర్ రెడ్డి, సత్యనారాయణ బిఆర్ఎస్, బి జె పి అభిద్, గోపి సి పి ఐ (ఎం) స్టాలిన్ బి ఎస్ పి తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా లో స్వల్ప అంతరాయం

**త్రిపురారం,జూన్ 17. ప్రభాతవార్త:.**

మండలంలోని కామారెడ్డి గూడెం విద్యుత్ ఉపకేంద్రం పరిధిలోని గ్రామాలకు ఈనెల 18న ఉదయం 8 గంటల నుండి 12 గంటల వరకు విద్యుత్ సరఫరా లో స్వల్ప అంతరాయం ఏర్పడనున్నట్లు విద్యుత్ ఏఈ అ డావత్ బాలు తెలిపారు. బుధవారం స్థానికంగా ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ నిడమనూరు మండలం ఎర్రబెల్లి 132/33కేవీ నుండి33కేవీ కామారెడ్డి గూడెం ఫీడర్ లో విద్యుత్ లైన్లకు తగులుతున్న చెట్ల కొమ్మలను తొలగించుటకు విద్యుత్ సరఫరాను ఆ సమయంలో తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. నాణ్యమైన, మెరుగైన విద్యుత్ సేవలు పొందేందుకు అన్ని రకాల వినియోగదారులు విద్యుత్ అధికారులు సిబ్బంది,ఉద్యోగులకు సహకరించాలన్నారు.

## ప్రజాసేవయే పరమావధిగా ఎమ్మెల్యే

**... కోదాడ, జూన్ 17, ప్రభాతవార్త :**

స్థానిక శాసనసభ్యురాలు నలమాద పద్మావతి రెడ్డి జన్మదిన వేడుకలను మున్సిపల్ చైర్మన్ ఎర్నేని కుసుమ వెంకట్ రత్నం బాబు ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్ రెడ్డి రాజకీయ, సామాజిక సేవలను కొనియాడారు. మహిళా నాయకత్వానికి ఆమె నిలువెత్తు నిదర్శనమని, ప్రజల సమస్యల పరిష్కారంలో ఆమె చూపుతున్న చొరవ, అభివృద్ధి పట్ల ఉన్న నిబద్ధత, ప్రజల పట్ల ఉన్న అంకితభావం ఆమెను ప్రత్యేక నాయకురాలిగా నిలబెట్టాయన్నారు. కోదాడ నియోజకవర్గ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా సుమారు రూ.1938 కోట్ల నిధులను తీసుకువచ్చి రహదారులు, తాగునీటి సదుపాయాలు, సాగునీటి ప్రాజెక్టులు, విద్య, వైద్యం, గ్రామీణాభివృద్ధి, పట్టణ మౌలిక వసతులు, సంక్షేమ కార్యక్రమాల అమలులో వేగం పెంచి అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్న ప్రగతి ప్రదాతగా నిలిచారన్నారు. ప్రజల అవసరాలను నేరుగా తెలుసుకునేందుకు నిరంతరం ప్రజల్లో ఉంటూ, ప్రతి వర్గానికి అందుబాటులో ఉంటూ, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న ఆమె ప్రజా ప్రతినిధిగా విశేష గుర్తింపు పొందారన్నారు. నియోజకవర్గంలోని గ్రామాలు, తండాలు, పట్టణ ప్రాంతాల్లో సమాన అభివృద్ధి లక్ష్యంతో ముందుకు సాగుతూ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు ప్రతి అర్హత కలిగిన కుటుంబానికి చేరేలా నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోదాడ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ నాయకులు ఎర్నేని వెంకటరత్నం బాబు , సూర్యాపేట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు, కౌన్సిలర్ లు కట్టబోయిన జ్యోతి శ్రీనివాస్, పాశం శ్రీనివాస్, నాగేంద్రమ్మ, కాంగ్రెస్ నాయకులు ఉప్పగండ్ల శ్రీనివాస రావు, రావెళ్ల కృష్ణారావు మైలారి శెట్టి భాస్కర్ మట్టపల్లి సాలయ్య, కాజా, నెమ్మది దేవమని ప్రకాష్ బాబు, వంటిపులి శ్రీనివాస్, వేమూరి విద్యాసాగర్, గంధం పాండు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నికల మేనిఫెస్టో అమలు చేయకపోతే ఆందోళన

### టి ఎస్ యు టి ఎఫ్ మండలశాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శి మధుసూదన్ మహేందర్

**రాజాపేట, జూన్ 17 ప్రభాతవార్త**



రాజాపేట మండల కేంద్రంలో టీఎస్ యుటిఎఫ్ మండల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ..మండల శాఖ అధ్యక్షులు మధుసూదన్, ప్రధాన కార్యదర్శి మహేందర్ లు మాట్లా డుతూ ప్రభుత్వం పి ఆర్ సి నివేదికను తెప్పించుకొని వెంటనే మెరుగైన పిట్మెంట్ తో అమలు చేయాలన్నారు. పెండింగ్ డి . ఏ . లను విడుదల చేయాలని డిమాండ్ చేశారు...ప్రభుత్వం మేనిఫెస్టోలో ప్రకటించిన విదంగా వెంటనే ఓ .పి .ఎస్ . అమలు చేయాలనీ డిమాండ్ చేశారు. లేని పక్షంలో జులై నెలలో ప్రత్యక్ష పోరాటాలు ఉదృతం చేస్తామన్నారు.ఈ సమావేశంలో జిల్లా బాద్యులు జె.కరుణాకర్, సీనియర్ కార్యకర్తలు మహిపాల్ రెడ్డి , లెనిన్ , రామకృష్ణ, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బీర్ల ఫౌండేషన్ సాయం

రాజాపేట జూన్ 17 ప్రభాతవార్త



రాజాపేట మండలం సోమవారం గ్రామానికి చెంది న బల్లెం సుగుణ ఇటీవల అనారోగ్యంతో మరణించగా బుధవారం కుటుంబానికి ఆలేరు శాసనసభ్యులు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య బీర్ల ఫౌండేషన్ చైర్మన్ అనిత సహకారంతో 50 కిలోల బియ్యం సహాయం చేసారు. ఈ కార్యక్రమంలో సోమరం గ్రామ సర్పంచ్ గొలుసుల అనూష యాకూబ్, గ్రామ శాఖ అధ్యక్షుడు బొమ్మకంటి జంపయ్య, సీనియర్ నాయకులు బొమ్మకంటి సిద్దిరాజ్, బూడిద సురేష్ గౌడ్, గిరిరాజు స్వామి, అంజనేయులు, తమ్మడి శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో పాడి గేదెలు మృతి

హుజూర్ నగర్ క్రైమ్,జూన్17,ప్రభాతవార్త:



విద్యుత్ షాక్ తో ప్రమాదవశాత్తు నాలుగు పాడి గేదలు మృతి చెందిన ఘటన మండలంలోని శ్రీనివాసపురం లో బుధవారం జరిగింది. గ్రామస్తులు భాదితులు తెలిపిన వివరాల ప్రకారం గత రెండు రోజులుగా వీస్తున్న ఈదురు గాలులకు గ్రామశివారులోని పొలాల్లో ఉన్న విద్యుత్ స్థంబాల కు ఉన్న ఇన్సులేటర్ పగిలి పోవడంతో కరంటు తీగలు తెగి పొలంలో పడ్డాయి.ఆ విషయం తెలియని గ్రామానికి చెందిన పార్థబోయిన నర్సింహారావు, నకిరికంటి ఏసుపాదం,అల్లు శ్రీదేవి, సాధినేని అనురాధ పాడిరైతులు తమ గేదెలను ఉదయము మేతకు వదిలిపెట్టారు. నెల పై పడి ఉన్న కరంటు తీగలు తగలటంతో మూగజీవాలు అక్కడికక్కడే ప్రాణాలు విడిచాయి. ఒక్కో పాడి గేదె రూ 80 వేలు విలువైనదని సుమారు రూ 3.20 లక్షలనష్టం వాటిల్లినట్లు వారు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ అదికారుల నిర్లక్ష్యంవల్ల నష్టం జరిగిందని పాడి పశువుల మీద ఆదారపడి జీవిస్తున్న తమకునష్టపరిహారం చెల్లించి తమ ఆదుకోవాలని పాడి రైతులు కోరారు. విషయం తెలుసుకున్న రెవిన్యూ, సంబదిత అదికారులు ఘటనా స్థలంలో పంచనామా నిర్వహించారు.

## ప్రభుత్వ బడుల బలోపేతమే లక్ష్యంగా ఇంటింటి ప్రచారం

చింతపల్లి,జూన్17,ప్రభాతవార్త:



నల్లగొండ జిల్లా చింతపల్లి మండల పరిధిలోని హరిజనాపురం గ్రామంలో ప్రభుత్వ పాఠశాలల ప్రాధాన్యతను వివరిస్తూ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల నమోదును పెంచడం లక్ష్ యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా "ప్రైవేట్ స్కూల్ వద్దు - గవర్నమెంట్ స్కూల్ ముద్దు" అనే నినాదంతో కూడిన భారీ ఫ్లెక్సీతో యువజన సంఘం సభ్యులు,గ్రామ పెద్దలు గ్రామంలో ప్రచారం నిర్వహించారు.ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులను ఇంటింటికీ కలిసి,ప్రభుత్వ పాఠశాలల్లో ప్రస్తుతం అందుతున్న నాణ్యమైన విద్యా సదుపాయాలు,ఉచిత సంక్షేమ పథకాల గురించి వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఉదయం రాగిజావ, పౌష్టికాహార మధ్యాహ్న భోజనం, రెండు జతల యూనిఫారాలు,ఉచితపాఠ్య పుస్తకాలు, నోట్‌బుక్స్, వెనుకబడిన విద్యార్థుల కోసం రిమీడియల్ క్లాసులు, నైపుణ్యాభివృద్ధి శిక్షణవంటి అనేక సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.అధిక ఫీజులతో ఆర్థికభారం మోసే బదులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి వారి భవిష్యత్తును తీర్చిదిద్దాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా గ్రామంలో విద్యాభివృద్ధి కోసం అంబేద్కర్ యువజనసంఘం ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రత్యేక ట్యూషన్లుకూడా నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. పాఠశాల అభివృద్ధి కోసం చేపట్టిన ఈ అవగాహన కార్యక్రమాన్ని గ్రామస్తులు, విద్యావేత్తలు అభి నందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తంగెళ్ల రామకృష్ణ, సమాచార పౌర సంబంధాలశాఖ విశ్రాంత అధికారి చెట్టిపల్లి అనంతం, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శేషు, అంగన్‌వాడీ టీచర్ భారతమ్మ, వార్డు సభ్యులు,పాఠశాల ఉపాధ్యాయులు, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు సప్పిడి వినోద్,కంబాలపల్లి శ్రీహరి పాల్గొన్నారు.

## కట్టంగూర్ సమస్యలపై మంత్రి కోమటిరెడ్డికి సర్పంచ్ శ్యామల శేఖర్ వినతి

### సానుకూలంగా స్పందించి, తక్షణ చర్యలకు ఆదేశించిన మంత్రి



**కట్టంగూర్, జూన్ 17, ప్రభాతవార్త,** కట్టంగూర్ మండల కేంద్రంలో నెలకొన్న ప్రధాన సమస్యల పరిష్కారం కోసం స్థానిక సర్పంచ్ ముక్కాముల శ్యామల శేఖర్ బుధవారం రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి వినతి పత్రాన్ని సమర్పించారు. కట్టంగూర్ గ్రామంలోని విద్యార్థులు, స్థానిక ప్రజల ప్రయాణ ఇబ్బందులను తొలగించడానికి రెండు వంతెనల (బ్రిడ్జిల)తో పాటు అదనంగా మరో అండర్ పాస్ మంజూరు చేయాలని సర్పంచి మంత్రిని కోరారు. ఈ వాగులు దాటలేక ప్రజలు, విద్యార్థులు చుట్టూ తిరిగి జాతీయ రహదారి (హైవే) మీదుగా ప్రయాణించాల్సి వస్తోందని, దీనివల్ల హైవేపై ఇప్పటికే కొన్ని ప్రమాదాలు కూడా జరిగాయని, కాబట్టి, ప్రజల ప్రాణాలను, ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని తక్షణమే ఈ రెండు చోట్లా బ్రిడ్జీలను మంజూరు చేయాలని సర్పంచ్ శ్యామల శేఖర్ మంత్రిని వేడుకున్నారు. అదేవిధంగా హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారిపై ఉన్న కట్టంగూరు మండల కేంద్రంలో ట్రాఫిక్, ప్రజల రాకపోకల సౌకర్యార్థం మరో అండర్ పాస్ ను ఏర్పాటు చేయాల్సిందిగా సర్పంచ్ మంత్రిని ప్రత్యేకంగా కోరారు. సర్పంచ్ వినతిపై మంత్రి కోమటిరెడ్డి సానుకూలంగా స్పందించారు. బ్రిడ్జీల నిర్మాణ పనులను త్వరలోనే చేపిస్తామని హామీ ఇచ్చారు. అందులో భాగంగానే, తక్షణ చర్యల నిమిత్తం విశాఖ కార్యదర్శికి లేఖ రాసి, ఈ ప్రతిపాదనలపై తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించారు. అలాగే అండర్ పాస్ ఏర్పాటు విషయమై స్పందిస్తూ.. నేషనల్ హైవే ఉన్నతాధికారులతో మాట్లాడి అండర్ పాస్ ఏర్పాటుకు తగిన కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మంత్రి కోమటిరెడ్డిని కలిసిన వారిలో కట్టంగూర్ మాజీ జెడ్పిటిసి సుంకరబోయిన నరసింహ తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే వేముల వీరేశం చేతుల మీదుగా నూతన ఫెర్టిలైజర్స్ షాపు ప్రారంభం

కట్టంగూర్, జూన్ 17, ప్రభాతవార్త,



నకిరేకల్ నియోజకవర్గ పరిధిలోని కట్టంగూర్ మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ వెంకటేశ్వర ఫెర్టిలైజర్స్ అండ్ సీడ్స్ దుకాణాన్ని ప్రభుత్వ విప్, నకిరేకల్ నియోజకవర్గ శాసనసభ్యులు వేముల వీరేశం బుధవారం ముఖ్య అతిథిగా విచ్చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా దుకాణ సముదాయాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన యజమాన్యానికి, నిర్వాహకు లకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ ప్రాంత రైతులకు నాణ్యమైన ఎరువులు, విత్తనాలను అందుబాటులో ఉంచాలని, రైతు సేవే లక్ష్యంగా వ్యాపారాన్ని విజయవంతంగా ముందుకు తీసుకెళ్లాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గద్దపాటి దానయ్య, మండల ఉప సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు గుండు రాంబాబు గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మిట్టపల్లి శివశంకర్, కనకాల కేశవులు, బుచ్చాల వెంకన్న గౌడ్, కొంపెల్లి యాదయ్య గౌడ్, వార్డు సభ్యులు ఐతగోని సైదులుగౌడ్ యర్కల శశిధర్ గౌడ్, కానుగు శ్రీను, నాయకులు గుండు శేఖర్ గౌడ్, అయితగోని మల్లికార్జున్, చెరుకు శ్రీను, మేడి విజయ్, బొడ్డుపల్లి రమేష్, ఈసం లింగయ్య, స్థానిక ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## ప్రీ ప్రైమరీ స్కూల్ పోస్టులకు 111 దరఖాస్తులు....

రాజాపేట జూన్ 17 ప్రభాతవార్త

రాజాపేట మండలంలోని ఎనిమిది గ్రామాలలో మంజూరి అయిన ప్రీ ప్రైమరీ స్కూల్ ఆయా ఇన్స్ట్రక్టర్ పోస్టులకు 111 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. బుధవారం ఆయన వివరాలు తెలుపుచూ ఈనెల 16వ తేదీ వరకు చివరి రోజు దరఖాస్తులు చేసేందుకు అవకాశం ఇచ్చినట్లు చెప్పారు. సింగారం, పాముకుంట, పుట్టగూడెం, బొందుగుల, దూది వెంకటాపురం, రఘునాథపురం, చల్లూరు, బేగంపేట గ్రామాలలో ప్రీ ప్రైమరీ స్కూల్లు మంజూరి అయినట్లు వివరించారు. సింగారం పాఠశాలకు 7 ఇన్స్ట్రక్టర్ , 4 ఆయా దరఖాస్తులు రాగా, పాము కుంట గ్రామానికి ఇన్స్ట్రక్టర్ 16, ఆయా నాలుగు దరఖాస్తులు, పుట్టగూడెం ఇన్స్ట్రక్టర్ ఆరు, ఆయా 2 దరఖాస్తులు, బొందుగుల ఇన్స్ట్రక్టర్ 15, ఆయా 5 దరఖాస్తులు, దూది వెంకటాపురం ఇన్స్ట్రక్టర్ 9, ఆయా 5 దరఖాస్తులు, రఘునాథపురం గ్రామానికి ఇన్స్ట్రక్టర్ 17,, ఆయా మూడు దరఖాస్తులు, చల్లూరు ఇన్స్ట్రక్టర్ ఆరు,, ఆయాకు రెండు దరఖాస్తులు, బేగంపేట గ్రామానికి ఇన్స్ట్రక్టర్ పోస్టుకు 9 ఆయా పోస్టుకు కేవలం ఒక దరఖాస్తు మాత్రమే వచ్చినట్లు ఎంఈఓ వివరించారు. మొత్తం ఎనిమిది పాఠశాలలకు 8 ఇన్స్ట్రక్టర్ పోస్టులకు 85 దరఖాస్తులు రాగా, 8 ఆయా పోస్టులకు 26 దరఖాస్తులు వచ్చినట్లు చెప్పారు. త్వరలోనే ప్రత్యేక కమిటీ ద్వారా ఎంపిక జరుగుతుందని చెప్పారు

## ఘనంగా నరసింహుని నిత్య కళ్యాణం.

మఠంపల్లి. జూన్ 17 ప్రభాతవార్త:

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీ రాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీ లక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం ను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు ,అర్చనలు నిర్వహించారు.స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణాన్ని తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లి రావు, విజయ్ కుమార్ ,ఆలయ కార్యనిర్వహణ అధికారి టి. వెంకట చలపతి అర్చకులు పద్మనాభచార్యులు, రామాచార్యులు, లక్ష్మీనరసింహమూర్తి, బద్రి నారాయణ చార్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

